అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

మంగళవారం 05-12-2023

సంపుటి : 9 సంచిక : 334 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 8 పేజీలు + టాబ్లాయిడ్ 12 పేజీలు వెల : 6.50

మళ్లీ చెలరేగిన హింస..

- మణిపూర్‌లో తెగల మధ్య ఘర్షణ.. 13 మంది మృతి



న్యూఢిల్లీ: మణిపూర్‌లో మళ్లీ హింస చెలరేగింది. టెంగ్‌నౌపాల్ జిల్లా సైబాల్ సమీపంలోని లీతూ గ్రామంలో రెండు తెగల వారి మధ్య ఘర్షణ చోటుచేసుకుంది. ఒకరినొకరు కర్రలు, రాళ్లతో కొట్టుకున్నారు. తుపాకులతో కాల్చుకున్నారు. ఈ ఘర్షణల్లో 13 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘర్షణలు జరుగుతున్నట్టు సమాచారం అందుకున్న భద్రతాధికారులు వెంటనే ...7లో

ఎల్పీ నేతగా కేటీఆర్..?

'భవిష్యత్' దృష్ట్యా సీఎం కేసీఆర్ యోచన

- బీఆర్ఎస్ ఎమ్మెల్యేల్లో అత్యధిక మంది ఆయన వైపే మొగ్గు
- త్వరలోనే ఎల్పీ సమావేశం - శాసనసభాపక్ష నేత ఎన్నిక



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ శాసనసభాపక్ష నేత(ఎల్పీ లీడర్)గా ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఎన్నిక కాబోతున్నారా..? అంటే అవుననే అంటున్నాయి తెలంగాణ భవన్ వర్గాలు. ఇప్పటికే పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఆయన బాధ్యతలు నిర్వర్తిస్తున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో 'భవిష్యత్' అవసరాల దృష్ట్యా కేటీఆర్‌కు అసెంబ్లీలో బీఆర్ఎస్ లీడర్‌గా అవకాశమివ్వాలని ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్ భావిస్తున్నట్టు తెలిసింది. ఇదే అంశంపై ఆయన ఎంపీలు, ఎమ్మెల్యేలు, ముఖ్యులతో ఇప్పటికే చర్చించినట్టు తెలిసింది. వారందరూ కేసీఆర్ ప్రతిపాదనకు అంగీకరించినట్టు సమాచారం. పీసీసీ అధ్యక్షుడిగా ఉన్న రేవంత్ రెడ్డి...ప్రస్తుత ఎన్నికల్లో కాంగ్రెస్‌ను విజయపథంలో నడిపించారు. దాంతో ఇప్పుడు ముఖ్యమంత్రి అయ్యే అవకాశం ఆయనకు దక్కింది. 'ఈ కోణంలో' ఆలోచించే కేటీఆర్‌ను బీఆర్ఎస్ ఎల్పీ నేతగా కేసీఆర్ నిర్ణయించినట్టు ఒక నేత తెలిపారు. ట్రబుల్ షూటర్ హరీశ్‌రావుకు ఎల్పీ లీడర్‌గా అన్ని అర్హతలూ ఉన్నప్పటికీ... భవిష్యత్ కారణాల రీత్యా ఆయనకు ఆ అవకాశం రాకపోవచ్చని ...7లో

కేటీఆర్ మీటింగ్‌కు ఆ నలుగురు డుమ్మా..!

- పార్టీ మారుతున్నారంటూ ప్రచారం
- ఖండించిన పలువురు ఎమ్మెల్యేలు
- కేసీఆర్‌తో బీఆర్ఎస్ ఎమ్మెల్యేల భేటీ





నవతెలంగాణ-సిటీబ్యూరో

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో నిర్వహించిన సమావేశానికి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు డుమ్మా కొట్టారు. దీంతో వీరు పార్టీ మారుతున్నారంటూ సోషల్ మీడియాలో ప్రచారం జోరందుకుంది. ఇది తెలుసుకున్న ఎమ్మెల్యేలు దాన్ని ఖండించారు. కాగా వీరందరూ కేసీఆర్‌తో భేటీ కావడానికి ఫాంహౌస్‌కు వెళ్లినట్టు సమాచారం. రాష్ట్రమంతా కాంగ్రెస్ గాలి వీచినా.. మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో మాత్రం ...7లో



ఓవర్ టు ఢిల్లీ...

సీఎం అభ్యర్థిపై ఉత్కంఠ

- మెజార్టీ ఎమ్మెల్యేలు రేవంత్ వైపు...
- నిర్ణయాధికారం అధిష్టానానికి అప్పగిస్తూ సీఎల్పీ ఏక వాఖ్య తీర్మానం
- ప్రత్యేక విమానంలో ఢిల్లీకి డీకే, పరిశీలకులు
- ఆశావహులూ ఢిల్లీకి వెళ్లే అవకాశం
- నేడు ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, సోనియా, రాహుల్‌గాంధీతో భేటీ
- ఆ తర్వాతే గవర్నర్‌కు లేఖ



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ముఖ్యమంత్రి అభ్యర్థిపై చివరి నిమిషంలో కాంగ్రెస్‌లో ఉత్కంఠ నెలకొంది. ప్రభుత్వ ఏర్పాటుకు కాంగ్రెస్ సిద్ధమవుతున్న తరుణంలో సీఎల్పీ నేత ఎవరు? అనేదానిపై ఇంకా మల్లగుల్లాలు కొనసాగుతున్నాయి. ఒకవైపు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేస్తారని జోరుగా ప్రచారం జరుగుతున్నప్పటికీ..కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి ఇంకా స్పష్టమైన ప్రకటన వెలువడలేదు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేస్తారనే ప్రచారం నేపథ్యంలో మేము సైతం పోటీలో ఉన్నామంటూ పార్టీ సీనియర్ నేతలు పేచీ పెట్టారు.అందులో ప్రస్తుత సీఎల్పీనేత మల్లు భట్టి విక్రమార్క, ఎంపీ ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, మాజీ ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి బ్రదర్స్ ఉన్నారు. వారందరితో కర్నాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ విడివిడిగా మాట్లాడారు. అయినా వారంతా అలక వీడలేదు. ఈ క్లిష్టపరిస్థితుల్లో సోమవారం రాత్రి 8.30 గంటలకు నిర్వహించాలనుకున్న ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని పార్టీ వాయిదా వేసింది. అంతకు ముందు సోమవారం హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో ఓ హోటల్‌లో 64 మంది నూతన ఎమ్మెల్యేలతో డీకే శివకుమార్, పరిశీలకులు సమావేశమయ్యారు. సుమారు గంటపాటు సీఎల్పీ భేటీ కొనసాగింది. ఈ సమావేశానికి ఏఐసీసీ పరిశీలకులుగా డీకే శివకుమార్‌తోపాటు దీపదాస్ మున్షీ, టి.జార్జ్, అజయ్‌కుమార్, మురళీధరన్, మాణిక్‌రావు ఠాక్రే తదితరులు హాజరయ్యారు. సీఎం అభ్యర్థి ఎంపిక నిర్ణయాన్ని అధిష్టానానికి అప్పగిస్తూ...సీఎల్పీ ఏక వాఖ్య తీర్మానం చేసింది. ఆ తీర్మానాన్ని రేవంత్ ప్రవేశ పెట్టారు. తుమ్మల నాగేశ్వరరావు తొలుత బలపరిచారు. భట్టి విక్రమార్క, సీతక్కతోపాటు పలువురు ఎమ్మెల్యేలు మద్దతు ...7లో

తుది నిర్ణయం ఖర్గేదే : డీకే

ముఖ్యమంత్రి అభ్యర్థిని ఎంపికపై తుది నిర్ణయం ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గేదేనని రాష్ట్ర పరిశీలకులు, డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ తెలిపారు. సీఎల్పీ సమావేశానంతరం ఆయన విలేకర్లతో మాట్లాడారు. సీఎల్పీ నేత ఎంపికపై ఎమ్మెల్యేల అభిప్రాయాన్ని తీసుకున్నామని చెప్పారు. సీఎల్పీ నేత ఎంపిక బాధ్యతను ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు ఇవ్వాలని ఎమ్మెల్యేలు చెప్పారనీ, ఆ మేరకు సమావేశంలో తీర్మానం చేసినట్టు తెలిపారు. ఖర్గే నిర్ణయాన్ని శిరసావహిస్తామని ఎమ్మెల్యేలు ఆ తీర్మానంలో పేర్కొన్నట్టు వివరించారు.



పార్లమెంటు షురూ..

లోక్‌సభలో న్యాయవాదుల బిల్లు

- రాజ్యసభలో పోస్టాఫీసు బిల్లు ఆమోదం
- లోక్‌సభలో ప్రవేశపెట్టిన తెలంగాణ గిరిజన యూనివర్సిటీ బిల్లు
- ఉత్తరాఖండ్ సొరంగం సంఘటనపై న్యాయ విచారణ జరపాలి : సీపీఐ(ఎం)


నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

పార్లమెంట్ శీతాకాల సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా రాజ్యసభలో పోస్టాఫీసు బిల్లు, లోక్‌సభలో న్యాయవాదులు సవరణ బిల్లు ఆమోదం పొందాయి. రాజ్యసభలో పోస్టాఫీసు సవరణ బిల్లును కేంద్ర ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ ప్రవేశపెట్టారు. దేశంలోని తపాలా కార్యాలయానికి సంబంధించిన చట్టాన్ని ఏకీకృతం చేయడం, సవరించడం, దానితో అనుసంధానించడం లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. పోస్టాఫీసుల ప్రయివేటీకరణ అంశాన్ని ప్రభుత్వం చేపట్టే ఉద్దేశం లేదని తేల్చి చెప్పారు. బిల్లుపై జరిగిన ...7లో

మిజోరంలో మార్పుకే పట్టం

జెడ్‌పీఎం ఘన విజయం

- అధికార ఎంఎన్‌ఎఫ్‌కు భంగపాటు
- బీజేపీ, కాంగ్రెస్ ప్రభావం అంతంత మాత్రమే



నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఈశాన్య మిజోరంలో మార్పుకే ఓటర్లు పట్టం కట్టారు. ఐపీఎస్ మాజీ అధికారి లాల్ దహోమా నేతృత్వంలోని ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ (జెడ్‌పీఎం) ఘన విజయం సాధించింది. అధికార మిజో నేషనల్ ఫ్రంట్ (ఎంఎన్‌ఎఫ్) ఘోర పరాజయాన్ని చవిచూసింది. 40 స్థానాలున్న మిజోరం అసెంబ్లీకి నవంబర్ 7న పోలింగ్ జరగ్గా.. 80 శాతానికి పైగానే పోలింగ్ నమోదైంది. దానికి సంబంధించిన ఫలితాలు సోమవారం వెలువడ్డాయి. జెడ్‌పీఎం 27, ఎంఎన్‌ఎఫ్ 10, బీజేపీ 2, కాంగ్రెస్ 1 స్థానంలో గెలిచాయి. మిజోరంలో 16 మంది మహిళలు సహా 174 మంది అభ్యర్థులు పోటీ చేశారు. మిజో నేషనల్ ఫ్రంట్, ప్రతిపక్ష జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్, కాంగ్రెస్ మొత్తం 40 స్థానాల్లోనూ పోటీ చేశాయి. బీజేపీ 23 స్థానాల్లో, ఆమ్ ఆద్మీ పార్టీ నాలుగు స్థానాల్లో పోటీ పడ్డాయి. గత ఎన్నికలతో పోల్చితే జెడ్‌పీఎంకు 19 సీట్లు, బీజేపీకి 1 సీటు పెరగగా, ఎంఎన్‌ఎఫ్‌కు 16 సీట్లు, కాంగ్రెస్‌కు 4 సీట్లు తగ్గాయి. అలాగే జెడ్‌పీఎంకు 15.77 శాతం ఓట్లు పెరగగా, ఎంఎన్‌ఎఫ్‌కు 2.6 శాతం, కాంగ్రెస్‌కు 9.16 శాతం, బీజేపీకి 3.03 శాతం ఓట్లు తగ్గాయి.

ముఖ్యమంత్రి లాల్ దహోమా?

జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ పార్టీని నడిపిస్తున్న లాల్ దహోమా (74) ...7లో

కొత్త పార్టీకి అవకాశం

1987లో రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి మిజోరంలో ఇప్పటి వరకు మిజో నేషనల్ ఫ్రంట్ (ఎన్ఎంఎఫ్), కాంగ్రెస్ మారుతూ పాలించాయి. గత ఎన్నికలు (2018) వరకు కాంగ్రెస్, ఎంఎన్‌ఎఫ్ ప్రధాన రాజకీయ ప్రత్యర్థులు. 2018లో 40 అసెంబ్లీ స్థానాల్లో 26 స్థానాలను గెలుచుకుని ఎంఎన్‌ఎఫ్ అధికారంలోకి వచ్చింది. దీంతో దేశ రాజకీయ చరిత్రలో తొలిసారిగా ఈశాన్య రాష్ట్రాల్లో ఒక్కదానిలో కూడా కాంగ్రెస్ అధికారంలో లేకుండా పోయింది. జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ ఎనిమిది స్థానాల్లో విజయం సాధించి రాష్ట్రంలోని ప్రధాన ప్రతిపక్షంగా అవతరించింది. ఆ తరువాత 2019లో జెడ్‌పీఎంను ఎన్నికల సంఘం రాజకీయ పార్టీగా గుర్తించింది. అన్ని స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్‌కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గతసారి ఐదు సీట్లు గెలుచుకున్న కాంగ్రెస్, ఈసారి ఒక్క సీటుతో సరిపెట్టుకుంది. అధికార ఎంఎన్‌ఎఫ్‌ను ఓడించిన జెడ్‌పీఎం ఓట్ల శాతం భారీగా పెరిగింది. మణిపూర్, మయన్మార్‌ల నుంచి మిజోరంలో ఆశ్రయం పొందుతున్న వారికి రక్షణ కల్పించాలని ముఖ్యమంత్రి జోరంతంగ నిర్ణయించినప్పటికీ, ఎన్‌డీఏతో పొత్తు వల్ల దాని ప్రభ మసకబారింది.



మూడవ శాసనసభకు

గవర్నర్ ఆమోదం

119 మంది కొత్త ఎమ్మెల్యేల జాబితా ఇచ్చిన సీఈఓ వికాస్‌రాజ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్ తమిళిసై సౌందర్‌రాజన్ ఆమోదించారు. దానితోపాటే తెలంగాణ రాష్ట్ర రెండో శాసనసభను రద్దు చేస్తూ, మూడో శాసనసభను ఏర్పాటు చేస్తూ ప్రభుత్వ గెజిట్‌ను విడుదల చేశారు. సోమవారం రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి (సీఈఓ) వికాస్‌రాజ్, కేంద్ర ఎన్నికల సంఘం ముఖ్య కార్యదర్శి అవినాష్ కుమార్ గవర్నర్ తమిళిసైని కలిసి నూతనంగా ఎన్నికైన 119 ఎమ్మెల్యేల పేర్లతో కూడిన జాబితాను అందచేశారు. ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించి, ప్రజాస్వామ్య ప్రక్రియ ప్రతిష్ట పెంచారంటూ గవర్నర్ ఎన్నికల సంఘం అధికారుల్ని అభినందించారు. జాబితాకు గవర్నర్ ఆమోదం తెలపగానే, రాష్ట్ర రెండో శాసనసభ రద్దు అయినట్టు ప్రభుత్వ గెజిట్ విడుదల అయ్యింది. ఆ వెంటనే నూతన సభ్యులతో మూడో శాసనసభను ఏర్పాటు చేస్తున్నట్టు మరో గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేశారు.

సాగర్‌వద్ద పూర్వస్థితిని పునరుద్ధరించాలి

- కేఆర్‌ఎంబీకి సర్కారు లేఖ

వివరాలు 5లో..

పెరిగిన నేరాలు

మహిళలు, చిన్నారులపై పెచ్చరిల్లిన దాష్టీకాలు

- ఎస్సీ, ఎస్టీలపై కూడా..
- ఆత్మహత్యలు, ప్రమాద మరణాలు సైతం అధికం
- నివేదిక విడుదల చేసిన జాతీయ క్రైమ్ బ్యూరో



న్యూఢిల్లీ : గత సంవత్సరం దేశంలో మహిళలు, చిన్నారులు, ఎస్సీలు, ఎస్టీలపై నేరాలు పెరిగాయి. సైబర్ నేరాల సంఖ్యా అధికంగానే ఉంది. ఆకస్మిక మరణాలు, ఆత్మహత్యలు కూడా ఎక్కువగానే చోటుచేసుకున్నాయి. ఇవేవో ప్రతిపక్ష పార్టీలు చేసిన ఆరోపణలు కావు. నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో (ఎన్‌సీఆర్‌బీ) ఆదివారం విడుదల చేసిన వార్షిక నేరాల నివేదికలోని చేదునిజాలు. దేశంలో 2022లో జరిగిన వివిధ రకాల నేరాల చిట్టాను ఈ నివేదిక బయటపెట్టింది. అయితే 2021తో పోలిస్తే గత సంవత్సరంలో మొత్తం మీద నేరాల రేటు 7శాతం నుంచి 6.9శాతానికి తగ్గిందని నివేదిక తెలిపింది. అయితే మహిళలు, పిల్లలు, ఎస్సీలు, ఎస్టీలపై నేరాలతో పాటు సైబర్ నేరాలు మాత్రం పెరిగాయి. ప్రమాదాల కారణంగా జరిగిన మరణాలు, ఆత్మహత్యలకు సంబంధించిన నివేదికను (ఏడీఎస్ఐ) కూడా ఎన్‌సీఆర్‌బీ విడుదల చేసింది. దీని ప్రకారం 2021తో పోలిస్తే 2022లో ఆకస్మిక మరణాల సంఖ్య 11.6శాతం పెరిగింది. గత సంవత్సరంలో ...7లో

మిగ్జామ్ ఎఫెక్ట్

తెలంగాణకూ రెండ్రోజులు భారీ వర్షసూచన

- బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం
- దక్షిణ తెలంగాణ జిల్లాల్లో అతిభారీ వర్షాలు


నీట మునిగిన చెన్నై నగరం

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఏపీ, తమిళనాడు రాష్ట్రాలపై విపరీత ప్రభావం చూపుతున్న మిగ్జామ్ తుఫాన్ తెలంగాణపైనా ఎఫెక్ట్ చూపనున్నది. రాష్ట్రంలో వచ్చే రెండు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రధాన సంచాలకులు కె.నాగరత్న తెలిపారు. దక్షిణాంధ్రప్రదేశ్, ఉత్తర తమిళనాడు తీరాలకు దగ్గర మిగ్జామ్ తుఫాన్ కేంద్రీకృతమై ఉందని చెప్పారు. 8 నుంచి 10 కిలోమీటర్ల వేగంతో ముందుకు సాగుతున్నదని తెలిపారు. ఈ తుఫాన్ మరింత బలపడి ఐదోతేదీన ఉదయం నెల్లూరు-మచిలీపట్నం మధ్య ...7లో

కూలిన శిక్షణా హెలికాప్టర్

కాలిబూడిదైన ఇద్దరు పైలెట్లు ..



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

శిక్షణలో ఉన్న హెలికాప్టర్ సాంకేతిక లోపంతో కూలిపోవడంతో ఇద్దరు పైలెట్లు కాలి బూడిదైన సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రావెల్లి గ్రామ శివారులో సోమవారం ఉదయం జరిగింది. ఎయిర్‌ఫోర్స్ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్‌లోని దుండిగల్ ఎయిర్‌ఫోర్స్ నుంచి శిక్షణ నిమిత్తం బయలుదేరిన హెలిక్యాప్టర్.. తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని రావెల్లి గ్రామ శివారులోకి రాగానే దానిలో సాంకేతిక లోపం ఏర్పడింది. దాంతో టాటా కాఫీ పరిశ్రమ సమీపంలోని రాళ్ల గుట్టల్లో హెలికాప్టర్ కూలిపోయింది. దాంతో పెద్ద ఎత్తున మంటలు చెలరేగడంతో హెలికాప్టర్ పూర్తిగా కాలి బూడిదైంది. ఇద్దరు పైలెట్లు అక్కడికక్కడే మృతిచెందారు. సంఘటనలో మృతి చెందిన ఇద్దరు పైలెట్లు.. వియత్నాంకు చెందిన అభిమన్యూరాయ్, ఇతర దేశానికి చెందిన ఉవాన్‌ట్రైమ్‌గా గుర్తించారు. కాగా, ఎయిర్‌ఫోర్స్ సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకుని మంటలను ఫైర్ ఇంజన్ల ద్వారా అదుపులోకి తీసుకొచ్చారు. కాలిబూడిదైన శవాలను పంచనామా నిమిత్తం అక్కడి నుంచి తరలించారు. అనంతరం ఘటనా స్థలాన్ని ఎయిర్‌ఫోర్స్ అధికారులు అధీనంలోకి తీసుకుని ప్రమాద వివరాలను సేకరించారు.



చదువుకు దూరం

- 13.5 వేల మంది ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ విద్యార్థులు మానేశారు ..
- ఐదేండ్లలో సెంట్రల్ వర్సిటీలు , ఐఐటీలు, ఐఐఎంల నుంచి నిష్క్రమణ : విద్యా మంత్రిత్వ శాఖ

న్యూఢిల్లీ: ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ విద్యార్థులు చదువుకు దూరమవుతున్నారు.ఈ విషయాన్ని కేంద్ర విద్యాశాఖ ధ్రువీకరించింది. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలు, ఇతర వెనుకబడిన తరగతులకు చెందిన 13,500 మందికి పైగా విద్యార్థులు నిష్క్రమించారు. గత ఐదేండ్లలో సెంట్రల్ యూనివర్సిటీలు, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీలు), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎంలు)లో చదువుతున్న కోర్సుల నుంచి తప్పుకున్నారని కేంద్రం వెల్లడించింది.

బహుజన్ సమాజ్ పార్టీ ఎంపీ రితేష్ పాండే అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ కేంద్ర విద్యాశాఖ సహాయ మంత్రి సుభాస్ సర్కార్ ఈ డేటాను ముందుకు తెచ్చారు. నేషనల్ లా యూనివర్సిటీలలో డ్రాపవుట్‌ల డేటాను కూడా పాండే కోరగా, కేంద్ర ప్రభుత్వం ఎన్ఎల్‌యూ లు రాష్ట్ర విశ్వవిద్యాలయాలు అని, అందువల్ల ఆ విషయంపై ఎలాంటి డేటా లేదని పేర్కొంది.

విద్యార్థుల ఆత్మహత్యలపై..

2023లో ముంబయి, ఢిల్లీ , మద్రాస్‌లోని ఐఐటీలలో విద్యార్థుల వరుస ఆత్మహత్యల వెనుక కుల ఆధారిత వివక్ష గురించి ప్రస్తావించారు. విశ్వవిద్యాలయాల్లో చదువుకునే ఎస్సీ,ఎస్టీ,ఓబీసీ విద్యార్థులు అట్టడుగు నేపథ్యాల నుంచి వచ్చిన వారే ఉన్నారని పాండే తెలిపారు,.

కేంద్రీయ విశ్వవిద్యాలయాల్లో గత ఐదేండ్లలో 4,596 మంది ఓబీసీ విద్యార్థులు, 2,424 మంది ఎస్సీ విద్యార్థులు, 2,622 మంది ఎస్టీ విద్యార్థులు చదువు మానేసినట్టు కేంద్రం డేటా వెల్లడించింది. ఐఐటీలకు సంబంధించి డ్రాపవుట్‌ల సంఖ్య 2,066 ఓబీసీ విద్యార్థులు, 1,068 ఎస్సీ విద్యార్థులు, 408 ఎస్టీ విద్యార్థులు ఉన్నారు. అలాగే ఐఐఎంలో కూడా 500 మందికి పైగా డ్రాప్ అవుట్ అయ్యారు.

ట్యూషన్ రాయితీలు, ఫీజు మినహాయింపులు, స్కాలర్‌షిప్‌లు, కోచింగ్ స్కీమ్‌లు మొదలైన అట్టడుగు నేపథ్యాల విద్యార్థులకు ఈ ఇన్‌స్టిట్యూట్‌లలో చోటు లభించేలా చర్యలు తీసుకుంటున్నట్టు ప్రభుత్వం సమాధానంలో నొక్కి చెప్పింది. గ్రాంట్స్ కమీషన్, ఇన్‌స్టిట్యూట్‌లలో ఎస్సీ,ఎస్టీ సెల్‌లు, ఫిర్యాదుల పరిష్కార విధానాలు, కౌన్సెలింగ్ మొదలైనవి కూడా ఉన్నాయి.

అయితే, ఐఐటీలను పరిశీలిస్తే, వాటిలో అన్నింటిలోనూ ఎస్సీ,ఎస్టీ సెల్ లేదని తేలింది, ఐఐటీ ఢిల్లీ 2023లో మాత్రమే సొంతంగా ఏర్పాటు చేసుకున్నది, ఇన్‌స్టిట్యూట్‌లలో ఈక్విటీని ప్రోత్సహించడానికి యూజీసీ దశాబ్దం క్రితం దాన్ని మార్గదర్శకాలలో తప్పనిసరి చేసింది. ఐఐటీ బాంబేలో, సెల్ ఉనికిలో ఉన్నప్పటికీ, యూజీసీ ఆశించినంతగా పనిచేసే అధికారం లేదా భౌతిక స్థలం దానికి లేదని విద్యార్థులు ఫిర్యాదు చేశారు.

నోటీసు

ఫారమ్ నం. URC-2

చట్టంలోని XXI అధ్యాయం (కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 374(బి) మరియు కంపెనీల (రిజిస్టర్ చేయడానికి అధీకృత) రూల్స్, 2014లోని రూల్ 4(1) ప్రకారం, రిజిస్ట్రేషన్ గురించి ప్రకటన ఇస్తున్న ప్రకటన

1. కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 366 (2) ప్రకారం, ఇక్కడ నుండి పదిహేను రోజుల తర్వాత కానీ ముప్పై రోజుల గడువు ముగిసేలోపు సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC) వద్ద రిజిస్ట్రార్‌కు దరఖాస్తు చేయాలని ప్రతిపాదించబడింది.), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం. 6, 7, 8, సెక్టార్-S, IMT మనేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్ కోడ్-122050, ఆ M/s. CHIDRUPA PRODUCTS సర్వీసెస్ పబ్లికేషన్స్, భాగస్వామ్య సంస్థ, కంపెనీల చట్టం 2013లోని XXI అధ్యాయంలో భాగంగా, షేర్ల ద్వారా పరిమితం చేయబడిన కంపెనీగా నమోదు చేయబడవచ్చు.
2. సంస్థ యొక్క ప్రధాన లక్ష్యాలు క్రింది విధంగా ఉన్నాయి:
ఈ వ్యాపారం దేశీయంగా మరియు అంతర్జాతీయంగా కోల్డ్ ప్రెస్డ్ నూనెలు, ఆహార పదార్థాలు, స్నాక్స్, కిరాణా సామాగ్రి మరియు తృణధాన్యాలు వంటి విభిన్న రకాల ఉత్పత్తులను విక్రయించడానికి ప్రయత్నిస్తుంది, అదే సమయంలో సంబంధిత సేవలను కూడా అందిస్తోంది.
3. ప్రతిపాదిత కంపెనీకి సంబంధించిన ముసాయిదా మెమోరాండం మరియు ఆర్టికల్స్ యొక్క కాపీని ఆఫీసు హౌస్ నెం.2-2-24/A/27, గ్రౌండ్ ఫ్లోర్, ఆంధ్రా బ్యాంక్ దగ్గర, సెంట్రల్ ఎక్సైజ్ కాలనీ, బాగ్ అంబర్‌పేట్, హైదరాబాద్‌లో తనిఖీ చేయవచ్చు, తెలంగాణ - 500 013
4. ఈ దరఖాస్తుపై అభ్యంతరం వ్యక్తం చేసే ఎవరైనా తమ అభ్యంతరాన్ని సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (CRC), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (IICA), ప్లాట్ నెం. 6,7,8, సెక్టార్ 5లోని రిజిస్ట్రార్‌కు లిఖితపూర్వకంగా తెలియజేయవచ్చని దీని ద్వారా నోటీసు ఇవ్వబడింది. IMT మనేసర్, జిల్లా గుర్గావ్ (హర్యానా), పిన్‌కోడ్-122050, ఈ నోటీసును ప్రచురించిన తేదీ నుండి ఇరవై ఒక్క రోజులలోపు, దాని నమోదిత కార్యాలయంలో కంపెనీకి ఒక కాపీతో ఈ తేదీ 5 డిసెంబర్, 2023 రోజు.

దరఖాస్తుదారులు:
1. పూండ్ల నాగ సాయి కృష్ణ చైతన్య 2. పూండ్ల శివ దుర్గా సాయి కార్తీక్
నిర్వాహక భాగస్వామి.
Sd/- డా. పుండ్ల భాస్కర మోహన్, తెలంగాణ రాష్ట్రానికి చెందిన హైకోర్టు న్యాయవాది
#2-2-24/A/27, బాగ్ అంబర్‌పేట్, శివం రోడ్, హైదరాబాద్, - 500 013
ఫోన్: 9100092629

వేలం నిర్వహించనున్న తనఖాపెట్టిన వస్తువుల జాబితా యొక్క విక్రయం మరియు గుర్తింపబడిన స్క్రాప్

ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ వారు 24, జూన్,2022 తేదీన జారీ చేసిన ఆదేశాలకు అనుగుణంగా (ఆర్డర్ కాపీ ముట్టిన తేదీ:29, జూన్,2022) ఎన్‌సిఎస్ షుగర్స్ లిమిటెడ్ ("ద కంపెనీ") వారు దిగువన పేర్కొన్న అంశాలు తెలుపబడినవి. గౌరవ ఎన్‌సిఎల్‌టి వారు 1, ఆగస్టు,2023 తేదీన జారీ చేసిన ఆదేశాల మేరకు సిఓసి యొక్క సమ్మతి మరియు సూచనల మేరకు, రిజల్యూషన్ ప్రొఫెషనల్ వారు ఆసక్తి వ్యక్తీకరణకు ఆహ్వానం ("ఇఓఐ") వారు ఇందుమూలంగా ఔత్సాహిక బిడ్డర్/ల్ల నుంచి తాకట్టుపెట్టిన దిగువ పేర్కొన్న జాబితా మరియు గుర్తింపబడిన స్క్రాప్‌ను "ఎక్కడ ఎలా ఉన్నదో" "ఏదైతే ఉన్నదో అదేవిధంగా" మరియు "ఎక్కడైతే ఉన్నదో అదే ప్రాతిపదికన" మరియు "ఎలాంటి రిసోర్స్ ప్రాతిపదిక" లేకుండా ఇ-వేలం విధాం ద్వారా విక్రయించబడును. దీనికి సంబంధించిన వివరాలు దిగువ చూపబడినవి:

సంబంధిత వివరాలు

		క్ర. సం.	వివరాలు	పరిణామం (సుమారుగా)	రిజర్వ్ ధర (జిఎస్‌టి మినహాయించుకొని)
1.	ఇన్వెంటరీ వివరాలు మరియు స్క్రాప్, రిజర్వ్ ధరతో పాటుగా	1	ప్యాడీ హస్క్	40 MT	Rs. 560 / MT
		2	ఫైర్ ఉడ్	70 MT	Rs. 200 / MT
		3	చక్కెర	81 Qtls.	Rs. 2700 / Qtls
		4	బొగ్గు -4000 జీసీవి (దాదాపుగా)	150 MT	Rs. 2,750 / MT
		5	తుక్కు		
			-ఎంఎస్ (హెవీ)	70,000 Kg	Rs. 32 / Kg
			-ఎంఎస్ (లైట్)	6,930 Kg	Rs. 26 / Kg
			-ఇత్తడి	235 Kg	Rs. 215 / Kg
			-రాగి	54 Kg	Rs. 445 / Kg
			-ఎస్ఎస్ స్క్రాప్	846 Kg	Rs. 57 / Kg
			-చెస్ట్ బోర్	3.75 Kg	Rs. 10 / Kg
2.	విక్రయం యొక్క రకం మరియు విధానం	ఇ-వేలం దిగువ పేర్కొన్న ఆప్షన్లకు అనుగుణంగా నిర్వహించబడును. ఆప్షన్-1: అర్హత కలిగిన బిడ్డర్లు అన్ని రకాల ఐటమ్స్‌పై వేలం వేసేందుకు ఎంచుకోవచ్చును. ఆప్షన్-2: అర్హత కలిగిన బిడ్డర్లంతా ప్రత్యేకమైన స్క్రాప్/స్క్రాప్ ఐటమ్ మొత్తం క్వాంటిటీ కోసం ఎంపిక చేసుకోవచ్చును.			
3.	ఆసక్తి వ్యక్తీకరణ యొక్క అండర్‌టేకింగ్ మరియు ఇఎండి	ఆసక్తి కలిగిన పార్టీలు ip.ncssl@ibcprofessionalsolutions.com కు మెయిల్ పంపించాలి.తద్వారా ప్రాసెస్ మెమోరాండమ్‌ను పొందవచ్చును. ఇఎండి చెల్లించిన రుజువుతో పాటుగా ఆసక్తి కలిగిన బిడ్డర్లు పంపించాలి మరియు దీనితో పాటుగా ఇ-మెయిల్‌పై సంబంధిత డాక్యుమెంట్లను ఉపయోగించి 14-12-2023లోపు పంపించాలి.			
4.	ఇన్వెంటరీ/ స్క్రాప్ యొక్క తనిఖీ	18/12/2023 to 22/12/2023			
5.	వేలం యొక్క టెంటేటివ్ తేది	29/12/2023			
6.	పేమెంట్, పేమెంట్ కన్సిడరేషన్ మరియు ఇన్వెంటరీ లిఫ్టింగ్ /స్క్రాప్	02/01/2024 to 04/01/2024			

ముఖ్యాంశాలు:
1) అర్హత కలిగిన బిడ్డర్లకు ప్రత్యేకంగా ఇ-వేలం యొక్క నిబంధనలు, షరతులు & నిబంధనలను తెలియజేయాలి.
2) రిజల్యూషన్ ప్రొఫెషనల్ ద్వారా ఈ ప్రకటనకు సంబంధించిన ఏవైనా టైమ్‌లైన్/సవరణలు ఉన్నట్లయితే, పొడిగింపు ఉన్నా నేరుగా ఆసక్తి కలిగిన బిడ్డర్/బిడ్డర్లకు తెలియజేయాలి.
3) దీనిలో ఎలాంటి సందేహాల నివృత్తి ఉన్నట్లయితే మరియు వేలం ప్రక్రియకు (ఇ-వేలం యొక్క సర్వీస్ ప్రొవైడర్‌తో రిజిస్ట్రేషన్ చేసుకోవడంతో పాటుగా కలుపుకొని) సంబంధించి ఎలాంటి సమాచారం అవసరమైనా కూడా వేలందారులంతా దయచేసి రిజల్యూషన్ ప్రొఫెషనల్‌ను ip.ncssl@ibcprofessionalsolutions.com వద్ద సంప్రదించాలని కోరడమైనది.

తేది:05-12-2022
ప్రదేశం: హైదరాబాద్

For NCS Sugars Limited
సం/-
కె. శివలింగం
(రిజల్యూషన్ ప్రొఫెషనల్)

FORM NO. URC-2

Advertisement giving notice about registration under Part I of Chapter XXI

[Pursuant to section 374(b) of the companies Act, 2013 and rule 4(1) of the companies (Authorised to Register) Rules, 2014]

1.Notice is hereby given that in pursuance of sub-section (2) of section 366 of the Companies Act, 2013, an application has been made to the Registrar at ROC, Hyderabad that Gayathri Associates a partnership firm a business entity may be registered under Part I of Chapter XXI of the Companies Act 2013, as a company limited by shares

1.The principal objects of the company are as follows:

1. To carry on the business of engineering designing services. Engineers for all kinds of civil, structural, mechanical, electrical works for all types of buildings and other allied services in India and abroad.
2. To undertake, implement and execute all kinds and description of engineering consultancy services, professional engineering services, Manpower Services and /or quantity surveying services and all fields of planning building and engineering works.
3. To act as consulting engineers designers, surveyors, valuers, planners, advisors, inspectors, supervisors and maritime management consultant for any types of manufacturing and operation of dredging equipment, dredgers, cranes, pontoons, barges and other types of craftsmen ships and vessels of all types and accessories and instrument, parts and fittings required for ships and vessel and to provide technical knowhow and render complete comprehensive service and industrial technique of factories, foundries, building, ship building yards, shipping jetties, docks, quarries, wharves, canals, rivers, estuaries, back waters, harbours, locks, warehouses and other works.

A copy of the draft memorandum and articles of association of the proposed company may be inspected at the office at Plot no 790, road no 39, HMDA layout, Uppal Bagayath, Uppal, Hyderabad, Telangana 500039.

4. Notice is hereby given that any person objecting to this application may communicate their objection in writing to the Registrar at (address) , within twenty one days from the date of publication of this notice, with a copy to the company at its registered office.

Name(s) of Applicant
Gayathri Associates
Dated this 2nd day of December 2023

TELANGANA CHAMBER OF CHEMISTS & DRUGGISTS

Regd no. 443/1973/24-09-2022
5-9-262/1, King Koti Road Hyderabad-500001. Phone: 6303181535, 040-23232348

సర్వసభ్య సమావేశం యొక్క ప్రకటన

అసోసియేషన్ యొక్క 43వ సర్వసభ్య సమావేశం ద ప్లాటినం (హోటల్స్& బాంక్వెట్స్), రోడ్ నెం.12, బంజారాహిల్స్, హైదరాబాద్, తెలంగాణ-500034 చిరునామా వద్ద **24-12-2023 తేదీన (ఆదివారం)** ఉదయం గం.10-00 నుంచి నిర్వహించబడును, అర్హులైన సభ్యులంతా సమావేశానికి సకాలంలో హాజరు కావాలని కోరడమైనది.

సం/-
డాక్టర్ ఫిసులాల్ జైన్
ప్రెసిడెంట్

సం/-
అర్వింద్ కుమార్ భంగాడియా
గౌరవ జనరల్ సెక్రెటరీ

గమనిక: తమరి యొక్క సభ్యత్వం స్టేటస్ గురించి తెలుసుకోవాలంటే దయచేసి అసోసియేషన్ కార్యాలయం వద్ద ఉదయం గం.11-00 నుంచి సాయంత్రం గం.6-00 వరకు సంప్రదించాలి లేదా ఫోన్ నెంబర్లు 6303181535, 040-23232348 వద్ద సంప్రదిపంచాలి, ఇ-మెయిల్: tccd922@gmail.com
గమనిక: సభ్యులంతా వారి యొక్క వార్షిక సబ్‌స్క్రిప్షన్ ఫీజును తేది:10-12-2023 కంటే ముందుగా చెల్లించాలి, తద్వారా వార్షిక సర్వసభ్య సమావేశానికి అర్హత పొందవచ్చును.
తేది:04-12-2023, ప్రదేశం: హైదరాబాద్

ఫామ్ నెం. యుఆర్‌సి-2

చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద రిజిస్ట్రేషన్ గురించి ప్రకటనకు సంబంధించి ఇస్తున్న ప్రకటన (కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 374 (బి) మరియు కంపెనీస్ (ఆథారైజ్డ్ టు రిజిస్టర్) రూల్స్, 2014 యొక్క రూల్ 4(1)ను అనుసరించి)

1) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా, కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 366 యొక్క ఉప-సెక్షన్ (2)ను అనుసరించి కంపెనీల చట్టం, 2013 యొక్క చాప్టర్ XXI యొక్క పార్ట్ I క్రింద ఇప్పటి నుంచి పదిహేను రోజుల తర్వాత మరియు ముప్పై రోజుల గడువు ముగియక ముందుగా రిజిస్ట్రార్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఎ) వారి వద్ద భాగస్వామ్య సంస్థ అయినటువంటి మరియు పరిమిత వాటాలను కల్గివున్న మెసర్స్ ఎస్ఎం థెరప్యూటిక్స్ వారు దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు.

2) కంపెనీ యొక్క ప్రధాన లక్ష్యాలు దిగువ విధంగా ఉన్నవి:
ఫార్మాస్యూటికల్స్‌లో రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ వంటి వాణిజ్య కార్యకలాపాలను నిర్వహించడం, కెమికల్స్ యొక్క ప్రత్యేకత, కాస్మొటిక్స్, నేచురల్ ప్రొడక్ట్స్, సైంటిఫిక్ కన్సల్టెన్సీ సేవలను ఏర్పాటు చేయడం, రసాయనాల యొక్క ఎగుమతి మరియు దిగుమతి, ప్రత్యేక రసాయనాల యొక్క వాణిజ్యం మరియు తయారీ, గ్లాసులు మరియు ల్యాబ్ ఎక్విప్‌మెంట్స్ మరియు రిసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్‌ను ఏర్పాటు చేయడం.

3) ప్రతిపాదిత డ్రాఫ్ట్ మెమోరాండమ్ మరియు ఆర్టికల్స్ ఆఫ్ అసోసియేషన్‌ను కంపెనీ యొక్క కార్యాలయ చిరునామాలో తనిఖీ చేసుకోవచ్చును. చిరునామా: ఫ్లాట్ నెం.72, ఫ్లాట్ నెం.101, డోర్ నెం.8-361035/101, పద్మజా కోర్ట్స్-2, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073, తెలంగాణ, ఇండియా.

4) ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా ఈ దరఖాస్తుకు సంబంధించి అభ్యంతరాలున్న ఎవరైనా వ్యక్తి ఈ ప్రకటన ప్రచురణ తేది నుండి ఇరవై ఒక (21) రోజులలోపు రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ ఎట్ సెంట్రల్ రిజిస్ట్రేషన్ సెంటర్ (సిఆర్‌సి), ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్పొరేట్ అఫైర్స్ (ఐఐసిఏ), ప్లాట్ నెం.6,7, 8, సెక్టర్ 5, ఐఎంటి, మానేసర్, గుర్గావ్ జిల్లా(హర్యానా) ఇండియా-పిన్ కోడ్ 122050 చిరునామాకు లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరాలను తెలియజేయవచ్చును. దీనితో పాటు కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయంలో ఒక కాపీని అందజేయాలి.

తేది: 4, డిసెంబర్,2023

దరఖాస్తుదారు పేరు
ఎస్ఎం థెరప్యూటిక్స్
కూచిపూడి వనజ
పార్ట్‌నర్

Athena Global Technologies Limited

CIN: L74140TG1992PLC014182
Sy No: 3rd Floor, Western Wing, NCC House Survey No-64, Madhapur, Hyderabad -500082, Telangana. Phones: 040- 23119633/ 23119634 Fax: 040-23119614

ప్రకటన

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా కంపెనీల చట్టం,2013లోని సెక్షన్స్ 108 & 110తో పాటు కంపెనీలు (మేనేజ్‌మెంట్ & అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014లోని రూల్ 20 &22, వీటి యొక్క సవరణలతో పాటుగా మరియు సెక్యూరిటీస్ ఎక్స్చేంజ్ బోర్డు ఆఫ్ ఇండియా (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 44 మరియు కాలానుగుణంగా సవరించబడిన నిబంధనల ప్రకారం మరియు కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంసిఏ) ద్వారా జారీ చేయబడిన జనరల్ సర్క్యులర్ నెం.14/2020, తేది.8 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.17/2020 తేది.13 ఏప్రిల్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.22/2020 తేది.15 జూన్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.33/2020 తేది.28 సెప్టెంబర్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.39/2020 తేది.31 డిసెంబర్, 2020, జనరల్ సర్క్యులర్ నెం.10/2021 తేది.23 జూన్, 2021 మరియు జనరల్ సర్క్యులర్ నెం.20/2021 తేది.8 డిసెంబర్, 2021, సర్క్యులర్ నెం.3/2022, తేది:5, మే, 2022 మరియు సర్క్యులర్ నెం.10/2022, తేది:28, డిసెంబర్, 2022 మరియు సర్క్యులర్ నెం.09/2023, తేది:25-09-2023 ("ఎంసిఏ సర్క్యులర్లు") ప్రకారం సభ్యులందరికీ పోస్టల్ బ్యాలెట్ యొక్క ప్రకటనతో పాటు వివరణాత్మక స్టేట్‌మెంట్ యొక్క ఇబాదా ప్రక్రియను సోమవారం, 4, డిసెంబర్,2023 నాటికి డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద తమ ఇ-మెయిల్ ఐడిలను నమోదు చేసుకున్న వారందరికీ ("కటాఫ్ తేదీ నాటికి") ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా కంపెనీ శుక్రవారం, 01,డిసెంబర్,2023 తేదీ నాటికి నమోదై ఉన్నవారికి అనగా డిపాజిటరీ పార్టిసిపెంట్స్ వద్ద ఎవరి ఇ-మెయిల్ ఐడీలు నమోదయి ఉన్నవో వారిని పరిగణలోకి తీసుకోవడం జరిగింది. పోస్టల్ బ్యాలెట్ విధానం ద్వారా దిగువ చూపబడిన సభ్యుల యొక్క అంగీకారం కోరబడుచున్నది:

1) వారంట్లు జారీ చేయడం, ప్రిఫరెన్షియల్ విధానం ద్వారా వీటిని ఈక్విటీ షేర్లుగా మార్చడం.

ఎంసిఏ జారీ చేసిన జనరల్ సర్క్యులర్స్ ఆధారంగా, పోస్టల్ బ్యాలెట్ యొక్క హార్డ్ కాపీలు మరియు పోస్టల్ ఫామ్‌లను కంపెనీ ద్వారా పంపడం జరగలేదు. ఇ-ఓటింగ్ విధానం ద్వారా ఎలక్ట్రానిక్ విధానంలో సిడిఎస్ఎల్ ప్లాట్‌ఫామ్ ద్వారా సభ్యులంతా తమ ఓట్లను నమోదు చేసే అవకాశం కల్పించబడింది. సభ్యులంతా గమనించాల్సిన విషయం ఏమిటంటే ఎలక్ట్రానిక్ విధానంతో పాటుగా పోస్టల్ బ్యాలెట్ విధానంలో ఓట్ల నమోదు ప్రక్రియ మంగళవారం, 05,డిసెంబర్, 2023, ఉదయం గం.10-00 (గం.10-00 ఐఎస్‌టి) ప్రారంభమై బుధవారం, 03, జనవరి, 2024 తేదీన సాయంత్రం గం.5 వరకు ముగిస్తుంది. కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లు శ్రీ జినేష్ కుమార్ సంభాలా గారిని, ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీ గారిని (ఎం.నెం.21697 మరియు సిపి నెం.18366) స్క్రూటినైజర్‌గా పోస్టల్ బ్యాలెట్ / ఇ-ఓటింగ్ విధానం నిర్వహణను అత్యంత పారదర్శకంగా మరియు స్క్రూటినీ చేయడం కోసం నియమించడం జరిగింది. సభ్యులంతా గమనించాల్సిన విషయమేమిటంటే పోస్టల్ బ్యాలెట్ విధానం ఎలక్ట్రానిక్ విధానం ద్వారా బుధవారం, 3,జనవరి,2024 తేదీన సాయంత్రం గం.5-00కు నిలిపివేయడం జరుగుతుంది. దయచేసి గమనించాల్సిన విషయం ఏమిటంటే, కటాఫ్ తేదీ నాటికి అనగా శుక్రవారం, 01,డిసెంబర్,2023 వరకు మాత్రమే తమ ఓట్లను ఎలక్ట్రానిక్ మాధ్యమం ద్వారా నమోదు చేయవచ్చును. తదనంతరం ఓటింగ్ ప్రక్రియ నిలిపివేయబడుతుంది. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్‌కు సంబంధించిన నోటీసును పొందని సభ్యులంతా దయచేసి cs@athenagt.comకు ఇ-మెయిల్ పంపించాలి లేదా కంపెనీ యొక్క రిజిస్ట్రార్ అండ్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్‌కు bsshyd@bigshareonline.com వద్ద దరఖాస్తు చేసుకొని డూప్లికేట్ పోస్టల్ బ్యాలెట్ నోటీసును పొందవచ్చును. పోస్టల్ బ్యాలెట్ నోటీసును కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.athenagt.com వద్ద కూడా సందర్శించి పొందవచ్చును. పోస్టల్ బ్యాలెట్ ఓటింగ్ యొక్క ఫలితాలను 05,జనవరి,2024 తేదీన లేదా అంతకంటే ముందుగా కంపెనీ యొక్క రిజిస్టర్ కార్యాలయం వద్ద విడుదల చేయబడును మరియు ఫలితాలను కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.athenagt.com వద్ద మరియు కంపెనీ యొక్క వాటాలు లిస్టయి ఉన్నటువంటి స్టాక్ ఎక్స్చేంజెస్ యొక్క వెబ్‌సైట్ బిఎస్ఇకు తక్షణమే పంపబడును మరియు రిజిస్ట్రార్ అండ్ షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ వద్ద కూడా పొందవచ్చును. ఒకవేళ పోస్టల్ బ్యాలెట్ విధానం మరియు రిమోట్ ఇ-ఓటింగ్ గురించి సందేహాలు ఉన్నట్లయితే వాటాదారులంతా దయచేసి కంపెనీని cs@athenagt.com వద్ద సంప్రదించాలి లేదా కంపెనీ యొక్క షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్‌ను bsshyd@bigshareonline.com వద్ద సంప్రదించాలి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ఆదేశాల మేరకు
for **Athena Global Technologies Limited**
సం/-
ఎం. సత్యేంద్ర
చైర్మన్ & మేనేజింగ్ డైరెక్టర్
DIN: 01843557

తేది:04-12-2023
ప్రదేశం: హైదరాబాద్

IN THE COURT OF THE HON'BLE IX JUNIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT HYDERABAD
EP NO. 997 OF 2019

Between:
ICICI BANK LTD.
Rep. by its Authorized Officer, Hyderabad.
...Plaintiff/ Decree Holder

And
Venkat Reddy Siddam and Another
...Defendant/Judgement Debtor

To,
2. Venkat Reddy Siddam
S/o. Venkat Narsaiah Siddam,
R/o. H. No. 2-107/2, Karimnagar,
Seetharampoor,
Karimnagar- 505001
3. Siddam Madhu,
S/o. Venkat Reddy Siddam,
R/o. H. No. 8-3-222/C/28,
Madhuranagar, Block C4,
Ameerpet, Hyderabad- 500038
...Judgement Debtor

Please take notice that the Plaintiff has filed the above suit for recovery and the same is coming for your appearance on **22.12.2023.** You are hereby directed to appear before the Hon'ble IX Junior Civil Judge, City Civil Court at Hyderabad either in person or through Advocate on **22.12.2023** at **10.30 A.M.**, failing which the matter will be decided in your absence.

M.V. KINI & Co.,
Advocates & Solicitors,
Office at H. No. 1-8-308/5/1,
No. 301 & 302, 3rd Floor,
Patigadda, Begumpet,
Hyderabad- 500 016

Canara Bank A Government of India Undertaking | సిండికేట్ Syndicate

నాగారం బ్రాంచ్, ఆర్ఓ-3, హైదరాబాద్.
9-11, కుసుమ హైట్స్, విజయ హాస్పిటల్ పక్కన,
నాగారం మెయిన్ రోడ్డు, నాగారం-500083.
PH: 73826 09003, EMAIL ID:13096@canarabank.com

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే,దిగువ పేర్కొన్న కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) ("ఇప్పటి నుంచి దీన్ని "ద యాక్ట్"గా పేర్కొనాలి) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3కు అనుగుణంగా రుణగ్రహీతయిన శ్రీ వెంకటశివ నాగారాజా, చౌదురు & శ్రీమతి దుర్గా మల్లేశ్వరి చౌదురు వారికి నోటీసులో పేర్కొన్న మరియు బకాయి ఉన్న మొత్తం **రూ.14,12,848.00** (రూపాయలు పద్నాలుగు లక్షల పన్నెండు వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది మాత్రమే) నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయిలు తిరిగి చెల్లించాలని కోరుతూ **05-06-2023** తేదీన డిమాండ్ నోటీసు జారీ చేయడం జరిగింది. డిమాండ్ నోటీసు బట్వాడా కాకుండా తిరిగి వచ్చిన కారణంగా ఈ స్వాధీనతా నోటీసు జారీ చేయబడింది.

రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటు చదవదగిన **రూల్ 8 మరియు 9** ద్వారా అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **4, డిసెంబర్, 2023** తేదీన తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా కెనరా బ్యాంక్ వారి యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని మరియు బకాయి ఉన్న మొత్తం **రూ.14,12,848.00** వడ్డీతో కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర అంశాలను తెలుసుకోవచ్చును.

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తికి సంబంధించి రెసిడెన్షియల్ నివాసం యొక్క ఫ్లాట్ నెం.208, ఇంటి నెం.8-239/బి/208, రెండో అంతస్తు, సర్వే నెం.176, బ్లాక్-బి, పారామౌంట్ రెసిడెన్సి, నాగారం. దీని యొక్క హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.207, దక్షిణం: ఫ్లాట్ నెం.209, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: 6'వెడల్పు కారిడార్.

తేది:04-12-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

Canara Bank A Government of India Undertaking | సిండికేట్ Syndicate

నాగారం బ్రాంచ్, ఆర్ఓ-3, హైదరాబాద్.
9-11, కుసుమ హైట్స్, విజయ హాస్పిటల్ పక్కన,
నాగారం మెయిన్ రోడ్డు, నాగారం-500083.
PH: 73826 09003, EMAIL ID:13096@canarabank.com

డిమాండ్ నోటీసు (సెక్షన్ 13(2) ప్రకారం)

రిఫరెన్స్: 003/ఎస్ఆర్ఎం/డిఎన్/2023-24 తేది:29-09-2023

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) ప్రకారం డిమాండ్ నోటీసు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా దిగువ పేర్కొన్న రుణం/రుణసదుపాయానికి సంబంధించి మీ యొక్క ఆస్తులు తనఖాపెట్టి దిగువ పేర్కొన్న షెడ్యూల్ ప్రకారం పొందుపర్చినట్లుగా, సంబంధిత డాక్యుమెంట్లను ఎగ్జిక్యూట్ చేసి తమరు రుణాలను పొందివున్నారు. బ్యాంక్ నుంచి పొందిన రుణ సౌకర్యాలకు సంబంధించి బకాయిని తిరిగి చెల్లించడంలో మీరు విఫలమయ్యారు, ఇందుమూలంగా మీ యొక్క రుణాలను రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా యొక్క మార్గదర్శకాల మేరకు నాన్ పెర్‌ఫామింగ్ అస్సెట్స్‌గా బ్యాంక్ వర్గీకరించిందని తెలియజేయనైనది. ఇందుమూలంగా, పైన పేర్కొన్న యాక్ట్‌లోని సెక్షన్ 13(2) ప్రకారం పూర్తి మొత్తాన్ని తిరిగి చెల్లించాలని కోరుతూ తమరికి నోటీసు జారీ చేయడమైనది.

రుణగ్రహీత/ హామీదారుడు/ తనఖాపెట్టినవారికి: రుణగ్రహీత: శ్రీ హరి శ్రీ కృష్ణా కుమార్ శర్మ, ఫ్లాట్ నెం.505, ఐదో అంతస్తు, శ్రీ తిరుమల హార్మని, సర్వే నెం.371, సాకేత్ ఎదురుగా, కాప్రా-500062, 5703, కియావా రోడ్ (అబ్రాడ్ అడ్రస్) కొలంబియా, సౌత్ కరోలినా, యునైటెడ్ స్టేట్స్-29210.

బకాయి ఉన్న మొత్తం : రూ.19,65,941.40 (రూపాయలు పందొమ్మిది లక్షల అరవై ఐదు వేల తొమ్మిది వందల నలభై ఒకటి మరియు నలభై పైసలు మాత్రమే) వడ్డీ మరియు వ్యయాలతో పాటుగా కలుపుకొని. ఎన్‌పిఏ తేది:28-09-2023, లోన్ అకౌంట్ నెంబర్: 30969730000043, హౌసింగ్ లోన్: మంజూరు తేది:02-02-2017.

సెక్యూరిటీ ఆస్తుల యొక్క వివరణ (స్థిరాస్తులు) : ఫ్లాట్ నెం.505, ఐదో అంతస్తు, "శ్రీ తిరుమల హార్మని", సర్వే నెం.371, సాకేత్ కాప్రా, హైదరాబాద్-500062, హద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఫ్లాట్ నెం.506, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై. స్థలం యొక్క హద్దులు: ఉత్తరం: సర్వే నెం.372, 386& 40' వెడల్పు రోడ్డు. దక్షిణం: సర్వే నెం.369, 370, తూర్పు: సర్వే నెం.369, పడమర: సర్వే నెం.368. టైటిల్ హోల్డర్ పేరు: శ్రీ హరి కృష్ణా కుమార్ శర్మ.

ఒకవేళ, పైన పేర్కొన్న పైన పేర్కొన్న వ్యక్తులు బకాయి ఉన్న మొత్తాన్ని భవిష్య వడ్డీ, ఇన్సిడెంటల్ వ్యయాలు, ఇతర వ్యయాలు మరియు కాస్ట్‌ను కలుపుకొని సర్ఫేసి యాక్ట్‌లోని 13(2) ప్రకారం నోటీసు ప్రకటన తేదీ నుంచి 60రోజుల్లోపు తిరిగి చెల్లించకపోయినట్లయితే, సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్‌సెక్షన్ 4 ప్రకారం మరియు ఇతర వర్తింపదగిన నిబంధనలకు అనుగుణంగా బ్యాంక్ తనకున్న హక్కులను సద్వినియోగం చేసుకొని బకాయిలను తిరిగి రాబట్టుకునేందుకు తదుపరి చర్యలు తీసుకోబడును. ఇంకనూ, పైన పేర్కొన్న సెక్యూర్డ్ ఆస్తులతో ఎలాంటి లావాదేవీలు నిర్వహించొద్దు, ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించాలని భావించినా కచ్చితంగా మా యొక్క ముందస్తు అనుమతి పొందాలి. ఎలాంటి దురభిమానం లేకుండా మా యొక్క హక్కులను సద్వినియోగం చేసుకొని ఈ నోటీసు జారీ చేయడం జరిగింది. సర్ఫేసి యాక్ట్‌లోని సెక్షన్ 13 సబ్ సెక్షన్ 8 ప్రకారం తనఖాపెట్టిన సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర వివరాలను పొందవచ్చును. మా యొక్క బ్రాంచ్ రికార్డులో అందుబాటులో ఉన్న చివరిగా తెలిసిన మీ యొక్క చిరునామాకు రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా నోటీసు పంపడం జరిగిందని తెలియజేయనైనది.

తేది:29-09-2023, ప్రదేశం: హైదరాబాద్ సం/- అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

బహిరంగ ప్రకటన

ICICI Bank | బ్రాంచి ఆఫీసు: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రీ టవర్స్, బొమ్మనహళ్లి హొసూర్, మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

దిగువ పేర్కొన్న రుణగ్రహీత/లు వారు బ్యాంకు నుండి పొందిన రుణ సదుపాయాలకు సంబంధించి అసలు మరియు వడ్డీని తిరిగి చెల్లించుటలో డిఫాల్ట్ చెందినందున మరియు రుణాలు నాన్- పెర్ఫామింగ్ అసెట్స్ (ఎన్‌పిఏ)గా వర్గీకరించబడినవి. సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్-2002 యొక్క సెక్షన్ 13(2) క్రింద నోటీసును వారి గతంలో తెలిసిన చిరునామాలు కలిగిన వారికి నోటీసు జారీచేయబడినది, అయితే, అది వారికి చేరకుండానే వెనుదిరిగింది కావున, ఈ బహిరంగ ప్రకటన రూపేనా తెలియజేస్తున్నాము.

క్ర. సం.	రుణగ్రహీత/ సహ-రుణగ్రహీత/ హామీదారు పేరు/ (రుణ ఖాతా నెంబరు) & చిరునామా	సెక్యూర్డ్ అసెట్/ స్వాధీనం చేసుకొను ఆస్తి చిరునామా	నోటీసు పంపిన తేది/ నోటీసు తేది నాటికి బకాయి మొత్తాలు	ఎన్‌పిఏ తేది
1.	కాటి ఏక్‌నాథ్ రెడ్డి/కాటి వనజ/ ఇ.నెం.401, 4వ అంతస్తు, సాయి రమణ టవర్ రోడ్ నెం.1, కెపిహెచ్‌బి కాలనీ, కూకట్‌పల్లి హైదరాబాద్-500072. LBNEL00005311447/ LBNEL00005401748/ LBNEL00005311450	డోర్ నెం.2-24/7 శ్రీ వెంకటేశ్వర రెసిడెన్సీ, వార్డ్ నెం.3 అశోక్ నగర్ నాయుడుపేట గ్రామం, విన్నమల మజరా నాయుడుపేట మండలం, నెల్లూరు-524125 వద్దగల 3వ అంతస్తు, ఫ్లాట్ నెం.302(టి-2) కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తిపత్రంలో వివరించినట్లుగా (విస్తీర్ణపు ఏరియా ఆర్‌సిసి ఫ్లాట్ యొక్క ఉమ్మడి కారిడార్‌తోకలిపి 882చ.అ.ల విస్తీర్ణపు ఏరియా, ఉత్తరం: ఉమ్మడి కారిడార్, దక్షిణం: ఉమ్మడి కారిడార్, తూర్పు: ఓపెన్ టు స్కై పడమర: ఉమ్మడి కారిడార్.	14.09.2023 Rs. 20,40,215.00/-	31/10/ 2022
2.	దాసరి సత్యనారాయణ/ దాసరి రాము/ 2 2 90 10 11 బి తురాబ్ నగర్ లిటిల్ స్టార్ స్కూల్ అంబర్‌పేట్ దగ్గర హైదరాబాద్ తెలంగాణ హైదరాబాద్- 500013/ LBHYD00005909540	ఆస్తి యొక్క షెడ్యూలు: ప్రశాంత్ నగర్, మౌలాలి, గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి, మల్కాజిగిరి సర్కిల్ మరియు మండలం, మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వద్దగల సర్వే నెం.లు 631/1 & 633లోని ప్లాట్ నెం.92 & 94పై ఇంటి నెం.45-120/94పైగల 986.00చ.గ.లకుగాను 31.00చ.గ.లు లేదా 25.91 చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థలభాగంతో 850చ.అ.ల ప్లింత్ ఏరియాతో బ్లాక్-ఇ, 'మంజు శంకర అపార్ట్‌మెంట్స్'గా తెలిసిన బిల్డింగ్‌లో గ్రౌండ్ ఫ్లోర్‌లోని (పిటిఐఎన్ నెం.1171006389) మున్సిపల్ నెం.45-121/51/ఇ-20పై నివాసిత ఫ్లాట్ నెం.ఇ-20 (పాత నెం.పి.జి.5) మొత్తం మరియు సరిహద్దులు: ఫ్లాట్ సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.ఇ-21, దక్షిణం: ఫ్లాట్ నెం.ఇ-7, తూర్పు: మెట్లు & కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై, స్థలం సరిహద్దులు: ఉత్తరం: పొరుగువారి స్థలం, దక్షిణం: 20-0" వెడల్పు రోడ్డు, తూర్పు: పొరుగువారి స్థలం, పడమర: పొరుగువారి స్థలం.	19.08.2023 Rs. 18,40,426.00/-	26/06/ 2023
3.	కాయల మణికంఠ లోవరాజు/ కాయల వెంకటలక్ష్మి/ ప్లాట్ నెం.37 ఆల్విన్ కాలనీ కూకట్‌పల్లి, హైదరాబాద్-500072/ HPHYD00045861584/ LBHYD00005558920	ఆస్తి యొక్క షెడ్యూలు: పోగ్ బౌలి గ్రామం, రాజేంద్రనగర్ మండలం, రంగారెడ్డి జిల్లా-తెలంగాణ రాష్ట్రం, జిహెచ్ఎంసి రాజేంద్రనగర్ సర్కిల్-11 (జిహెచ్ఎంసి పిటిఐఎన్ నెం.1060203117) వద్దగల సర్వే నెం.26, 27, 28& 34 లోని 180చ.గ.లకుగాను 24.6చ.గ.ల విస్తీర్ణపు విడదీయలేని భాగంతోసహా (వాల్ థిక్‌నెస్ మరియు ఉమ్మడి ఏరియాతోకలిపి, టెర్రస్ హక్కులు మినహా) 18.00చ.అ.ల విస్తీర్ణపు స్కూటర్ పార్కింగ్ నెం.ఎస్-06 మరియు 615.00చ.అ.ల ప్లింత్ ఏరియా విస్తీర్ణపు బ్లాక్-బి, "హ్యాప్పీ హోమ్స్ ప్యాలెస్"గా తెలిసిన కాంప్లెక్స్‌లోని జిహెచ్ఎంసి నెం.2-4-46/పి/బి/06గల గ్రౌండ్ ఫ్లోర్‌లోని ఫ్లాట్ నెం.06 మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.జిఎఫ్-07, దక్షిణం: లిఫ్ట్ & ఫ్లాట్ నెం.జిఎఫ్-05, తూర్పు: కారిడార్, పడమర: ఓపెన్ టు స్కై అనుబంధం-1ఏ రూఫ్ నేచర్: ఆర్‌సిసి విస్తీర్ణం: 24.6చ.గ.ల విడదీయలేని భాగం, నిర్మితమైన ఏరియా: 615.0చ.అ.లు, స్కూటర్ పార్కింగ్ ఏరియా: 18.00చ.అ.లు	13.09.2023 Rs. 10,41,229.00/-	02/07/ 2023
4.	యాచారం చంద్ర శేఖర్/ యాచారం అలివేలు/ ప్లాట్ నెం.40, అస్బెల్ కాలనీ వెల్ఫేర్, హస్తినాపురం, తిరుమల హాస్పిటల్ దగ్గర, హైదరాబాద్, తెలంగాణ- 500070/ HPHYD00044645238/ LBHYD00005357168/ LBHYD00005233549/ HPHYD00047766558	సాయి బృందావన్ గార్డెన్స్, తుర్కయాంజల్ గ్రామం & అబ్దుల్లాపూర్‌మెట్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా వనస్థలిపురం వద్దగల సర్వే నెం.లు 346, 347, 368, 368/సి, 372, 373, 393, 394, 391/ఎ, 391ఏఏ మరియు 391/2 లోని ఆర్‌సిసి రూఫ్‌తో 733చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగియున్న (400చ.గ.లకుగాను) 133.33చ.గ.లు లేదా 111.47చ.మీ.ల విస్తీర్ణపు ఏరియా ప్లాట్ నెం.23 నార్త్‌పార్ట్ యొక్క పడమర వైపున నూతనంగా నిర్మించిన అసంపూర్తి ఇంటి మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: 30-0" వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.23 (సౌత్ పార్ట్), తూర్పు: ప్లాట్ నెం.23(నార్త్ పార్ట్) ఈస్ట్ సైడ్, పడమర: 30-0" వెడల్పు రోడ్డు.	09.10.2023 Rs. 48,70,614.00/-	08/08/ 2023
5.	హనుమంత రావు జాస్తి/ జాస్తి రోహిణి/ 5-6-550/ పి 23 ఎన్‌పి, ఎన్‌జిపి నగర్, డిపి స్కూల్ దగ్గర, వనస్థలిపురం, హయత్‌నగర్, రంగా రెడ్డి, హైదరాబాద్-500070/ LBHYD00004979237/ LBHYD00004979238	శ్రీ కృష్ణ దేవరనగర్, సాహెబ్‌నగర్ కలాన్ గ్రామం, హయత్‌నగర్ రెవెన్యూ మండలం, రంగారెడ్డి జిల్లా, ఎల్‌బి.నగర్ సర్కిల్, జిహెచ్ఎంసి లిమిట్స్‌లోపు రిజిస్ట్రేషన్ ఉపజిల్లా, వనస్థలిపురం వద్దగల వార్డు నెం.5 మరియు బ్లాక్ నెం.06 క్రింద ఆర్‌సిసి రూఫ్‌తో 750చ.అ. ప్లింత్ ఏరియా కలిగియున్న 92.80చ.మీ.లకు సమానమైన 111చ.గ.ల విస్తీర్ణపు ప్లాట్ నెం.23 నార్త్ పార్ట్‌పై నిర్మించిన ఇంటి నెం.5-6-550 మొత్తం భాగం మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.22, దక్షిణం: ప్లాట్ నం.23 దక్షిణ పార్ట్, తూర్పు: ప్లాట్ నం.24, పడమర: 30-0" వెడల్పు రోడ్డు.	07.10.2023 Rs. 43,69,359.00/-	07/08/ 2023
6.	శశీధర్ ఎమ్/ పద్మ కుమారి మద్దాల/నెం.2-1-407, శాంతి భవన్ అపార్ట్‌మెంట్స్, నల్లకుంట, ఫ్లాట్ నెం.307, తిలకనగర్, మోడల్ విజన్‌పైన, హైదరాబాద్, రంగారెడ్డి-500048/ LBHYD00003938404/ LBHYD00003995550	ఆస్తి యొక్క షెడ్యూలు: బ్లాక్ నెం.17, రాఘవేంద్రనగర్ కాలనీ, ఉప్పల్ ఖాల్సా, జిహెచ్ఎంసి ఉప్పల్ సర్కిల్ పరిధి, ఉప్పల్ మండలం, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా, తెలంగాణ రాష్ట్రం వద్దగల సర్వే నెం.లు 829 నుండి 833 పార్ట్‌లోని ప్లాట్ నెం.లు 40, 41, 42, 43, 44, 45 మరియు 46పై నిర్మిస్తున్న 1852చ.గ.లు లేదా 1548.27 చ.మీ.ల పూర్తి విస్తీర్ణపు స్థలానికిగాను 55చ.గ.లు లేదా 45.98చ.మీ.ల విస్తీర్ణపు విడదీయలేని స్థల భాగంతోసహా ఒక కార్ పార్కింగ్ ఏరియా 120చ.అ.లు మరియు (ఉమ్మడి ఏరియాతోకలిపి) 1212చ.అ.ల ప్లింత్ ఏరియాతో "సాయి బృందావన్" యొక్క రెండవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.201 మొత్తం భాగం మరియు సరిహద్దులు: పూర్తి స్థలానికి సరిహద్దులు: ఉత్తరం: ఇ.నెం.17-18/47, దక్షిణం: 30' వెడల్పు రోడ్డు, తూర్పు: 25' వెడల్పు రోడ్డు, పడమర: ఇ.నెం.17-18/33 నుండి 39. రెండవ అంతస్తులోని అసంపూర్తి ఫ్లాట్ నెం.201 సరిహద్దులు: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: కారిడార్ మరియు ఓపెన్ టు స్కై, తూర్పు: ఎంట్రన్స్ బాల్కనీ మరియు ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై	07.10.2023 Rs. 25,49,377.00/-	03/08/ 2023
7.	శ్రీ.సయ్యద్ షోల్స్ హుస్సేన్/అస్మా ఫిర్దౌస్ సబేర్/ ప్లాట్ నెం.46 మరియు 47, లక్ష్మీ ఎన్‌క్లేవ్, విరాట్ నగర్, వాటర్ ట్యాంక్ దగ్గర, సరూర్ నగర్, ఎల్‌బి నగర్, అల్మాస్‌గూడ, వైశాలి నగర్, హైదరాబాద్-500079/ LBHYD00006080770/ LBHYD00006143172	మారుతి నగర్ దగ్గర, కర్మాన్‌ఘాట్ గ్రామం, సరూర్‌నగర్ రెవెన్యూ మండలం, జిహెచ్ఎంసి ఎల్‌బి నగర్ మున్సిపాలిటీ పరిధి, రంగారెడ్డి, ఎస్ఆర్ఓ. ఎల్.బి.నగర్ వద్దగల బ్లాక్ నెం.2, వార్డు నెం.8లోని ఆర్‌సిసి రూఫ్‌తో 1600.00చ.అ.ల ప్లింత్ ఏరియా పూర్తి ప్లింత్ ఏరియాలో గ్రౌండ్ ఫ్లోర్‌లోని 800.00చ.అ.లు మరియు మొదటి అంతస్తులోని 800.00చ.అ.ల ప్లింత్ ఏరియా కలిగిన 172.23చ.మీ.లకు సమానమైన 206.00చ.గ.ల విస్తీర్ణపు ఏరియాతో సర్వే నెం.128లోని ప్లాట్ నెం.17పైగల ఇంటి నె.8-3-3/17, (పాత నెం.8-2-52/6/17) (పిటిఐఎన్ 1030801666) మొత్తం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లుగా. (విస్తీర్ణపు ఏరియా 1600చ.అ.లు) ఉత్తరం: 60' వెడల్పు రోడ్డు, దక్షిణం: ప్లాట్ నెం.14 & 15, తూర్పు: ప్లాట్ నెం.18, పడమర: ప్లాట్ నెం.16.	27.09.2023 Rs. 1,48, 89,951.00/-	03/08/ 2023
8.	అలాజ్యోతి మండలపు/ మండలపు విశ్వ మోహన్/ 2-58, బి514 జయభేరి ఆరెంజ్ కౌంటీ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్, గచ్చిబౌలి హైదరాబాద్, తెలంగాణ- 500032/ LBHYD00003701576	షెడ్యూల్ (ఏ) (పూర్తి స్థలం): గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం.లు 134(పార్ట్), 132(పార్ట్), 110(పార్ట్), 108(పార్ట్), 107 మరియు 104/2లోని 19.95 ఎకరాల విస్తీర్ణపు భూమి మొత్తం భాగం, సరిహద్దులు: ఉత్తరం: ప్రైవేట్ స్థలం, దక్షిణం: రోడ్డు, తూర్పు: రోడ్డు, పడమర: రోడ్డు. షెడ్యూల్ (బి): (ప్రాజెక్టు స్థలం): గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం.లు 107 & 108 (పి)లోని 7.27 ఎకరాల విస్తీర్ణపు భూమి మొత్తం భాగం, సరిహద్దులు: ఉత్తరం: ప్రైవేట్ స్థలం, దక్షిణం: ప్రైవేట్ స్థలం, ప్రస్తుతమున్న ఫేజ్ 4 హెచ్ఐజి ఇండ్లు, 40అ.వెడల్పు రోడ్డు, తూర్పు: జయభేరి స్థలం& 40.అ.వెడల్పు రోడ్డు, పడమర: బిట్ 4 ప్రస్తుతమున్న ఫేజ్ 3 ఎంఐజి ఇండ్లు. షెడ్యూలు (సి): (ప్లాట్ ఫ్లాట్): గచ్చిబౌలి గ్రామం, శేరిలింగంపల్లి మండలం, రంగారెడ్డి జిల్లా, తెలంగాణ వద్దగల సర్వే నెం.లు 107 & 108 (పి)లోని 7.27 ఎకరాల విస్తీర్ణపు భూమిపై క్రియేట్‌చేసిన "ద బొటానికా" (ప్రాజెక్టు) ఫేజ్-1 పేరుగల లేఔట్‌లో కలిగిన మూడు (3) కార్ పార్కింగ్ లాట్స్‌తో 193చ.గ.ల (సదరు ఫ్లాట్) విస్తీర్ణపు విడదీయలేని స్థలంతోసహా 7562చ.అ.ల (7127చ.అ.ల నిర్మితమైన ఏరియా 435చ.అ.ల టెర్రస్ ఏరియా) యొక్క (సూపర్ బిల్టప్ ఏరియా) సేలబుల్ ఏరియా విస్తీర్ణపు టవర్ జే లారెల్ (టవర్ ఎఫ్) యొక్క ఫ్లాట్ నెం.21&22లోని అసంపూర్తి కండోమినియం నెం.జే లారెల్ 2201 మొత్తం మరియు సరిహద్దులు: సదరు ఫ్లాట్ అందులోని అనుబంధపు ప్లాట్‌లో పేర్కొనబడినది మరియు దానిపై ఎరుపు రంగులో సరిహద్దులుగా కలవు: సరిహద్దులు దిగువ విధంగా ఉన్నాయి: ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణం: లిఫ్ట్, లాబీ & మెట్లు, తూర్పు: ఓపెన్ టు స్కై, పడమర: ఓపెన్ టు స్కై.	26.10.2023 Rs. 2,22, 54,961.00/-	08/08/ 2023
9.	సత్యదేవ్ కుమార్/ జగదీష్ సింగ్/ ఇ.నెం.18-3-3/2 హైదరాబాద్ ఛత్రినాక బండ్లగూడ హైదరాబాద్, తెలంగాణ తెలంగాణ హైదరాబాద్-500053/ LBHYD00005812514	మునగనూరు మండలం, రెవెన్యూ రంగారెడ్డి గ్రామం, అబ్దుల్లాపూర్‌మెట్ జిల్లా, రెవెన్యూ తుర్కయాంజల్ మున్సిపాలిటీ పరిధి, రిజిస్ట్రేషన్ ఉప-జిల్లా పరిధి, వనస్థలిపురం వద్దగల సర్వే నెం.59లోని ఆర్‌సిసి రూఫ్‌తో 685.33చ.అ.ల గ్రౌండ్ ఫ్లోర్ ప్లింత్ ఏరియా కలిగియున్న 133.34చ.గ.లు లేదా 111.48చ.మీ.లకు సమానమైన విస్తీర్ణపు ఏరియాతో ప్లాట్ నెం.81 వెస్ట్ పార్ట్‌పై గ్రౌండ్ ఫ్లోర్ కలిగియున్న నూతనంగా నిర్మించిన ఇంటి మొత్తం మొత్తం భాగం కవరుచేస్తున్న రుణ పత్రం/ ఆస్తి పత్రంలో వివరించినట్లు మరియు సరిహద్దులు: ఉత్తరం: ప్లాట్ నెం.78, దక్షిణం: 25-0" వెడల్పు రోడ్డు, తూర్పు: ప్లాట్ నెం.81 నార్త్ ఈస్ట్ పార్ట్ మరియు ప్లాట్ నెం.81, దక్షిణం: ఈస్ట్ పార్ట్, పడమర: ప్లాట్ నెం.82.	30.08.2023 Rs. 41,80,527.00/-	03/06/ 2023

నోటీసు సరిగా బట్వాడాఅగుట కొరకు తగిన చర్యలు తీసుకోబడుతున్నాయి. పై రుణగ్రహీతలు/ మరియు/లేదా వారి హామీదారులు (వర్తించినట్లుగా) సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 యొక్క నియమాల ప్రకారం తగిన చర్యలు తీసుకోవటంతో పాటు ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 60 రోజులు కాలవ్యవధిలోగా బకాయి మొత్తాలను చెల్లించవలసిందిగా సలహా ఇవ్వబడుచున్నది.

తేది: డిసెంబర్ 05, 2023
ప్రదేశం: హైదరాబాద్

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

భౌతిక స్వాధీనతా ప్రకటన

ICICI Bank | బ్రాంచ్ కార్యాలయం: ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్, 4/10, మైత్రి టవర్, బొమ్మనహళ్లి హొసూర్ మెయిన్ రోడ్, బెంగళూరు-560068.

ఏదైతే, క్రింది సంతకందారులు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో సదరు నోటీసు స్వీకరణ తేదీ నుండి 60 రోజుల్లోగా నోటీసులో పేర్కొన్న మొత్తంను తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ దిగువ పేర్కొన్న రుణగ్రహీతలకు డిమాండ్ నోటీసులు జారీచేయబడినవి.

రుణగ్రహీత పొందిన బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందిన కారణంగా, ఇందుమూలంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ-పేర్కొన్న తేదీలలో సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువగల సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతనికి/ఆమెకు సంక్రమించిన అధికారాలతో క్రింది సంతకందారు దిగువ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకొన్నారు. ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను ఇందుమూలంగా హెచ్చరించడమేమనగా, సదరు ఆస్తితో లావాదేవీలు జరుపరాదని మరియు ఏదేని లావాదేవీలు జరుపదలచిన వారు ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్ వారి ఛార్జ్‌కు లోబడి ఉంటుందని బకాయిలను తిరిగి చెల్లించుటకులోబడి జరుపుకోవచ్చును.

క్ర. సం.	రుణగ్రహీత/సహ-రుణగ్రహీత పేరు /రుణ ఖాతా నెంబర్	ఆస్తి యొక్క వివరణ/ భౌతిక స్వాధీనతా తేది	డిమాండ్ నోటీసు తేది/ డిమాండ్ నోటీసులో పేర్కొన్న మొత్తం (రూ.)	బ్రాంచ్ పేరు
1.	ఎన్ నాగభూషణ/ ఎన్ వనిత LBBNG00004881373	షెడ్యూల్ 'ఏ' ఆస్తి:(పూర్తి ఆస్తి): ది శాంతినగర్ హెచ్‌బిఎస్‌సి లిమిటెడ్‌లో శ్రీనివాగిలు అమనికెరె గ్రామం, బేహూర్ హొబ్లి, బెంగళూరు సౌత్‌తాలుకా వద్దగల సర్వే నెం.11కుగాను 2400చ.అ.ల మొత్తం పూర్తి విస్తీర్ణంలో తూర్పు నుండి పడమర 60అ.లు మరియు ఉత్తరం నుండి దక్షిణం: 40అ.ల విస్తీర్ణపు బిడిఏ నెం.54కలిగిన ఆస్తి మొత్తం మరియు సరిహద్దులు: తూర్పు:ప్లాట్ నెం.41, పడమర: రోడ్డు, ఉత్తరం:ప్లాట్ నెం.55, దక్షిణం: ప్లాట్ నెం.53; షెడ్యూలు 'బి' ఆస్తి: (అపార్ట్‌మెంట్ దీని ద్వారా తెలియజేయడానికి అంగీకరించబడినది): సూపర్ బిల్టప్ ఏరియా యొక్క 2010చ.అ.ల విస్తీర్ణం మరియు షెడ్యూలు 'ఏ' ఆస్తిలో నిర్మిస్తున్న గ్రౌండ్ ఫ్లోర్‌లోని నెం.1గల నివాసిత అపార్ట్‌మెంట్ మొత్తం మరియు ఉమ్మడి ఏరియాలు అనగా దారి, లాబీలు, లిఫ్టులు, మెట్లు మరియు 1/4వ విడదీయలేని భాగంతోసహా స్టిల్ట్ ఫ్లోర్‌లోని 01 (ఒకటి) కవరుచేసిన కార్‌పార్కింగ్ స్పేస్‌తో ఉమ్మడి ఉపయోగపు ఇతర ఏరియాలలో విడదీయలేని భాగం, 600చ.అ.లకు వచ్చు షెడ్యూలు 'ఏ' ఆస్తిలో హక్కు టైటిల్, ఇంట్రెస్ట్ మరియు ఓనర్‌షిప్ మరియు అపార్ట్‌మెంట్ సరిహద్దులు: తూర్పు: సైట్ నెం.41, పడమర: రోడ్డు, ఉత్తరం: సైట్ నెం.55, దక్షిణం: సైట్ నెం.53; ఆర్‌సిసి రూఫింగ్ మరియు విట్రిఫైడ్ ఫ్లోరింగ్‌తో ఇటుకలు మరియు సిమెంట్‌తో నిర్మించిన గోడలు. ఇది వసతులు అనగా ఎలక్ట్రిసిటీ, వాటర్ మరియు శానిటరీ కనెక్షన్‌ను కల్పించబడినవి. మెయిన్ ఎంట్రాన్స్‌డోర్‌కు టేక్ వుడ్‌ను ఉపయోగించారు మరియు అల్యూమినియం ప్యానెల్స్ యొక్క డోర్స్ మరియు విండోస్ కొరకు హార్డ్ వుడ్ ఉపయోగించబడినది/ భౌతిక స్వాధీనతా తేది: 30-11-2023	05.11.2022 Rs. 1,46,88,773/-	బెంగళూరు

ఇందుమూలంగా పైన పేర్కొన్న రుణగ్రహీత(లు)/ హామీదారు(ల)కు మొత్తాలను తిరిగి చెల్లించవలసిందిగా 30 రోజుల ప్రకటన ఇవ్వబడుతుంది, లేనిచో సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 యొక్క రూల్ 8 మరియు 9 క్రింద నియమాల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 30 రోజులు ముగిసిన తరువాత సదరు తాకట్టుపెట్టిన ఆస్తులు విక్రయించబడును.

తేది: డిసెంబర్ 05, 2023
ప్రదేశం: హైదరాబాద్.

అధీకృత అధికారి
ఐసిఐసిఐ బ్యాంక్ లిమిటెడ్

ఆ ముగ్గురూ కీలకం!

ప్రభుత్వ ఏర్పాటులో జిల్లా నేతల ముఖ్య భూమిక

- సీఎం పదవిపై మల్లు భట్టి విక్రమార్క ఆసక్తి
- మంత్రి పదవి రేసులో పొంగులేటి, తుమ్మల!
- నివురుగప్పిన నిప్పులా కాంగ్రెస్ రాజకీయాలు



నవతెలంగాణ-
ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి


కాంగ్రెస్ రాజకీయాల్లో ఆ ముగ్గురు నేతలు కీలకంగా మారారు. ప్రభుత్వ ఏర్పాటులో తమదైన పాత్ర పోషించడంలో పోటీ పడుతున్నారు. మధిర నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికైన మల్లు భట్టివిక్రమార్క సీనియారిటీతో పాటు సీఎల్పీ నేతగా ఉన్న అనుభవం దృష్ట్యా తనకు ముఖ్యమంత్రి పదవి ఇవ్వాల్సిం దేనని పట్టుబడుతున్నారు. అయితే కాంగ్రెస్ అధిష్టానం ఆయనకు డిప్యూటీ సీఎం ఇచ్చే యోచనతో ఉన్నట్టు తెలుస్తోంది. ఈ చర్చలు ఓ కొలిక్కి వచ్చే దశలో నల్లగొండ జిల్లా నేతలు, భట్టి ఏకమై చక్రం తిప్పారు. దాంతో సీఎం నిర్ణయ వ్యవహారం హైద రాబాద్‌లో తేలకుండా బంతి ఢిల్లీ కోర్టుకు చేరింది.

సీఎం పీఠం కోసం పట్టు'భట్టి'న విక్రమార్క..

టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి కాకుండా తనకు సీఎం సీటు ఇవ్వాలని మల్లు భట్టి విక్రమార్క పట్టు బడుతుండగా.. మంత్రి పదవు లపై ఖమ్మం నియోజక వర్గం నుంచి ఎన్నికైన తుమ్మల నాగేశ్వరరావు, పాలేరు నుంచి ఎన్నికైన పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆసక్తి చూపుతున్నారు. వీరిద్దరూ రేవంత్‌రెడ్డితో సన్నిహితంగా మెలుగుతూ వస్తున్నారు. రేవంత్ ముఖ్యమంత్రి అయితే వీరిద్దరికీ మంత్రి పదవులు లభించే అవకాశం ఉందని కాంగ్రెస్ శ్రేణులు అంటున్నాయి. ఒకవేళ భట్టి సీఎం అయినా వీరికి మంత్రి పదవులు రావచ్చు. కానీ సీఎం ఎంపిక ఎపిసోడ్‌లో ఈ ఇద్దరు నేతలు మాత్రం రేవంత్ వైపే నిల్చున్నట్టు సమాచారం. హైదరాబాద్ ఎల్లా హోటల్ వేదికగా సోమవారం నిర్వహిం చిన కాంగ్రెస్ లెజిస్లేటివ్ కౌన్సిల్ మీటింగ్‌లో ముఖ్య మంత్రిగా రేవంత్‌రెడ్డి అభ్యర్థిత్వాన్ని తుమ్మల నాగేశ్వరరావు బలపరచడం గమనార్హం. కాగా, కాంగ్రెస్ లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో నల్లగొండ జిల్లాకు చెందిన సీనియర్ నేతలు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డితో కలిసి మల్లు భట్టి విక్రమార్క సీఎం, మంత్రి పదవుల కోసం ఒకతాటిపై నిలిచారు.

ఎవరిని విస్మరించినా.. మూల్యం తప్పదేమో..!

ఉమ్మడి జిల్లాలో కాంగ్రెస్‌ను నిలబెట్టడంలో పొంగులేటి, తుమ్మల తమదైన పాత్ర పోషించారు. పొంగులేటి 'జనగర్జన' సభతో కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్సాహం వచ్చింది. ఈ సభకు వచ్చిన జనాదరణను చూసి రాహుల్‌గాంధీ సైతం ఫిదా అయ్యారు. పార్టీలో నూతనోత్తేజం వస్తున్న దశలో తుమ్మల కూడా తోడవడంతో మరింతగా పుంజుకుంది. పొంగులేటి 'ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీఆర్ఎస్ అభ్యర్థులెవ్వరినీ అసెంబ్లీ గేటు తాకనీయనని' ప్రతినబూనారు. ఆ శపథానికి అనుగుణంగానే తొమ్మిది మందిని గెలిపించుకోవడంలో పొంగులేటి, తుమ్మల రాజకీయం నడిపి సక్సెస్ అయ్యారు. పొంగులేటి తనతో పాటు తన అను యాయులు ఇల్లెందు నుంచి కోరం కనకయ్య, పినపాక నుంచి పాయం వెంకటేశ్వర్లు, అశ్వా రావుపేట నుంచి జారె ఆదినారాయణలకు టిక్కెట్లు ఇప్పించుకుని భారీ మెజార్టీతో నెగ్గించుకున్నారు. ఖమ్మంలో తుమ్మలకు పూర్తి సహకారం అందించారు. పాలేరులో తుమ్మల, పొంగులేటికి కావాల్సిన సహకారం ఇచ్చారు. ఇద్దరూ కలిసి సత్తుపల్లి, వైరా, కొత్తగూడెం అభ్యర్థులనూ నెగ్గించుకున్నారు. తన వర్గీయుడిగా వైరా నుంచి రాందాస్‌నాయక్‌కు టిక్కెట్ ఇప్పించుకున్న భట్టి కన్నా పొంగులేటి, తుమ్మల ప్రాబల్యంతోనే ఈస్థానంలో కాంగ్రెస్ గెలిచిందనే వాదన ఉంది. ఇంకా పొంగులేటి తన వియ్యంకుని తండ్రి రామసహాయం సురేందర్‌రెడ్డి సహకారంతో మహబూబాబాద్, డోర్నకల్, పాలకుర్తి అభ్యర్థుల విజయానికి సైతం దోహదపడ్డారు. ఈ నేపథ్యంలో మంత్రి పదవుల విషయంలో ఈ ముగ్గరు నేతల్లో ఎవరిని నిర్లక్ష్యం చేసినా కాంగ్రెస్ తగిన మూల్యం చెల్లించుకునే పరిస్థితి వస్తుందని ఉమ్మడి జిల్లాలో జోరుగా చర్చ సాగుతోంది.



కాంగ్రెస్‌కు ఊపిరి ఉమ్మడి నల్లగొండ

- పూర్వ వైభవంతో శ్రేణుల్లో జోష్
- కొత్తగా ఐదుగురు అసెంబ్లీకి..

నవతెలంగాణ -మిర్యాలగూడ

అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీకి ఊపిరి పోసింది. ఆ పార్టీ అధికారంలోకి రావడానికి కీలక భూమిక పోషించింది. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 12 నియోజకవర్గాలు ఉండగా 11 స్థానాల్లో కాంగ్రెస్ గెలుపొంది విజయఢంకా మోగించింది. ఉమ్మడి జిల్లాలోనే అత్యధిక స్థానాలు గెలిచి చరిత్ర సృష్టించింది. ప్రభుత్వంలోనూ జిల్లా కీలకపాత్ర పోషించనుంది. ప్రధానంగా ఉమ్మడి ఖమ్మంతో పాటు నల్లగొండ జిల్లాలో అత్యధిక స్థానాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గెలుపొందడం వల్ల రాష్ట్రంలో అధికారం చేజిక్కించుకునేందుకు సులభతరమైందని రాజకీయ విశ్లేషకులు చర్చించుకుంటున్నారు.

ఉమ్మడి నల్లగొండ జిల్లా నుంచి కొత్తగా ఐదుగురు అసెంబ్లీలో అడుగు పెడుతున్నారు. మిర్యాలగూడ నుంచి గెలుపొందిన బత్తుల లక్ష్మారెడ్డి, నాగార్జునసాగర్ నుంచి కుందూరు జైవీర్ రెడ్డి, తుంగతుర్తి నుంచి మందుల సామెల్, భువనగిరి నుంచి కుంభం అనిల్ కుమార్‌రెడ్డి, ఆలేరులో బీర్ల ఐలయ్య మొదటిసారి ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. వీరు తొలిసారి అసెంబ్లీలో అడుగు పెట్టనున్నారు.

సీనియర్లకు ఉన్నత పదవులు

ఉమ్మడి జిల్లాలోని సీనియర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలకు ఈ ప్రభుత్వంలో ఉన్నత పదవులు లభించనున్నాయి. హుజూర్‌నగర్ ఎమ్మెల్యే ఉత్తమ్‌కుమార్ రెడ్డి, నల్లగొండ ఎమ్మెల్యే కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రభుత్వంలో కీలక రోల్ పోషించే అవకాశం ఉంది. అదేవిధంగా, సీనియర్ నాయకులు కుందూరు జానారెడ్డికి సైతం ఈ ప్రభుత్వంలో ఉన్నత పదవి లభించనుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

అదేవిధంగా చివరి వరకు టికెట్ కోసం ఆశించి భంగపడిన పటేల్ రమేష్ రెడ్డి, అద్దంకి దయాకర్, కుందూరు రఘువీరారెడ్డిలో ఒకరికి వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఎంపీ టికెట్ లభించనుంది. మిగిలిన వారికి కూడా మంచి పదవులు వస్తాయని ఆ పార్టీ శ్రేణులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

గీతంలో వినూత్న ప్రాజెక్టుల ఎగ్జిబిషన్

టీఈపీటెప్ కార్యక్రమంలో విద్యార్థులు



నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంకు చెందిన హైదరాబాద్‌లోని స్కూల్ ఆఫ్ టెక్నాలజీ బీటెక్ తొలి ఏడాది విద్యార్థులు వినూత్నమైన ప్రాజెక్టు లను ప్రదర్శించారు. సోమవారం నిర్వహించిన సాంకేతిక అన్వే షణ, ఉత్పత్తి ఇంజనీరింగ్ (టీఈపీటెప్) కార్యక్రమంలో బీటెక్ తొలి ఏడాది విద్యార్థుల్లోని సృజనాత్మకత, విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించడం, ప్రయోగాత్మక విధానాన్ని పెంపొందించడంపై ఈ కార్యక్రమం దృష్టి సారించింది. ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ (ఐవోటీ), ప్రోగ్రామింగ్, సిమ్యులేషన్, మెకానిజమ్స్, మ్యాచింగ్ కలయికను ఉపయోగించడం ద్వారా బహుళ క్రమశిక్షణా ప్రాజెక్టు ఆధారిత సామర్థ్యాలను ఇది ప్రోత్సహిస్తుంది. దీనికి అదనంగా, ప్రాజెక్టు మేనేజ్‌మెంట్, సంస్థాగత నైపుణ్యాలతో విద్యార్థులను సన్నద్ధం చేస్తుంది. విద్యార్థులు తమ అభ్యాసాలను ప్రదర్శించడానికి ఈ ప్రాజెక్టు ఎగ్జిబిషన్ ఒక వేదికగా ఉపయోగపడింది. ఈ సెమిస్టర్‌లో సుమారు 15 గ్రూపుల విద్యా ర్థులు పాల్గొని, సూక్ష్మంగా రూపొందించిన నమూనాలను ప్రదర్శించారు. త్రిపుర విద్యుత్ నియంత్రణ సంస్థ (టీఈఆర్సీ) చైర్మెన్ డి.రాధాకృష్ణ ఈ కార్యక్రమంలో పాల్గొని విద్యార్థులను ఉత్సాహపరిచారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి ప్రొఫెసర్ పి.శ్రీనివాస్, బీటెక్ తొలి ఏడాది ప్రోగ్రాం ఇన్‌చార్జి ప్రొఫెసర్ పి.త్రినాథరావు ఎగ్జిబిషన్‌ను పర్యవేక్షించారు. గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీఎస్ రావు ఎగ్జిబిషన్‌ను సందర్శించి, సృజనాత్మకతను ప్రదర్శించిన విద్యార్థులను హృదయపూర్వకంగా అభినందించారు. విద్యార్థులు తమ సాంకేతిక నైపుణ్యాన్ని ప్రదర్శించడానికి ఈ ప్రాజెక్టు ఎగ్జిబిషన్ అవకాశం కల్పించడమే కాకుండా ఆవిష్కరణ, ఆచరణాత్మక అభ్యాసాన్ని పెంపొందించడంలో గీతం నిబద్ధతకు నిదర్శనంగా నిలిచింది.

ఓయూలో ఉద్రిక్తత

వీసీ ఛాంబర్‌లోకి దూసుకెళ్లిన విద్యార్థులు

క్యాంపస్‌లో ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించాలని డిమాండ్

నవతెలంగాణ- ఓయూ

హైదరాబాద్ ఉస్మానియా విశ్వ విద్యాలయంలో సోమవారం ఉద్రిక్తత ఏర్పడింది. ప్రజాస్వామ్య వాతావరణాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థులు క్యాంపస్‌లో అడ్మినిస్ట్రేషన్ బిల్డింగ్ గేట్లను, బారికేడ్లను తొలగించారు. అనంతరం వీసీని కలవడానికి విద్యార్థులు వెళ్లగా సెక్యూరిటీ సిబ్బంది నిరాకరించారు. దాంతో సిబ్బందితో విద్యార్థులు వాగ్వాదానికి దిగి వీసీ ఛాంబర్‌లోకి దూసుకెళ్లారు. వీసీ తీసుకున్న విద్యార్థి వ్యతిరేక నిర్ణయాలు వెనక్కి తీసుకోవాలని, లేకపోతే ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.



ఈ సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధనలో ఉస్మానియా విశ్వవిద్యాలయం విద్యార్థులు క్రియాశీలక పాత్ర పోషించారని గుర్తు చేశారు. అయితే రాష్ట్రం ఆవిర్భవించిన తర్వాత యూనివర్సిటీలో సభలు, సమావేశాలు పెట్టుకునే వాతావరణాన్ని లేకుండా చేశారు. యూనివర్సిటీలో ప్రజాస్వామ్య వాతావరణాన్ని నెలకొల్పాలని డిమాండ్ చేశారు. పెంచిన అన్ని కోర్సుల ఫీజులను తగ్గించాలని, పీహెచ్‌డీ విషయంలో టైం పీరియడ్‌ను రద్దు చేయాలని, వర్సిటీలో బారికేడ్లను, ముళ్ల కంచెలను తొలగించాలని డిమాండ్ చేశారు. బిసెక్యూర్ ఏజెన్సీని రద్దుచేసి అనేక సంవత్సరాలుగా పనిచేస్తున్న స్థానికులైన తెలంగాణ కార్మికులకు ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. విద్యార్థుల అవసరాల దృష్ట్యా ఆర్టీసీ బస్సులను యూనివర్సిటీలోకి అనుమతి ఇవ్వాలని, విద్యార్థినులకు హాస్టల్స్‌లో భద్రత కల్పించాలని కోరారు. యూనివర్సిటీ నిధులను విద్యార్థుల మౌలిక సదుపాయాల కోసం వినియోగించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడి స్వేచ్ఛాయుత వాతావరణాన్ని నెలకొల్పాలని కోరారు. అనంతరం ఓయూ వీసీ ప్రొఫెసర్‌రవీందర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు కోటా శ్రీనివాస్, బాల లక్ష్మి, గ్యార నరేష్, నెల్లి సత్య, ఇరిగి లెనిన్, పెంచాల సతీష్, వలిగొండ నరసింహ, సమీర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు

కౌంటింగ్ వద్ద పోలీసుల విధులకు ఆటంకం



నవతెలంగాణ - భగత్‌నగర్

హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఎన్నికైన బీఆర్ఎస్ నేత పాడి కౌశిక్‌రెడ్డిపై కేసు నమోదైంది. ఆదివారం అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు వెలువడిన విషయం తెలిసిందే. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఎస్ఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కౌంటింగ్ కేంద్రం వద్ద పోలీసుల విధులకు ఆటంకం కలిగించినందుకు ఐపీసీ సెక్షన్ 506, 290, 353 కేసు నమోదు చేసినట్టు టూ టౌన్ పోలీసులు ప్రకటించారు.

కౌశిక్‌రెడ్డి తన అనుచరులతో కలిసి కౌంటింగ్ కేంద్రం వద్ద గుమికూడగా పోలీసులు వెళ్లిపోవాలని చెప్పారు. వినకుండా వాగ్వివాదానికి దిగి ఉద్రిక్త వాతావరణం క్రియేట్ చేశారని హెడ్ కానిస్టేబుల్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు పేర్కొన్నారు.

కూనంనేనికి నారాయణ, చాడ అభినందనలు

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా భారీ మెజారిటీతో గెలుపొందిన సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివ రావుకు ఆ పార్టీ జాతీయ కార్యదర్శి కె నారాయణ, కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డితో పాటు ప్రజాపక్షం సంపాదకులు కె శ్రీనివాస్‌రెడ్డి అభినందనలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని సీపీఐ రాష్ట్ర కార్యాలయం మఖ్దూం భవన్‌కు వచ్చిన కూనంనేనికి వారు స్వాగతం పలికారు. శాలువా, పుష్పగుచ్ఛాలిచ్చి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ సీపీఐ మిత్రపక్షమైన కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించి ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్నందుకు ఆ పార్టీ నేతలకు అభినందనలు తెలిపారు. నీళ్లు, నిధులు, నియామకాల కోసం పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ అవినీతి, కుటుంబ, నియంత పాలన, బీఆర్ఎస్ నాయకుల అరాచకాలు, దౌర్జన్యాలతో ప్రజలు విసిగిపోయి చిత్తుగా ఓడించి చిరునామా లేకుండా చేశారని విమర్శించారు. సీపీఐ, కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించిన రాష్ట్ర ప్రజలకు అయన కృతజ్ఞతలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో తెలంగాణ ప్రజానాట్య మండలి ప్రధాన కార్యదర్శి పల్లె నరసింహ, ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు కసిరెడ్డి మణికంఠ రెడ్డి, సీపీఐ కార్యాలయ కార్యదర్శి ఏ. గోవింద్ రావు, సిబ్బంది దశరథ్, శ్రీరాములు, రాజ్ కుమార్, సురేందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

సంపత్ రెడ్డి మరణం బాధాకరం ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

బీఆర్ఎస్ జనగామ జిల్లా అధ్యక్షులు, జిల్లా పరిషత్ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి గుండెపోటుతో హఠాన్మరణం చెందడం పట్ల ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు, ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం వ్యక్తం చేశారు..తెలంగాణ ఉద్యమంలో తొలినాళ్ల నుంచి తన వెంట నడిచిన యువ నేత సంపత్ మరణ వార్త తనను ఎంతో కలిచి వేసిందని అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఆయన తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. కష్ట కాలంలో ఉన్న వారికి పార్టీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. కాగా సంపత్ రెడ్డి కుటుంబాన్ని పరామర్శించేందుకు కేసీఆర్ మంగళవారం జనగామ వెళుతున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

బీసీ గురుకులంలో ఫుడ్ పాయిజన్

16 మంది విద్యార్థినులకు అస్వస్థత

- తల్లిదండ్రులు తెచ్చిన ఫుడ్ వల్లనే పాయిజన్ : ప్రిన్సిపాల్ అనిత
- మీడియా విజిట్‌తో వాస్తవ పరిస్థితులు వెలుగులోకి..



నవతెలంగాణ-చేవెళ్ల

మహాత్మా జ్యోతిరావు పూలే బీసీ వెల్ఫేర్ గురుకుల పాఠశాల, కళాశాలలో ఫుడ్ పాయిజన్ కావడంతో 16 మంది విద్యార్థినులు అస్వస్థతకు గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లా కొడంగల్ బీసీ గురుకులంలో జరిగింది. బాధితులు తెలిపిన వివరాల ప్రకారం.. వికారాబాద్ జిల్లా బొంరాస్‌పేట మండలానికి చెందిన బీసీ హాస్టల్‌ను కొడంగల్‌లో భవన సదుపాయం లేక చేవెళ్ల నియోజకవర్గం ఊరెళ్ల గ్రామం సాగర్ ఇంజనీరింగ్ కాలేజీలో నిర్వహిస్తున్నారు. ఇక్కడ మొత్తం 40 మంది విద్యార్థినులు ఉన్నారు. కాగా, ఆదివారం రాత్రి విద్యార్థినులు అన్నం తిని పడుకున్నారు. అయితే అర్ధరాత్రి 3గంటల సమయంలో కడుపు నొప్పి రావడంతో వెంటనే సిబ్బందికి చెప్పారు. సోమవారం ఉదయం 16 మంది విద్యార్థినులను చేవెళ్ల ఆస్పత్రికి తరలించి చికిత్స అందించారు. మరో పది విద్యార్థినులకు గురుకులంలోనే చికిత్స అందించారు. బీసీ గురుకుల పాఠశాలలో విద్యార్థినులు అస్వస్థతకు గురయ్యారన్న విషయం తెలుసుకున్న డిప్యూటీ డీఎంఅండ్‌హెచ్‌ఓ దామోదర్‌రెడ్డి హుటాహుటిన ఆస్పత్రికి చేరుకున్నారు. విద్యార్థుల పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకునానరు. విద్యార్థినులకు ఫుడ్ పాయిజన్ అయిందని స్కూల్ సిబ్బంది వెంటనే స్పందించడం వల్ల వారి ఆరోగ్యానికి ఎలాంటి హాని లేదని తెలిపారు. ఒక్కరు మినహా అందరి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందన్నారు.

హాస్టల్‌లో ఎలాంటి ఫుడ్ పాయిజన్ జరగలేదని, తల్లిదండ్రులు తెచ్చిన ఆహారం నుంచే ఇన్‌ఫెక్షన్ అయిందని ప్రిన్సిపాల్ అనిత అన్నారు. రెండు కాలేజీలకు కలిపి 1200 మంది విద్యార్థులు ఉన్నారని, ఇక్కడ ఎప్పుడూ ఫుడ్ పాయిజన్ కాలేదని, మంచి ఆహారం అందిస్తున్నామని తెలిపారు. కాగా, ప్రిన్సిపాల్ ఫుడ్ పాయిజన్ జరిగిందని ఒప్పుకోకపోగా పేరెంట్స్ తెచ్చిన బిర్యానీ, నూడిల్స్ తినడంతో జరిగిందని వారిపై నెట్టడంతో పరిస్థితి గందరగోళంగా మారింది. ఇంటర్ చదువుతున్న విద్యార్థి పేరెంట్ బయటి ఫుడ్ ఏదైనా తెస్తే 40 మంది విద్యార్థినులు అస్వస్థతకు ఎందుకు గురవుతారని ప్రశ్నిస్తున్నారు. ఇదే విషయంపై హాస్టల్ వార్డెన్ సల్మా బేగంను వివరణ కోరగా.. ఈ ఘటనకు వాతావరణంలోని మార్పులే కారమణమని చెప్పారు. మీడియా ద్వారా విషయం తెలుసుకున్న రంగారెడ్డి జిల్లా ఫుడ్ కంట్రోలర్ ఉదయ్ కిరణ్ హాస్టల్‌ను సందర్శించారు. ఘటనపై విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

మీడియా విజిట్‌తో వాస్తవ పరిస్థితులు

మీడియా ప్రతినిధులు హాస్టల్‌ను సందర్శించగా.. కిచెన్‌లో శుభ్రత లేక గదిలో అక్కడక్కడ నల్లగా పాకురు పేరుకుపోయిన దృశ్యాలు కనిపించాయి. సోమవారం విద్యార్థినులకు మధ్యాహ్న భోజనం వండు తుండగా బగువనిలోని బియ్యంలో ఉన్న లక్క పురుగులు "పాలలో మీగడ (మలై)మాదిరిగా" ఎసురులో తేలడం కనిపించింది. ఈ విషయాన్ని మాజీ డిప్యూటీ సీఎం దామోదర్‌రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్ అనితను ప్రశ్నించగా.. వారి దగ్గర ఎలాంటి సమాధానం లేదు. ఆ అన్నాన్ని పారబోసి కొత్త అన్నం వండాలని డీఎంహెచ్ఓ చెప్పగా అప్పటికే అన్నం రెడీ అయిపోయిందని తెలపడం గమనార్హం.

ఒంటె మాంసాన్ని విక్రయించేందుకు ప్లాన్

- ముగ్గురు నిందితుల అరెస్ట్
- గతంలో మూడు ఒంటెలను చంపిన నిందితులు
- కిలో రూ.400కు చొప్పున మాంసం విక్రయం



నవతెలంగాణ- సిటీబ్యూరో

ఒంటె మాంసాన్ని విక్రయించేందుకు సిద్ధమైన ముగ్గురిని నార్త్‌జోన్ టాస్క్‌ఫోర్సు పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 4 ఒంటెలు, కత్తులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం టాస్క్‌ఫోర్సు డీసీపీ నితికా పంత్ వివరాలు వెల్లడించారు.

హైదరాబాద్ టోలీచౌకీకి చెందిన మహ్మద్ ఇస్మాయిల్, మహ్మద్ సల్మాన్, సిరాజ్ ఖాన్ స్నేహితులు. హకీంపేట్ కుంటలో మహ్మద్ ఇస్మాయిల్‌కు 'బెస్ట్ బీఫ్ షాప్' దుకాణం ఉంది. సులువుగా డబ్బులు సంపాదించాలని నిర్ణయించుకున్న ముగ్గురు స్నేహితులు మూడు నెలల కిందట ఇండోర్‌కు చెందిన ఒంటెలను విక్రయించే శ్యామ్‌ను కలిశారు. అతని వద్ద 7 ఒంటెలను కొనుగోలు చేసి టోలీచౌకీలోని బీఫ్ షాప్‌కు తీసుకొచ్చారు. మూడు ఒంటెలను చంపిన నిందితులు వాటి మాంసాన్ని రూ.400కు కిలో చొప్పున విక్రయించారు.

మిగతా ఒంటెలను సైతం చంపి విక్రయించేందుకు ప్రయత్నించారు. సమాచారం అందుకున్న టాస్క్‌ఫోర్సు పోలీసులు అక్కడికెళ్లి ముగ్గురిని అరెస్టు చేశారు. తదుపరి విచారణ కోసం ఫిలింనగర్ ఎస్‌హెచ్‌వోకు అప్పగించినట్టు డీసీపీ తెలిపారు. ఈ సమావేశంలో ఇన్‌స్పెక్టర్ ఎల్.భాస్కర్‌రెడ్డి, కె.శ్రీకాంత్ తదితరులున్నారు.

ప్రేమజంట ఆత్మహత్య



నవతెలంగాణ-దోమ

వికారాబాద్ జిల్లా దుద్యాల్ మండల పరిధిలోని లగచర్ల గ్రామంలో ప్రేమజంట ఆత్మహత్య చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లగచర్ల గ్రామానికి చెందిన ఎండీ మస్కాన్ (21) దినసరి కూలీ. అదే గ్రామానికి చెందిన ఓ మైనర్ (13).. వీరిద్దరూ కొంతకాలంగా ప్రేమించుకుంటున్నారు. ఈ విషయం కుటుంబ సభ్యులకు తెలియడంతో వారి ఇండ్లలో ఇద్దరిని మందలించారు. దాంతో మనస్తాపానికి గురైన వారు సోమవారం తెల్లవారుజామున 3 గంటలకు గ్రామశివారులోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నారు. ఆత్మహత్య చేసుకున్న విషయం గ్రామస్తులు పోలీసులకు తెలియజేయడంతో ఎస్ఐ శంకర్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకొని, మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కొడంగల్ ప్రభుతాస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ శంకర్ తెలిపారు.

ప్రయివేటు ట్రావెల్స్ బస్సు దగ్ధం

- వ్యక్తి సజీవదహనం
- అద్దంకి నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ఘటన



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

నల్లగొండ జిల్లా పానగల్ సమీపంలోని అద్దంకి నార్కట్‌పల్లి జాతీయ రహదారిపై ప్రయివేటు ట్రావెల్ బస్సులో మంటలు చెలరేగి కాలిపోయింది. అందులో ఒకరు సజీవ దహనమయ్యారు. ఈ ఘటన సోమవారం తెల్లవారుజామున 2గంటల సమయంలో జరిగింది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీకృష్ణ ట్రావెల్స్‌కు చెందిన బస్సు హైదరాబాదు నుంచి నెల్లూరు జిల్లా చీరాల వెళ్తుంది. నల్లగొండలోని మర్రిగూడ సమీపంలోకి రాగానే బస్సులోని ఏసీలో షాక్ సర్క్యూట్ జరిగి మంటలు చెలరేగి బస్సు పూర్తిగా దగ్ధమైంది. ఈ ప్రమాదంలో ఓ ప్రయాణికుడు సజీవ దహనమయ్యాడు. ఎముకలు మాత్రమే లభ్యమయ్యాయి. బస్సులో మొత్తం 38 మంది ప్రయాణికులు, డ్రైవర్, మరో సహాయకుడు ఉన్నారు.

డ్రైవర్ అప్రమత్తతతో తప్పిన పెను ప్రమాదం..

షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు రావడాన్ని గమనించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును ఆపేసి వెంటనే ప్రయాణికులను దింపారు. దాంతో ఒక్కరు మినహా మిగతా 37 మంది ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు.

బస్సు వెనుకాల ఉన్న ప్రయాణికుల లగేజీ కూడా పూర్తిగా కాలిపోయింది. ప్రయాణికుల బట్టలు, ఇతర వస్తువులతో పాటు త్వరలో అమెరికాకు వెళ్లాల్సిన ఓ యువకుని పాస్‌పోర్ట్ కూడా అందులో ఉంది. ఈ మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్టు నల్లగొండ రూరల్ ఎస్ఐ కంచర్ల భాస్కర్ రెడ్డి తెలిపారు.

గుండె పోటుతో జనగామ జెడ్పీ చైర్మెన్ మృతి



(ఫైల్)

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

జనగామ జిల్లా జెడ్పీ చైర్మెన్ పాగాల సంపత్ రెడ్డి(55) గుండె పోటుతో మరణించారు. హన్మకొండలోని తన నివాసంలో సాయంత్రం గుండెపోటుకు గురవ్వగా.. కుటుంబ సభ్యులు దగ్గరలో ఉన్న రోహిణి హాస్పిటల్‌కు చికిత్స నిమిత్తం తరలించారు. చికిత్స పొందుతూ పరిస్థితి విషమించి తుది శ్వాస విడిచారు. సంపత్‌రెడ్డి స్వగ్రామం.. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని చిల్పూర్ మండలం రాజవరం గ్రామం.

సంపాదకీయం

విజయం చారిత్రకమే, కానీ...!

"నీ చేతను, నా చేతను, వరమడిగిన
కుంతి చేత, వాసవు చేతన్
ధర చేత, భార్గవు చేత
నరయంగా కర్ణుడీల్గె నార్గురి చేతన్"

కర్ణుడి చావుకు కారణమైన ఆర్గురి గురించీ మహా భారతంలో వివరించిన ప్రసిద్ధ పద్యం చాలామంది నోళ్ళలో నానుతూంటుంది. కేసీఆర్ తన ఓటమికి కారణాలు వెతుక్కుంటూ వానప్రస్థం లాంటి తన ఫామ్‌హౌస్‌లో వేగుల్ని తిట్టుకుంటున్నాడో, జ్యోతిష్యుల్నే శాపనార్థాలు పెట్టుకుంటున్నాడో తెలియదు. తెలంగాణ సాధించిన పార్టీగా ఈ నాలుగు కోట్ల మందినీ పాలించే హక్కు తనకు జన్మత: సంక్రమించిన వరంగా భావించిన బీఆర్ఎస్ పాలకులకు సామాన్య జనం, ముఖ్యంగా నిరుద్యోగుల నుండి చిరుద్యోగుల వరకు కర్రుకాల్చి వాత పెట్టారు. నాడు సకల జనుల ఉద్యమానికి జీవం పోసింది నిలిచిన బొగ్గు ఉత్పత్తి, ఆగిన ప్రగతి చక్రాలు (ఆర్టీసీ బస్సులు) రాష్ట్ర ప్రభుత్వోద్యోగులు.. నేడు కోల్‌బెల్ట్‌లో పదకొండుకు పది స్థానాల్లో గులాబీ జెండా బోసిపోగా, దాదాపు అన్ని నియోజకవర్గాల్లో ప్రభుత్వోద్యోగులు, టీచర్లు గులాబీ శ్రేణులకు దిమ్మతిరిగేలా చేశారు. పోస్టల్ బ్యాలెట్లే ఇందుకు తార్కాణం. ఆర్టీసీ ఉద్యోగులు తమ గాయాలను తడుముకుంటూ గులాబీ తోటను ధ్వంసం చేశారు. 36 కి 24 క్లస్టర్‌లలో బీడీ కార్మికులు కసిగా బీఆర్ఎస్‌ను ఓడించారు.

ఎవరికీ అందనంత 'ఎత్తు'లో అధినాయకుడు, అయిన కాడికి జరుపుకునే ప్రమథగణాలు, ఆయన కాలు బయటపెడ్తే గొడుగుపట్టే అధికారగణాలు, చిన్న దొరకు పర్సంటేజీలు సమర్పించుకునే యాప్‌ల ఓనర్లు - పదేళ్ల మోసి.. ఎత్తి కుదేశారు. ప్రభుత్వంపై వచ్చిన వ్యతిరేకతను కాంగ్రెస్ అందిపుచ్చుకుంది. 'ఆపరేషన్' సక్సెస్ చేసింది. ముఠాలు, అంతర్గత కుమ్ములాటలను అధిష్టానం అదుపు చేయగలిగింది. ఫలితంగా కొత్త సర్కారు కొలువు దీరనుంది. రాబోయే నూతన ప్రభుత్వానికి, ముఖ్యమంత్రికి, మంత్రిమండలికి 'నవతెలంగాణ' స్వాగతం చెబుతూ శుభాకాంక్షలు పలుకుతున్నది.

> కోటి మంది షెడ్యూల్డ్ కార్మికుల వేతనాలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పెంచినవే! గత పదేండ్లలో బీఆర్ఎస్ పెంచలేదు. పాత పెన్షన్ స్కీం వస్తుందని ఎన్నో 'పండుటాకులు' ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ సర్కార్ వీటన్నింటినీ (బీఆర్ఎస్ విధానాలను) రివర్స్ చేస్తుందనే గంపెడాశతో ఈ ప్రజలున్నారు. ఆరు వాగ్దానాలు భారీగా చేశారు. అమలు ఆలస్యం జరిగితే చొక్కాలు పైకి మడిచి, కొంగు నడుముకి చుట్టి ఉద్యమ బాట పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొత్తగా కొలువు తీరబోయే కాంగ్రెస్ సర్కార్‌దే

ఇవన్నీ ఒకెత్తయితే రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్‌లను బీజేపీ చేజిక్కించుకోవడం భారత ప్రజాస్వామ్యానికి పెద్ద ప్రమాద హెచ్చరికలు. తెలంగాణలో కూడా బీజేపీ బలం మూడు నుండి ఎనిమిదికి పెరగడం మన



ముంగిటకొచ్చిన పెను ప్రమాదమే. హిందీ బెల్ట్‌లో కొనసాగుతున్న హవా 2024లో హాట్రిక్ విజయానికి దారులు పరుస్తుందని బీజేపీ శ్రేణులు రెట్టింపు విశ్వాసంతో ఉన్నాయి.

ఇదంతా రామాయణమూ కాదు, అది పిడకల వేటా కాదు. ఇదే అసలు వేట. ఇదే అసలు కథ. ఒక పక్క ఫలితాలు చూసుకుంటూ జనం తమ బతుకులేమవుతాయో అని ఆందోళనగా వుంటే ఎకనామిక్ టైమ్స్ పత్రికలో మోర్గాన్ స్టాన్లీ (పెద్ద అమెరికన్ బహుళజాతి బ్యాంకు) ఈ ఎన్నికల ఫలితాలు 2024 లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై ప్రభావం కలిగి ఉంటాయి. బీజేపీ విజయంతో మన బాంబే స్టాక్ ఎక్స్ఛేంజి (సెన్సెక్స్) 10శాతం పెరుగుతుంది. కలగూర గంప ఇండియా కూటమి గెలిస్తే 40శాతం పడిపోతుందని పేర్కొంది. ఎందుకంటే బీజేపీ గెలుపు సుస్థిరమైన పాలనందిస్తుందట! బీజేపీ కోసం దేశ, విదేశ పెట్టుబడి దారులు తపిస్తున్న తీరుకు నిదర్శనమది. అంటే కాంగ్రెస్ పెట్టుబడిదారులకు వ్యతిరేకంగా నిలబడే పార్టీ అని ఎంత మాత్రమూ కాదు. పార్లమెంటులో ఈ పార్టీల సుస్థిర పాలనంటే అర్థం కష్టజీవులపైనా, వారి ఉద్యమాలపైనా దాడి. అది రాష్ట్ర ప్రభుత్వాలైనా, కేంద్ర సర్కారైనా తమపై జరిగే దాడులు దౌర్జన్యాలను ఎల్లవేళలా సహిస్తూ కూచోరనేది మన కళ్లెదుటున్న సత్యం.

కేసీఆర్ సర్కార్ అలివిగాని అప్పుల కుప్ప కాంగ్రెస్‌కు ఒప్పగించి పోయింది. సాలీనా సుమారు రూ.20 వేల కోట్ల వడ్డీ లతో సహా 3 లక్షల కోట్ల అప్పు కాంగ్రెస్ సర్కార్‌కు ఒక సవాలు. ఫీజు రీయింబర్స్‌మెంట్‌లు, స్కాలర్‌షిప్పుల బకాయి సుమారు 35 వేల కోట్లుంది. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించలేక కొందరు సర్పంచులు ఆత్మహత్యలకు పాల్పడ్డారు. కీలకమైన అంశం- ఆషాలు, అంగన్‌వాడీల వంటి స్కీం వర్కర్లకు వేతనాల బకాయిలు నిరంతరం పేరుకుపోతున్నాయి. కోటి మంది షెడ్యూల్డ్ కార్మికుల వేతనాలు నాటి కాంగ్రెస్ ప్రభుత్వం పెంచినవే! గత పదేండ్లలో బీఆర్ఎస్ పెంచలేదు. పాత పెన్షన్ స్కీం వస్తుందని ఎన్నో 'పండుటాకులు' ఎదురుచూస్తున్నాయి. కాంగ్రెస్ సర్కార్ వీటన్నింటినీ (బీఆర్ఎస్ విధానాలను) రివర్స్ చేస్తుందనే గంపెడాశతో ఈ ప్రజలున్నారు.

ఆరు వాగ్దానాలు భారీగా చేశారు. అమలు ఆలస్యం జరిగితే చొక్కాలు పైకి మడిచి, కొంగు నడుముకి చుట్టి ఉద్యమబాట పట్టకుండా చూసుకోవాల్సిన బాధ్యత కొత్తగా కొలువు తీరబోయే కాంగ్రెస్ సర్కార్‌దే! అయినా లౌకిక శక్తులను ఐక్యంగా ముందుకు తీసుకెళ్లడంలో కాంగ్రెస్ పాత్ర ఎడల అనేక ప్రాంతీయ పార్టీలు, సీపీఐ(ఎం) వంటి జాతీయ పార్టీలు తీవ్ర అసంతృప్తిని వెల్లడించాయి. 'లౌకిక శక్తులు రెట్టింపు కృషి చేయాలని సీతారాం ఏచూరి చెప్పిన మాటలను దృష్టిలో ఉంచుకుని ప్రజల సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ కృషి చేస్తుందని ఆశిద్దాం.



మార్పు

మార్పైతే గెలిచింది...
కొనసాగాలి ఓటరు
చైతన్యం ఇంకాస్త...

ఇది ఓటరు విజయం...
ప్రజల ప్రత్యామ్నాయం...

ఆధిపత్యానికి...
అహంకారానికి..
చరమగీతం..
ఇది నిఖార్సైన
తెలంగాణ ప్రజానీకం...

లక్షల లైబ్రరీల నిశ్శబ్దమంతా..
పెనుతుఫాను సృష్టించేందుకే...

కరెంటు కోతలే కష్టమైతే
కటిక చీకట్లు.. కొత్త కాదు..

ఇది పోరాటాల తెలంగాణ...
ఇది ఉద్యమాల తెలంగాణ...
నమ్మితే ప్రాణాలర్పిస్తరూ...
వమ్ము జేస్తే తెగనరుకుతరు...

గొర్రెలింకా...
కటికోన్ని నమ్ముతాయనేది
సందేహమే...
దోచుకునేటోన్ని...
బొంద పెడ్తరు
దాచుకునేటోన్ని
దంచికొడ్తరు..

పాలకుడు పగోడైతే...
పక్కోడు పాలకుడైతడు...

ఏదైనా సరే..
ఎదురులేదని...
విర్రవీగుతె...
ఒక్కసారి తిరగపడితే..
కనుమరుగె...

పార్టీ ఏదైనా...
విజయం ఇంకెవరిదైన...
అట్టడుగు వర్గానికీ
ఫలితం అందలేదో...
మళ్ళా...
మీ కథ ఖతం ఖాయమే..!

- సురేష్ నూనేటి
9676457297

సామ్రాజ్యవాదం- పశ్చిమ దేశాల ఉదారవాదం



ప్రభాత్ పట్నాయక్

గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న జాతి నిర్మూలనకు పశ్చిమ దేశాల ఉదారవాద ప్రభుత్వాలు తోడుదొంగల మాదిరిగా మద్దతునిస్తున్నాయి. దీనికి స్పందిస్తూ ఒక మిత్రుడు "ఇక పశ్చిమ దేశాల ఉదారవాదం ముగిసిపోయిన వ్యవహారమే" అన్నారు. ఇంతకన్నా పొరపాటు అవగాహన ఇంకొకటి ఉండదు. ఇంతవరకూ ఆ ఉదారవాదశక్తులు సామ్రాజ్యవాదుల దురాగతాలను వ్యతిరేకిస్తున్నట్టు, ఇప్పుడు ఆ వైఖరిని మార్చుకుని మద్దతునిస్తున్నట్టు అతను అర్థం చేసుకున్నట్టుంది. నిజానికి పశ్చిమదేశాల ఉదారవాద శక్తులు ఇటువంటి మానవ హననాలకు పూనుకున్న ప్రతీ సందర్భంలోనూ సామ్రాజ్యవాదానికి తోడుదొంగల మాదిరిగానే వ్యవహరించాయి. అందుచేత ఇప్పుడు గాజాలో ఇజ్రాయిల్ సాగిస్తున్న దారుణ మారణకాండకు మద్దతునివ్వడం ఆ శక్తుల స్వభావానికి అనుగుణంగానే, కొనసాగింపుగానే ఉంది తప్ప వాళ్ళ వైఖరిలో ఏదో మార్పు వచ్చినట్టు అనుకోరాదు. ఒక విషయం వాస్తవం. ఈ మారు ఇజ్రాయిల్‌కు ఇస్తున్న మద్దతు మరీ బాహాటంగా ఉంది. బయటకు ఒక మాట, ఆచరణలో ఇంకొ కటి అన్నట్టు లేదు. అంతే తప్ప ఆ ఉదారవాదశక్తుల వైఖరి ఎప్పు డూ సామ్రాజ్యవాదానికి అనుకూలంగానే కొనసాగుతోంది.

ఈ వైఖరిలో అక్కడక్కడా కొన్ని సందర్భాలలో కొందరు కాస్త భిన్నంగా వ్యవహరించారు. బ్రిటిష్ సామ్రాజ్యవాదుల వలస పాలన కింద భారతదేశం ఎంత పేద దేశంగా దిగజారిందో వివరిస్తూ విలియం డిగ్బీ అన్న ఉదారవాద రచయిత చాలా ఎక్కువగా రాశాడు. కాని అటువంటి సందర్భాలు బహు కొద్ది మాత్రమే. అసలు ఉదారవాదపు సిద్ధాంత పునాదే సామ్రాజ్య వాదాన్ని సమర్థించడం మీద రూపొందింది. ఒక్క కీన్షియన్ విధానం అమలు జరిగిన బహు కొద్దికాలం మినహాయిస్తే ఉదారవాదం ఎప్పుడూ పెట్టుబడిదారీ విధానాన్ని స్వయం శక్తితో నిర్మితమైనదిగాను, దానిపైనే ఆధారపడి కొనసాగేది గాను, సమర్థవంతమైనది గాను, దయాపూరితమైనదిగాను పరిగణిస్తూ వచ్చింది. మరి అటువంటప్పుడు సామ్రాజ్యవాదం ఏ విధంగా వచ్చింది అన్న ప్రశ్నకు అదొక యాదృచ్ఛికంగా జరిగిన పరిణామంగా ఉదారవాదం వివరిస్తుంది. లేదా, బాగా వెనకబడిన దేశాల ప్రజలను సంస్కరించడానికి, ఉద్ధరించడానికి సామ్రాజ్యవాదం అక్కడ ప్రవేశించింది అని చెప్తుంది. అనుకోని ఘటనల వలన మూడవ ప్రపంచ దేశాలలోకి ప్రవేశించినా, అక్కడి పరిస్థితులను చూసి ఆ ప్రజలను సంస్కరించడానికి సామ్రాజ్యవాదం ప్రయత్నించింది అని అంటుంది.

మరి సామ్రాజ్యవాదులు మూడవ ప్రపంచ దేశాల సంపదను కొల్లగొట్టడం, లేదా, అక్కడ ఉండే స్థానిక జాతులను నిర్మూలించడం వంటి చర్యలను ఆయా వ్యక్తులు అతిగా వ్యవహరించి సాగించిన దురాగతాలుగా చెప్తుంది ఉదారవాదం. బెంగాల్‌లో వారెన్ హేస్టింగ్స్ సాగించిన అత్యాచారాలపై విచారణ సందర్భంలో అతడికి వ్యతిరేకంగా వాదించిన ఎడ్మండ్ బర్క్ ఆ విధంగానే భావించాడు. ఈ అత్యాచారాలకు కారణం ఆ వ్యక్తులు తమ రోజువారీ పనిలో కొట్టుకుపోయి ప్రజల్ని సంస్కారవంతులుగా తీర్చిదిద్దాలనే అసలు లక్ష్యాన్ని మరిచిపోవడమేనంటుంది ఉదారవాదం. పెట్టుబడిదారీ విధానం దయాపూరితం అయినప్పుడు దాని కొనసాగింపుగా వచ్చిన సామ్రాజ్యవాదం మాత్రం దయాపూరితం కాకుండా ఎలా ఉంటుంది? ఇదే ఉదారవాదుల వైఖరి.

ఈస్ట్ ఇండియా కంపెనీ మన దేశంలో సాగించిన దుర్మార్గాలను తీవ్రంగా విమర్శించిన ఆడమ్ స్మిత్‌ది కూడా ఇదే వైఖరి. ప్లాసీ యుద్ధం అనంతరం ఈస్ట్ ఇండియా కంపెనీ పాలనలో బెంగాల్‌లో ఏం జరిగిందో దానిని విమర్శిస్తూ అమెరికాలో బ్రిటిష్ ప్రభుత్వమే నేరుగా పాలించిన చోట ఆ పాలన ఇండియాలో జరిగినదానికి భిన్నంగా ఎంత గొప్పగా ఉందో ఆయన వివరించాడు. అమెరికాలో స్థానిక రెడ్ ఇండియన్ జాతులు మొత్తంగా బ్రిటిష్ సైన్యం చేతుల్లో అంతం అయారన్న వాస్తవాన్ని ఆడమ్ స్మిత్ పూర్తిగా విస్మరించాడు. దానికి బదులు యూరప్ నుండి అమెరికాకు వలసలు పోయిన ప్రజానీకానికి అక్కడ ఎటువంటి అవకాశాలు లభించాయో దానిని మాత్రమే అతడు చూశాడు. అందుకు భిన్నంగా ఇండియాలో స్థానిక ప్రజానీకం దోపిడీకి గురైన వైనాన్ని ఆయన చూశాడు. ఈ తేడాకు కారణం అమెరికాలో నేరుగా బ్రిటిష్ చక్రవర్తి పాలన ఉండడం, ఇండియాలో ఈస్ట్ ఇండియా కంపెనీ పాలన ఉండడమేనని భావించాడు. ఇండియాలో కూడా బ్రిటిష్ చక్రవర్తి పాలన ఉంటే ఇక్కడ ప్రజానీకం కూడా బాగుపడగలరని వాదించాడు. కాని 1857 అనంతరం బ్రిటిష్ రాణి ప్రత్యక్ష పాలనలోకే ఇండియా వచ్చింది. ఆ తర్వాత దోపిడీ మరింత పెరిగింది.

సామ్రాజ్యవాదం వలసలను తన పెత్తనం కిందకు తెచ్చుకోవడం వెనుక లక్ష్యం ఆ వలసదేశాల ప్రజలను సంస్కారవంతులుగా తీర్చిదిద్దడమే అని చాలా స్పష్టంగా జేమ్స్ మిల్ తన "బ్రిటిష్ ఇండియా చరిత్ర" గ్రంథంలో రాశాడు. అంటే ఉదారవాదం సామ్రాజ్యవాదాన్ని ఒక దోపిడీదారుగా ఎప్పుడూ పరిగణించలేదు అని అర్థం ఔతోంది. యూరప్ ఖండానికి వెలుపల ఉన్న ప్రజానీకాన్ని 'ఆధునీకరించడం', 'సంస్కరించడం' సామ్రాజ్యవాదుల లక్ష్యం అని ఉదారవాదం భావించింది. కోట్లాదిమంది ప్రజానీకం మన దేశంలో కరువులబారిన పడి మరణించారు. 1943 బెంగాల్ కరువు ఇందుకొక మచ్చుతునక. ఆ చావులకు వేరే ఇతర కారణాలేవీ లేవు. దానికి కారణం వలస పాలకులు అనుసరించిన విధానమే. కాని ఇది ఉదారవాదులకి కనపడలేదు.



రెండవ ప్రపంచ యుద్ధంలో తూర్పువైపు యుద్ధరంగంలోకి భారత దేశాన్ని కూడా దింపింది బ్రిటిష్ ప్రభుత్వం. ఈ విషయంలో భారతదేశంలోని ఎవరినీ సంప్రదించనేలేదు. ఆ యుద్ధ ఖర్చుల కోసం ఇక్కడ భారీ లోటుబడ్జెట్‌ను అమలు చేసింది. ఆ సందర్భంలో మార్కెట్‌లో పెరిగే డిమాండ్‌కు తగ్గట్టు సరుకుల సరఫరాను పెంచాలనే విషయాన్ని పూర్తిగా విస్మరించింది. కనీసం ప్రజలందరికీ రేషనింగ్ ద్వారా ఆహార ధాన్యా లను అందించే పని కూడా చేయలేదు. దాని ఫలితంగా చాలా తీవ్ర స్థాయిలో ద్రవ్యోల్బణం పెరిగింది. తిండిగింజలతో సహా అన్ని నిత్యావ సరాల ధరలూ తారా స్థాయికి చేరాయి. అదే సమయంలో కార్మికవర్గం ఆదాయాలు పెరుగుదల లేకుండా స్థిరంగా ఉండిపోయాయి. అందువలన వినిమయం బాగా పడిపోయింది. 30 లక్షల మంది ఆ సమయంలో తిండి లేక చనిపోయారు. యుద్ధంలో చనిపోయిన వారిలాగే వీళ్ళ చావులకు కూడా యుద్ధమే కారణం. మొత్తం రెండో ప్రపంచ యుద్ధంలో బ్రిటన్ వైపు నుండి సంభవించిన యుద్ధ మర ణాల కన్నా ఇక్కడ బ్రిటన్ కారణంగా యుద్ధంలోకి లాగబడ్డ భారత దేశంలో సంభవించిన మరణాలు ఆరు రెట్లు! కాని ఆ మరణాలకి యుద్ధమే కారణం అని ఎక్కడా చెప్పరు. ఇక్కడ ఏర్పడిన కరువు గురించి బ్రిటన్‌లో ఎవరూ పట్టించుకోనేలేదు. బహుశా కావాలనే దానిని కప్పిపుచ్చేందుకు ప్రయత్నించి వుండొచ్చు కూడా.

> ఉదారవాదం, సోషల్ డెమోక్రసీ మళ్ళీ కొత్తగా జట్టు కట్టి మితవాద శక్తుల్ని బలపరడంతో అవి సామాన్య ప్రజానీకానికి దూరం అయిపోయాయి. అందుచేత ఫాసిస్టు శక్తులు మళ్ళీ పై చేయి సాధించడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. ఇప్పుడు పశ్చిమ యూరప్‌లో ఫాసిస్టు శక్తులు తమ ప్రభుత్వాలు ఉక్రెయిన్ యుద్ధాన్ని బలపరచడం తప్పు అని, రష్యాపై ఆంక్షలను తొలగించాలని ఆందోళనలు చేస్తూ సామాన్య ప్రజల సానుభూతి సంపాదించుకుంటున్నాయి. ఐతే ఆ ఫాసిస్టు శక్తులు గనుక అధికారంలోకి వస్తే అక్కడ మాత్రం సామ్రాజ్యవాదపు దూకుడును బలపరచడానికి వెనుకాడడం లేదు. ఇటలీలో ఇటీవల గెలిచిన ఫాసిస్టు మెలని ప్రభుత్వం ఇందుకొక ఉదాహరణ.

ఉదారవాదం ఎప్పుడూ సామ్రాజ్యవాదానికి తోడుగానే వ్యవహరించింది. సామ్రాజ్యవాదం లక్ష్యం 'సంస్కరించడం' అంటూ చెప్పడం అందులో భాగమే. పాలస్తీనా ప్రజల్ని బలిపశువులను చేసి ఒక యూదు రాజ్యాన్ని స్థాపించాలన్న ప్రతి పాదనకు ఉదారవాదం పూర్తి మద్దతునిచ్చింది. వేల సంవత్సరాలపాటు యూదులు వేధింపులకు గురయ్యారని, ఫాసిస్టుల చేతుల్లో యూదులు పెద్ద సంఖ్యలో హతులయ్యారని అందుకే వారికి మద్దతునివ్వాలని ఉదారవాదం వాదించింది. అమెరికా ఖండంలో యూరప్ వలసవాదులు అక్కడి మూలవాసులైన రెడ్ ఇండియన్లను చంపివేసినట్టుగానే ఇక్కడ ఇజ్రాయిల్ స్థానిక పాలస్తీనా ప్రజానీకాన్ని నిర్మూలించడానికి పూనుకుంది. అయినా ఉదారవాదం ఇజ్రాయిల్ వైపే సానుభూతి ప్రదర్శిస్తోంది. 1967లో ఇజ్రాయిల్ ఇదేమాదిరిగా పాలస్తీనా భూభాగాలపై దురాక్రమణకు పూనుకున్నప్పుడు ఫ్రాన్స్ అధ్యక్షుడు చార్లెస్ డిగాల్ ఒక్కడే ఇజ్రాయిల్‌ను వేలెత్తి విమర్శించాడు. తక్కిన పశ్చిమ దేశాలేవీ ఆ విధంగా చేయలేదు. అక్కడి ఉదారవాదులు కూడా తమ తమ ప్రభుత్వాలు అనుసరించిన వైఖరినే బలపరిచారు.

రెండో ప్రపంచ యుద్ధం తర్వాత సామ్రాజ్యవాదం బాగా బలహీనపడింది. అందుచేత తమ తమ ప్రజలకు ఆ యా సామ్రాజ్యవాద దేశాలు రాయితీలు ఇవ్వక తప్పలేదు. మొదటి రాయితీ వలస దేశాలకు స్వాతంత్ర్యం ప్రకటించడం. రెండవది: ప్రభుత్వం ప్రత్యక్షంగా జోక్యం చేసుకుని ప్రజానీకపు కొనుగోలు శక్తిని పెంచడం, అందుకోసం ఉపాధి అవకాశాలను భారీగా కల్పించడం. ఈ రెండవ రాయితీ వెనుక ప్రేరణ కీన్స్ సిద్ధాంతం. కీన్స్ స్వతహాగా ఉదారవాది. ఐతే పెట్టుబడిదారీ వ్యవస్థ అంత దయామయమైనదేమీ కాదని, అందులో పెద్ద ఎత్తున నిరుద్యోగం ఏర్పడుతూనే వుంటుందని ఆయనే చెప్పాడు. అందుచేత పెట్టుబడిదారీ విధానం ఎవరి తోడ్పాటూ లేకుండానే మనుగడ సాగించగలదనే అభిప్రాయం తప్పు అని చెప్పాడు.

పెట్టుబడిదారీ వ్యవస్థలో కీన్స్ విధానాల అమలుకు ఉదారవాదులు, సోషల్ డెమోక్రాట్లు మద్దతునిచ్చారు. ఐతే అంతమాత్రం చేతనే ఆ మార్పులు జరిగాయని భావించరాదు. వలస దేశాల్లో స్వాతంత్ర పోరాటాలు చెలరేగడం, సామ్రాజ్యవాద దేశాల్లో కార్మికవర్గ ఆందోళనలు పెల్లుబకడం, మరోవైపున సోవియట్ యూని యన్‌లోని సోషలిజం సామ్రాజ్యవాదానికి పెను సవాలుగా పరిణ మించడం ఆ మార్పులకు దోహదం చేశాయి.

> ఉదారవాదం ఎప్పుడూ సామ్రాజ్యవాదానికి తోడుగానే వ్యవహరించింది. సామ్రాజ్యవాదం లక్ష్యం 'సంస్కరించడం' అంటూ చెప్పడం అందులో భాగమే. పాలస్తీనా ప్రజల్ని బలిపశువులను చేసి ఒక యూదు రాజ్యాన్ని స్థాపించాలన్న ప్రతి పాదనకు ఉదారవాదం పూర్తి మద్దతునిచ్చింది. వేల సంవత్సరాలపాటు యూదులు వేధింపులకు గురయ్యారని, ఫాసిస్టుల చేతుల్లో యూదులు పెద్ద సంఖ్యలో హతులయ్యారని అందుకే వారికి మద్దతునివ్వాలని ఉదారవాదం వాదించింది. అమెరికా ఖండంలో యూరప్ వలసవాదులు అక్కడి మూలవాసులైన రెడ్ ఇండియన్లను చంపివేసినట్టుగానే ఇక్కడ ఇజ్రాయిల్ స్థానిక పాలస్తీనా ప్రజానీకాన్ని నిర్మూలించడానికి పూనుకుంది. అయినా ఉదారవాదం ఇజ్రాయిల్ వైపే సానుభూతి ప్రదర్శిస్తోంది.

ఈ మార్పులను బలసరిచినందువలన ఉదారవాదానికి కొంత గౌరవం దక్కింది. సామ్రాజ్యవాదానికి తోడుగా వ్యవహరించిన దాని పాత్ర వెనుకపట్టు పట్టినట్టు కనిపించింది. దానికి తోడు వలసల విముక్తి తర్వాత అసలు సామ్రాజ్యవాదం ఇంకెక్కడుంది? అన్నట్టు గా కొందరు భావించడం జరిగింది.

ఐతే, పెట్టుబడిదారీ విధానంలో నిరంతరమూ కొనసాగే పెట్టుబడి కేంద్రీకరణ వలన అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి రూపొందింది. అది బలపడిన తర్వాత యుద్ధానంతరం అమలు చేసిన సంస్కరణలను అన్నింటినీ ఉపసంహరించాలని నిర్దేశించింది. అదే సమయంలో ప్రపంచం మొత్తం మీద అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి తన ఆధిపత్యాన్ని నెలకొల్పగలిగింది. దాంతో సంపన్న పశ్చిమదేశాలు మూడో ప్రపంచ దేశాలను కొల్లగొట్టే సామ్రాజ్యవాద విధానం మళ్ళీ పుంజుకుంది.

ఈ మార్పుతో పాటే ఉదారవాదం, సోషల్ డెమోక్రసీ కూడా మారాయి. బ్రిటన్‌లో సోషల్ డెమోక్రసీ బదులు టోనీ బ్లెయిర్ విధానాన్ని లేబర్ పార్టీ స్వీకరించింది. ఇరాక్ మీద యుద్ధానికి అందరికన్నా ఎక్కువ బాధ్యత అతగాడిదే. అందుకే మితవాది మార్గరెట్ థాచర్ తన రక్త సంబంధీకుడంటూ బ్లెయిర్‌ను ప్రశంసించారు. అప్పుడే ఉదారవాదం మళ్ళీ సామ్రాజ్యవాదానికి తోడుగా వ్యవహరించడం పున: ప్రారంభించింది. మళ్ళీ పెట్టుబడిదారీ విధానపు స్వయం ప్రకాశ లక్షణం గురించి, దాని దయాగుణం గురించి పొగడ్తలు మొదలుబెట్టింది.

అంటే రెండో ప్రపంచ యుద్ధానంతరం కొద్ది కాలం మాత్రమే ఉదారవాదం కాస్త భిన్నంగా ఉన్నట్టు మనకి కనిపించింది. కాని అ వెనువెంటనే అంతర్జాతీయ ద్రవ్య పెట్టుబడి రూపంలో సామ్రాజ్యవాదం కొత్త వేషాన్ని దాల్చి కొల్లగొట్టడం మొదలెట్టగానే ఆ సామ్రాజ్యవాదాన్ని సమర్థించే పనిలో పడింది. కేవలం ఆర్థిక దోపిడీ వరకే ఈ సమర్థన పరిమితం కాలేదు. నయా ఉదారవాదపు దురాక్రమణ యుద్ధాలను, దాడులను సైతం అది పూర్తిగా బలపరుస్తోంది.

ఉదారవాదం, సోషల్ డెమోక్రసీ మళ్ళీ కొత్తగా జట్టు కట్టి మితవాద శక్తుల్ని బలపరడంతో అవి సామాన్య ప్రజానీకానికి దూరం అయిపోయాయి. అందుచేత ఫాసిస్టు శక్తులు మళ్ళీ పై చేయి సాధించడానికి అనువైన వాతావరణం ఏర్పడింది. ఇప్పుడు పశ్చిమ యూరప్‌లో ఫాసిస్టుశక్తులు తమ ప్రభుత్వాలు ఉక్రెయిన్ యుద్ధాన్ని బలపరచడం తప్పు అని, రష్యాపై ఆంక్షలను తొలగించాలని ఆందోళనలు చేస్తూ సామాన్య ప్రజల సానుభూతి సంపాదించుకుంటున్నాయి. ఐతే ఆ ఫాసిస్టు శక్తులు గనుక అధికారంలోకి వస్తే అక్కడ మాత్రం సామ్రాజ్యవాదపు దూకుడును బలపరచడానికి వెనుకాడడం లేదు. ఇటలీలో ఇటీవల గెలిచిన ఫాసిస్టు మెలని ప్రభుత్వం ఇందుకొక ఉదాహరణ.

అందుచేత పశ్చిమ దేశాల ఉదారవాదం స్వభావం ఎప్పుడూ సామ్రాజ్యవాదాన్ని బలపరిచేదిగానే ఉంటూవచ్చింది. అందుకే అది ఇజ్రాయిల్ సాగిస్తున్న మానవ హననాన్ని సమర్థిస్తోంది. అందుకు గతంలో యూదుల మీద జరిగిన ఊచకోతను ఒక సాకుగా ఉపయోగిస్తోంది.

(స్వేచ్ఛానుసరణ)

ఇజ్రాయిల్ దాడి : ప్రమాదంలో వికలాంగుల హక్కులు

> గాజా, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లలో వికలాంగులు ఎదుర్కొనే అణచివేత మామూలుగా కంటే అనేక రెట్లు ఎక్కువగా వుంది. వారి వైకల్యం కారణంగా ప్రదర్శించే వివక్షతో పాటూ వికలాంగులకు సంబంధించిన మానవ హక్కుల అంతర్జాతీయ చట్టాలను నీరుగారుస్తూ సాయుధ బలగాలు వికలాంగులను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అందులో వున్నాయి. పదహారేళ్ళుగా గాజాను దిగ్బంధించడం వల్ల ఆ ప్రజలపై మాటల్లో చెప్పలేని రీతిలో కష్టాలు కుప్పలుగా పేరుకుపోయాయి. ముఖ్యంగా వికలాంగ జనాభాపై ఈ ప్రభావం వర్ణనాతీతం. తాజాగా వికలాంగులను లక్ష్యంగా చేసుకుని ప్రాణాలు హరిస్తుండడంతో సాధారణ ప్రజానీకంలో భయాందోళనలు నెలకొన్నాయి.



వి. మురళీధరన్

అంగవైకల్యం కలిగినవారి హక్కుల కోసం, సంక్షేమం కోసం 1992 నుండి డిసెంబరు 3ను అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవంగా పాటిస్తున్నారు. వికలాంగులను అందరితో కలుపుకోవడం, ఉనికిని ఆమోదించడం, వారి ప్రాతినిధ్య ప్రాధాన్యతను ప్రముఖంగా చూపడమే దీని లక్ష్యం. "వికలాంగుల కోసం, వారి ద్వారా సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించేందుకు ఐక్య కార్యాచరణ" అన్నది ఈ ఏడాది థీమ్‌గా వుంది. ఐక్యరాజ్యసమితిలో ఈ డిసెంబరు ఒకటిన జరిగిన కార్యక్రమంలో ప్రధానంగా 'శాంతి'పై దృష్టి కేంద్రీకరిస్తూ చర్చలు జరిగాయి. సుస్థిర అభివృద్ధి లక్ష్యాల్లో ఏ ఒక్కదాన్నైనా సాధించే దిశగా పురోగమించేందుకు తప్పనిసరిగా వుండాల్సిన ముఖ్యమైన అంశం 'శాంతి' అని ఆ కార్యక్రమంలో నొక్కి చెప్పారు. దీర్ఘకాలంగా నలుగుతూ, శాంతియుత పరిస్థితులకు ప్రధాన అవరోధంగా నిలిచిన వివిధ ఘర్షణల్లో ఒకటి పాలస్తీనా ఆక్రమణ సమస్య-ఇజ్రాయిల్ విస్తరణ.

1948లో ఇజ్రాయిల్‌ను ఏర్పాటు చేసేందుకు లక్షలాది మంది ప్రజలను నిర్వాసితులను చేశారు. ఆక్రమణ దారులు పాలస్తీనా భూభాగంలో ప్రధాన భాగాలను నిర్దాక్షిణ్యంగా ఆక్రమించుకోవడమే కాకుండా పాలస్తీనియన్ల మౌలిక మానవావసరాలను, వారి గౌరవాన్ని, హక్కులను, స్వేచ్ఛలను అన్నింటినీ హరించివేస్తూ వారిపై చెప్పరాని భారాలను మోపారు. పాలస్తీనా ప్రజలు మాత్రం ఇజ్రాయిల్ ఆక్రమణకు వ్యతిరేకంగా తమ మాతభూమిని తిరిగి స్వాధీనం చేసుకోవడం కోసం సుదీర్ఘంగా పోరాడుతూనే వున్నారు. ఇజ్రాయిల్ దాడుల పర్యవసానంగా పాలస్తీనాలో వేలాదిమంది ప్రాణాలు కోల్పోతూ, తీవ్ర గాయాలపాలవుతుండడం దారుణం. అక్టోబరు 7న హమాస్ దాడులకు ప్రతిస్పందనగానే నేటి ఘర్షణలు, యుద్ధమని కొందరు భావించినప్పటికీ ప్రస్తుతం జరుగుతున్నది ఎంతమాత్రమూ సముచితం కాదు. అప్పటి నుండి నేటి వరకు నిర్దాక్షిణ్యంగా 15 వేల మంది ప్రాణాలు తీశారు.

అత్యంత దారుణంగా అమలవుతున్న ఈ ఆటవిక కార్యకలాపాల్లో మహిళలను, పిల్లలను, వికలాంగులను, రోగులను కూడా వదిలిపెట్టలేదు. మరణించిన 15 వేల మందిలో 6,150 మంది పిల్లలే. వీరిలో నవజాత శిశువులు కూడా వున్నారు. గాజా స్ట్రిప్ "చిన్నారుల సమాధి'గా మారిందని ఐక్యరాజ్య సమితి ప్రధాన కార్యదర్శి ఆంటానియో గుటెరస్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో 242 మంది (వీరిలో 57మంది పిల్లలే) ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో జరిగిన దాడుల్లో మరణించారు. గాజాలో దాదాపు 36 వేల మంది (వారిలో 75శాతం పిల్లలు, మహిళలు), ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో 2,750 మంది తీవ్రంగా గాయపడ్డారు. అంతిమంగా ఈ గాయాలు అంగవైకల్యానికి దారి తీయవచ్చు. అయితే, పాలస్తీనా నుండి వెలువడిన ఈ గణాంకాల్లో వికలాంగులకు జరిగిన ప్రాణనష్టాలను నమోదు చేయలేదు. యావత్ పాలస్తీనా జనాభాను తుడిచిపెట్టే లక్ష్యంతో జరుగుతున్న ఈ దాడుల పర్యవసానంగా వికలాంగులుగా మారిన వారి సంఖ్యను కూడా లెక్కించలేదు. పాలస్తీనాలో ఇప్పటికే వికలాంగులైన వారి సంఖ్య ఎక్కువ. నిరంతరంగా కొనసాగుతున్న ఇజ్రాయిల్ దాడులు, యుద్ధ నేరాలు ఇప్పటికే అనేక మందిని పొట్టనబెట్టుకున్నాయి. ప్రాథమిక పాఠశాలలకు వెళ్ళే వయస్సు కలిగిన పిల్లల్లో (5-17 సంవత్సరాలు)15 శాతం మందికి అంగవైకల్యం వుందని పాలస్తీనా సెంట్రల్ బ్యూరో ఆఫ్ స్టాటిస్టిక్స్ (పిసిబిఎస్, 2020) అంచనా వేసింది. వీరిలో వెస్ట్‌బ్యాంక్‌లో 17 శాతం మంది వుండగా, గాజాలో 13 శాతం మంది వున్నారు. మానసిక వైకల్యాలతో బాధపడుతున్న వారి సంఖ్యను ఇందులో చేర్చలేదన్నది గుర్తుంచుకోవాల్సిన అంశం. జనాభాలో పెద్ద సంఖ్యలో ప్రజలను ప్రభావితం చేస్తున్న తీవ్రమైన సమస్యగా దీన్ని భావిస్తున్నారు.

ఇతరులతో పోల్చుకుంటే వికలాంగులను ఈ యుద్ధం (ఘర్షణలు) మరింతగా ప్రభావితం చేస్తున్నదని చెప్పకపోయినా



జరుగుతున్నదదే. వీరు ప్రాణాలను కాపాడుకోవడం కూడా మారవచ్చు. వైకల్యాన్ని మరింత దిగజార్చ వచ్చు. లేదా కొత్త వైకల్యాలకు దారి తీయవచ్చు. మొత్తమ్మీద సమాజంలో పక్కకు నెట్టివేయడానికి లేదా నిర్లక్ష్యం చేయడానికి దారితీసేలా ప్రభావితం చేస్తుంది. సాధారణ ప్రజలతో పోలిస్తే వికలాంగులపై ఘర్షణల ప్రభావం అనేక రకాలైన పర్యవసానాలకు దారి తీస్తుంది. ఇందుకు వివిధ వ్యవస్థాగతమైన, పర్యావరణపరమైన, దక్పథాలతో కూడిన అడ్డంకులు కారణాలుగా వుంటాయి. తమ మనుగడ కోసం చేసే పోరాటంలో వికలాంగులకు ఇవి అనుభవంలోకి వస్తాయి. గాజా, ఆక్రమిత వెస్ట్‌బ్యాంక్‌లలో వికలాంగులు ఎదుర్కొనే అణచివేత మామూలుగా కంటే అనేక రెట్లు ఎక్కువగా వుంది. వారి వైకల్యం కారణంగా ప్రదర్శించే వివక్షతో పాటూ వికలాంగులకు సంబంధించిన మానవ హక్కుల అంతర్జాతీయ చట్టాలను నీరుగారుస్తూ సాయుధ బలగాలు వికలాంగులను లక్ష్యంగా చేసుకోవడం వంటివి అందులో వున్నాయి. పదహారేళ్ళుగా గాజాను దిగ్బంధించడం వల్ల ఆ ప్రజలపై మాటల్లో చెప్పలేని రీతిలో కష్టాలు కుప్పలుగా పేరుకుపోయాయి. ముఖ్యంగా వికలాంగ జనాభాపై ఈ ప్రభావం వర్ణనాతీతం. తాజాగా వికలాంగులను లక్ష్యంగా చేసుకుని ప్రాణాలు హరిస్తుండడంతో సాధారణ ప్రజానీకంలో భయాందోళనలు నెలకొన్నాయి.

పైగా అందుబాటులో లేని మౌలిక వసతులు, సహాయకులు, సహాయపరికరాలు కొరవడడం, ముఖ్యావసరాల సేవలకు అంతరాయం, నిరంతర రిపేర్లు, మరమ్మతులు వల్ల వికలాంగులు తీవ్రంగా ఇబ్బందుల పాలవుతున్నారు. వారి జీవితం భయానకంగా తయారైంది. సురక్షిత ప్రదేశాలను (షెల్టర్ హెూమ్‌లు, రెస్క్యూ రిలీఫ్ శిబిరాలు) వెతుక్కోవడంలో అనేక అడ్డంకులను ఎదుర్కొంటున్నారు. సాధారణంగానే ఇవి అందుబాటులో వుండవు. పైగా వికలాంగుల అవసరాలకు అనుగుణంగా వుండవు. దాంతో దృశ్య, వినికిడి, మేధోపరమైన వైకల్యాలు వున్న వారికి ముందస్తు హెచ్చరికల వ్యవస్థలతో పాటుగా కీలకమైన సమాచారాన్ని అందించడంలో అదనపు అడ్డంకులు ఏర్పడుతున్నాయి. నిరంతర దాడుల వంటి పలు కారణాల వల్ల మానసిక వికలాంగుల వుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోందన్న వార్తలు వస్తున్నాయి. నిరంతర బాంబు దాడులతో, వ్యక్తిగత నష్టాలతో పిల్లలు భయంతో వణికిపోతున్న వీడియోలు చూస్తుంటే మనసు ముక్కలవక మానదు. వికలాంగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తిస్తూ, వారి భద్రతకు, సంక్షేమానికి అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని సంబంధిత ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేస్తూ, ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ ఈ ఏడాది నవంబరు 8న ఒక ముసాయిదా తీర్మానాన్ని ఆమోదించింది. సాయుధ ఘర్షణల సందర్భాల్లో వికలాంగులపై ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2475కు, అలాగే సిపిఆర్‌డితో సహా అంతర్జాతీయ మానవతా చట్టం, మానవ హక్కుల చట్టం కింద వున్న నిబంధనలన్నింటినీ గౌరవించి, వాటికి కట్టుబడి వుండడం అనివార్యం.

"అంతర్జాతీయ మానవతా చట్టం, అంతర్జాతీయ మానవ హక్కుల చట్టంతో సహా అంతర్జాతీయ చట్టాల ప్రకారం వారి బాధ్యతలకు అనుగుణంగా ప్రభుత్వాలు సాయుధ ఘర్షణలు, మానవతాపరమైన అత్యవసర పరిస్థితులు, ప్రకృతి విపత్తులు వంటి ముప్పులు తలెత్తినపుడు వికలాంగుల రక్షణకు, భద్రతకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలి." అని సిపిఆర్‌డిలోని 11వ అధికరణ పేర్కొంటోంది. "పునరావాసం, మానసిక తోడ్పాటుతో సహా సాయుధ ఘర్షణల కారణంగా ప్రభావితులైన వికలాంగులకు వారికి గల ప్రత్యేక అవసరాలను తీర్చేలా, ముఖ్యంగా వికలాంగులైన మహిళలు, చిన్నారుల అవసరాలు తీరేలా సుస్థిరమైన రీతిలో, సకాలంలో, సముచిత రీతిలో సాయం అందించాల"ని ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి తీర్మానం 2475 పేర్కొంటోంది. స్వతంత్ర, స్వేచ్ఛా మాతృభూమి కోసం పాలస్తీనియన్లు చేస్తున్న డిమాండ్‌కు ప్రపంచవ్యాప్తంగా వివిధ నగరాలు, పట్టణాల్లో వికలాంగులతోసహా వేలు, లక్షల సంఖ్యలో ప్రజలు మద్దతునిస్తుంటే, పలు ప్రభావవంతమైన ప్రభుత్వాలు ప్రత్యక్షం గానో, పరోక్షంగానో పాలస్తీనియన్ల ఊచకోతకు మద్దతునివ్వడం హృదయాన్ని కలిచివేస్తోంది. ఐక్యరాజ్యసమితి వంటి సంస్థల నిస్సహాయత, వైఫల్యం బహిర్గతమయ్యాయి. మానవహక్కుల ఒప్పందాలు, వికలాంగుల హక్కుల ఒప్పందాలన్నీ పూర్తిగా నీరుగార్చబడుతున్నాయి.

ఈ నేపథ్యంలో, ఐక్యరాజ్యసమితి తీర్మానాలకు కట్టుబడి వుండాలి. ఘర్షణల్లో చిక్కుకున్న, ఘర్షణల కారణంగా వికలాంగులైన వారికి అవసరమైన మద్దతు, సాయాన్ని అందించాలి. పాలస్తీనా ప్రజలపై, వారి ఆస్తులపై దాడులను ఇజ్రాయిల్ తక్షణమే ఆపాలి. ఆక్రమిత భూభాగాల నుండి వైదొలగడంతో పాటు 1967కు ముందు సరి హద్దులను గౌరవించాలి. రెండు దేశాల ఏర్పాటు దిశగా మార్గాన్ని వేయాలి. అంతర్జాతీయ వికలాంగుల దినోత్సవం నాడు, స్వేచ్ఛ కోసం, మాతభూమిపై తమ హక్కు కోసం పాలస్తీనా ప్రజలు సాగించే న్యాయమైన పోరాటానికి ఎన్‌పిఆర్‌డి (వికలాంగుల హక్కుల జాతీయ వేదిక) మద్దతునిస్తోంది. వికలాంగుల హక్కులు ఈ పోరాటంలో విడదీయలేని భాగమని భావిస్తోంది.

అధికారం పోయిన వేళ..

బీఆర్ఎస్‌లో నిర్వేదం.. నిరుత్సాహం...

- ప్రగతి భవన్ ఖాళీ
- అక్కడి వాహనాలు తెలంగాణ భవన్‌కు
- మంత్రుల నివాస సముదాయాలనూ ఖాళీ చేసిన తాజా మాజీలు





నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎంతలో ఎంత మార్పు.. అధికారాన్ని కోల్పోయిన వేళ బీఆర్ఎస్ నేతల్లోనూ, కార్యకర్తల్లోనూ నిర్వేదం, నిరుత్సాహం కొట్టొచ్చినట్టు కనబడుతోంది. ఏ ఒక్క నాయకుడిని కదిలించినా, మందలించినా... 'ఇలా జరిగిందేటబ్బా...' అనే నిర్లిప్తతతో కూడిన మాటలే వినిపిస్తున్నాయి. గులాబీ పార్టీ బలాలు, బలహీనతలు, పొరపాట్లు, తప్పుల గురించి చర్చోపచర్చలు కొనసాగుతున్నాయి. సోమవారం ఎన్నికల ఫలితాలు వెలువడిన సంగతి తెలిసిందే. ఇది జరిగి 24 గంటలు గడిచినా ఆ పార్టీ ఇంకా ఆ షాక్ నుంచి కోలుకోలేదు. మంగళవారం తెలంగాణ భవన్‌లో అదే తరహా దృశ్యాలు కనబడ్డాయి. పార్టీ ఓడిపోవటంతో ప్రగతి భవన్‌ను వీడి.. గజ్వేల్‌లోని ఫామ్‌హౌస్‌కు కేసీఆర్ కుటుంబంతో సహా వెళ్లిపోయిన నేపథ్యంలో... మొన్నటిదాకా ఆయన ఎలక్షన్ల కోసం ఉపయోగించిన ప్రచార రథాలను ప్రగతి భవన్ నుంచి బీఆర్ఎస్ రాష్ట్ర కార్యాలయమైన తెలంగాణ భవన్‌కు తరలించారు. కేటీఆర్ రోడ్ షోలకు వాడిన వాహనాలు సైతం తెలంగాణ భవన్‌కే చేరుకున్నాయి. ఇన్నాళ్లూ కేసీఆర్ అధ్యక్షతన కొనసాగిన క్యాబినెట్ సమావేశాలు, ఆయన ముఖ్యులతో నిర్వహించిన భేటీలు, అంతరంగిక చర్చలు, సమాలోచనలకు ప్రగతి భవన్ వేదికైన సంగతి తెలిసిందే. ఇప్పుడు ఆయన ఫామ్‌హౌస్‌కు తరలిపోయిన క్రమంలో... ఇప్పటి ఎన్నికల్లో గెలిచిన ఎమ్మెల్యేలు, వారితోపాటు పలువురు ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు, పార్టీ ముఖ్యులు అక్కడికే క్యూ కట్టారు. మాజీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యేలుగా గెలిచిన మాజీ మంత్రులు తలసాని శ్రీనివాస యాదవ్, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యేగా గెలిచిన కడియం శ్రీహరి, సునీతా లక్ష్మారెడ్డి, ఓటమి పాలైన పద్మా దేవేందర్‌రెడ్డి తదితరులు ఆయన్ను కలిశారు. ఈ సందర్భంగా కేసీఆర్... గెలిచిన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపారు. మరోవైపు బంజారాహిల్స్‌లోని మంత్రుల నివాస సముదాయాలను పలువురు మినిష్టర్లు ఖాళీ చేశారు.

ప్రజాతీర్పును గౌరవిద్దాం

- ఆపద్ధర్మ సీఎం కేసీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవిద్దామని అపద్ధర్మ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు అన్నారు. సోమవారం ఎర్రబెల్లిలోని ఫామ్‌హౌజ్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా జనవరి 16 వరకు ప్రభుత్వం కొనసాగే అవకాశమున్నా ప్రజల తీర్పుతో హుందాగా తప్పుకున్నామని చెప్పారు. కొత్త ప్రభుత్వానికి సహకరిద్దామని ఎమ్మెల్యేలతో అన్నారు. మునుముందు ఏం జరుగుతుందో వేచిచూద్దామని చెప్పారు. త్వరలోనే తెలంగాణ భవన్‌లో పార్టీ సమావేశం ఉంటుందనీ, ఎన్నికల ఫలితాలపై సమీక్షిస్తామని అన్నారు. శాసనసభాపక్ష నేతను కూడా త్వరలోనే ఎన్నుకుందామని ఎమ్మెల్యేలతో చెప్పారు.

క్యూబాకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ పది లక్షల సంతకాల సేకరణ

- క్యూబా రాయబారికి అందజేత



న్యూఢిల్లీ : క్యూబా విప్లవ వీరుడు ఫిడెల్ కాస్ట్రో రూజ్ భౌతికంగా దూరమై ఏడో వార్షికోత్సవం సందర్భంగా క్యూబాకు సంఘీభావంగా ఎస్ఎఫ్ఐ ఒక మిలియన్ సంతకాల సేకరణతో ప్రచారం చేసింది. 'క్యూబాను జీవించనివ్వండి' పేరుతో అగ్రరాజ్య దాష్టీకాలను నిరసిస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. సోమవారం నాడిక్కడ రిపబ్లిక్ ఆఫ్ క్యూబా రాయబారి హెచ్ఇ అల్జాండ్రో సిమాన్‌కాస్ మారిన్‌ను తన నివాసంలో ఎస్ఎఫ్ఐ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా దేశంలోని క్యాంపస్‌లలో సేకరించిన సంతకాలను క్యూబా రాయబారికి ఎస్ఎఫ్ఐ నేతలు అందజేశారు. ప్రపంచమంతా వైద్యులను పంపిస్తూ, ఆరోగ్యరంగంలో విశేష సేవలందిస్తున్న క్యూబాను తీవ్రవాద స్పాన్సర్ల జాబితాలో అమెరికా పెట్టడం ఘోరమని, వెంటనే తొలగించాలని సంతకాల సేకరణ ప్రచారంలో కోరినట్టు ఎస్ఎఫ్ఐ నేతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విపి సాను, మయూఖ్ బిస్వాస్, ఉపాధ్యక్షులు నితీష్ నారాయణన్, సహాయ కార్యదర్శి ఆదర్శ్ ఎం సాజి, ఢిల్లీ రాష్ట్ర కార్యదర్శి మయాంక్ ఆజాద్, మాజీ అఖిల భారత నాయకుడు ఎంఎ బేబి, ఆర్ అరుణ్ కుమార్, డివైఎఫ్ఐ నాయకుడు సంజీవ్ కుమార్, ఎఐవైఎఫ్ ప్రధాన కార్యదర్శి తిరుమల రామన్ తదితరులు పాల్గొన్నారు.

సాగర్‌వద్ద పూర్వస్థితిని పునరుద్ధరించాలి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

నాగార్జునసాగర్ ప్రాజెక్టు డ్యాం వద్ద నవంబరు 28వ తేదీకి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వం మరోమారు విజ్ఞప్తి చేసింది. ఈమేరకు సోమవారం కృష్ణానదీ యాజమాన్య బోర్డు(కేఆర్ఎంబీ) చైర్మెన్‌కు రాష్ట్ర సాగునీటిపారుదల శాఖ ఇంజినీర్ ఇన్ చీఫ్ సి మురళీధర్ రెండోసారి లేఖ రాశారు. కేంద్ర హోంశాఖ కార్యదర్శి సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు సాగర్ డ్యాంను తెలంగాణనే నియంత్రించాలని ఈఎన్సీ కోరారు.

అందుకనుగుణంగా నవంబరు 28వ తేదీకి ముందున్న పరిస్థితిని పునరుద్ధరించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కృష్ణాబోర్డును కోరారు. డ్యాం వద్ద సీఆర్‌పీఎఫ్ బలగాల మోహరింపునకు రాష్ట్ర ప్రభుత్వం సహకరించినట్టు తెలిపారు. ఏపీ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా తక్షణమే స్పందించాలని కేఆర్ఎంబీని కోరారు.

ప్రతిపక్ష పార్టీ బాధ్యతను విజయవంతంగా నిర్వహిద్దాం

- ఎమ్మెల్యేల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజలు అందించిన ప్రతిపక్ష పార్టీ బాధ్యతను విజయవంతంగా నిర్వహిద్దామని బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామారావు సూచించారు. సోమవారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు, అభ్యర్థులు, పార్టీ సీనియర్ నాయకులతో ఆయన భేటీ అయ్యారు. ఈ సందర్భంగా వారితో కేటీఆర్ మాట్లాడారు. పదేండ్లలో బీఆర్ఎస్ ఆధ్వర్యంలో అనేక అద్భుత కార్యక్రమాలు చేపట్టామనీ, అందుకే ప్రజలు ఇంకో పార్టీకి అవకాశం ఇచ్చారని తెలిపారు. తమ పార్టీకి గౌరవప్రద స్థానాలను కట్టబెట్టారన్నారు. ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పార్టీ బాధ్యతను విజయవంతంగా నిర్వహిద్దామన్నారు. ఎన్నికల తర్వాత ప్రజల నుంచి తమ పార్టీ నాయకత్వంపైన సానుకూల స్పందన వస్తున్నదని చెప్పారు. తమ పార్టీ అధికారం కోల్పోతుందని అనుకోలేదన్నారు. సమాజంలోని అన్ని వర్గాల నుంచి వందలాది మెసేజ్‌లు వస్తున్న విషయంపై చర్చించారు. త్వరలోనే పార్టీ ప్రజా ప్రతినిధులు నాయకులతో విస్తృత స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేసుకుని ముందుకుపోతామన్నారు. అధికారంలో ఉన్నప్పుడు సచివాలయం, ప్రగతిభవన్ కేంద్రంగా విధులు నిర్వహించిన మనమంతా, ఇకపైన పార్టీ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్ కేంద్రంగా ప్రజలకు అందుబాటులో ఉంటామన్నారు. ఈ సందర్భంగా పార్టీ తరపున గెలిచిన ఎమ్మెల్యేలకు కేటీఆర్ అభినందనలు తెలిపారు.

ఇంటెలిజెన్స్ ఓఎస్డీ రాజీనామా

- అదే దారిలో టాస్క్‌ఫోర్స్ డీసీపీ


నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి

రాష్ట్ర ఇంటెలిజెన్స్ ఐజీ, ఓఎస్డీ ప్రభాకర్‌రావుతో పాటు హైదరాబాద్ నగర టాస్క్‌ఫోర్స్ డీసీపీ రాధాకిషన్‌రావులు రాజీనామా చేశారు. ఈ ఇద్దరు అధికారులు మూడేండ్ల క్రితమే రిటైర్ కాగా.. ప్రభుత్వం వారి సర్వీసులను పొడిగించింది. ముఖ్యంగా, ప్రభాకర్‌రావు ఇంటెలిజెన్స్ ఐజీగా మంచి పేరు తెచ్చుకోగా, ఆయన తన అధికారాన్ని దుర్వినియోగపరుస్తూ ప్రభుత్వానికి సహకరిస్తున్నాడంటూ గతంలో టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పలుమార్లు ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పడిపోవటంతో ప్రభాకర్‌రావు, రాధాకిషన్‌రావు ఇద్దరూ రాజీనామా చేశారు.

కాగా, అదే దారిలో సీఎంకు శాంతి భద్రతల విభాగం సలహాదారుగా ఉన్న మాజీ డీజీపీ అనురాగ్‌శర్మ, రాష్ట్ర మైనారిటీ సంక్షేమ విభాగం సలహాదారుడిగా మరో మాజీ డీజీపీ ఎ.కె. ఖాన్‌లు కూడా రాజీనామాలు సమర్పిస్తున్నట్టు తెలిసింది.

ముగిసిన ఎలక్షన్ కోడ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



తెలంగాణ సహా ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, మిజోరాం, రాజస్థాన్ రాష్ట్రాల్లో ఎలక్షన్ కోడ్ (మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్) ముగిసినట్టు కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) ప్రకటించింది. ఈ మేరకు ఈసీ కార్యదర్శి అజయ్ కుమార్ వర్మ సోమవారం ఆయా రాష్ట్రాల చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల (సీఈఓ)కు ఉత్తర్వులు పంపారు. పై రాష్ట్రాలతో పాటు ఉప ఎన్నిక జరిగిన నాగాలాండ్‌లో కూడా ఎలక్షన్ కోడ్ ముగిసినట్టు పేర్కొన్నారు.

ఆయా రాష్ట్రాల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసి, గెలిచిన అభ్యర్థుల జాబితాలను సీఈఓలు గవర్నర్లకు అందచేసిన విషయం తెలిసిందే. దీనితో ఆయా రాష్ట్రాల్లో కొత్త ప్రభుత్వాలు కొలువుదీరాల్సి ఉంది.

మనువాద శక్తులపై ఐక్య పోరు

దళిత, వ్యవసాయ కార్మిక సంఘాల పార్లమెంటు మార్చ్‌లో వక్తల పిలుపు



న్యూఢిల్లీ : కొత్త భవిష్యత్తు నిర్మాణం కోసం 2024 సార్వత్రిక ఎన్నికల్లో బీజేపీని ఓడించాలని దళిత హక్కుల సమన్వయ కమిటీ పిలుపునిచ్చింది. దళితుల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం కోరుతూ సోమవారం నాడిక్కడ జంతర్ మంతర్ వద్ద వేలాదిమంది దళితులు, వ్యవసాయ కార్మికులు పార్లమెంట్ మార్చ్ నిర్వహించారు. దేశ నలుమూలల నుండి వేలాది మంది కార్యకర్తలు ప్లకార్డులు చేబూని రాజధానిలో కదం తొక్కారు. సీపీఐ(ఎం) ఎంపీలు జాన్ బ్రిట్టాస్, శివదాసన్, సీపీఐ ఎంపీలు ఎం సెల్వరాజు, బినయ్ విశ్వం, ఆర్‌జెడి ఎంపీ మనోజ్ కుమార్ ఝా సంఘీభావం తెలిపారు. సంయుక్త కిసాన్ మోర్చా నుంచి హన్నన్ మొల్లా, ఎఐకెఎస్ నుంచి కృష్ణప్రసాద్, సెంట్రల్ ట్రేడ్ యూనియన్ల ఉమ్మడి వేదిక నుంచి సుకుమార్ ధామ్లే మద్దతు ప్రకటించారు. దళిత హక్కుల కోసం పనిచేస్తున్న సంఘాల నాయకులు, రాజకీయ నాయకులు మద్దతు తెలిపారు. డిఎస్ఎంఎం ప్రధాన కార్యదర్శి రామచంద్ర డోమ్, ఎఐఎడబ్ల్యుయు అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు విజయరాఘవన్, బి వెంకట్, సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో సభ్యులు సుభాషిణీ అలీ, జిఎస్ గోరియా, విఎస్ నిర్మల్, పాల్ దివాకర్, శ్రీరామ్ చౌదరి, రాహుల్, అధియమాన్, బీనా పల్లికల్, సూర్యకాంత్ పాశ్వాన్, అభిరమ్య, దేవి రాణి, కురబి వినయ్ కుమార్ మాట్లాడారు. కేంద్రంలోను, బిజెపి పాలిత రాష్ట్రాల్లోను దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాస్తున్నారని,ఉపాధి హామీని నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. దళిత మహిళలు, బాలికలపై దాడులకు కారకులైనవారిని కఠినంగా శిక్షించాలని, ప్రభుత్వరంగ సంస్థల ప్రయివేటీకరణకు ముగింపు పలకాలని డిమాండ్ చేశారు. 'బిజెపిని ఓడించాలి, భవిష్యత్‌ను నిర్మించాలి' అన్న నినాదాలతో ప్రదర్శన హోరెత్తింది. ఈ కార్యక్రమంలో కె సోమప్రసాద్, మల్లేపల్లి లక్ష్మయ్య, ధీరేంద్ర ఝా, కర్నైల్ సింగ్, ఎన్ సాయిబాలాజీ, విక్రమ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రపతికి 11 డిమాండ్లతో వినతి

రాష్ట్రపతికి 11 డిమాండ్లతో కూడిన లక్షలాది సంతకాలతోకూడిన విజ్ఞాపన పత్రాన్ని అందజేశారు. గ్రామీణ, పట్టణ ఉమ్మడి ఆస్తి వనరుల కేటాయింపు, వినియోగంలో దళితులకు సమానమైన వాటా ఉండేలా చట్టాన్ని రూపొందించి, దానిని కఠినంగా అమలు చేయాలి., స్త్రీలు, పురుషుల ఆరోగ్యం, శ్రేయస్సు కోసం ఆహారం, సురక్షితమైన తాగునీరు, దుస్తులు, ఇళ్లు, ప్రజారోగ్యం, వైద్య సంరక్షణ, సామాజిక భద్రత, సామాజిక సేవలు, అన్ని ప్రజా సౌకర్యాలు, స్థలాలకు యాక్సెస్‌తో తగిన జీవన ప్రమాణాల హక్కులను సమానంగా పరిరక్షించాలి. గ్రామీణ భూమిలేని వారికి జీవన వేతనం, ఐదెకరాల భూమి యాజమాన్యాన్ని నిర్ధారించాలి. ఎస్‌సిలకు కేటాయించిన భూమి మొత్తం వారు స్వాధీనం చేసుకునేలా చూడాలి. బాండెడ్ లేబర్ సిస్టమ్ (నిర్మూలన) చట్టం, 1976ని అమలు చేయాలి. బాల కార్మికులను వెంటనే రద్దు చేయాలి., అన్ని ప్రభుత్వ సేవలు, కాంట్రాక్టులలో ఎస్‌సీలకు దామాషా రిజర్వేషన్ ఉండేలా చూడాలి. ప్రభుత్వ, ప్రయివేట్ సంస్థలు తప్పనిసరిగా సప్లయర్ డైవర్సిటీ, డీలర్‌షిప్ డైవర్సిటీని అమలు చేయాలి., నూతన విద్యా విధానాన్ని ఉపసంహరించు కోవాలి. ఎస్సీలందరికీ ఉచిత, నాణ్యమైన విద్యను హామీ ఇవ్వాలి. తగిన స్కాలర్‌షిప్‌లను వెంటనే చెల్లించేలా చూడాలి. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాసంస్థల్లో రిజర్వేషన్ కోటాను అమలు చేయాలి. విద్యాసంస్థల్లో కులవివక్షకు వ్యతిరేకంగా చట్టం చేయాలి.ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ తప్పనిసరి చేయాలి. ప్రభుత్వ రంగాల్లో ఉన్న బ్యాక్‌లాగ్‌ను వెంటనే భర్తీ చేసి పదోన్నతుల్లో రిజర్వేషన్లను పునరుద్ధరించాలి., మాన్యువల్ స్కావెంజింగ్, మాన్యువల్ శానిటరీ వర్క్ అనే అమానవీయ పద్ధతిని తొలగించాలి. పాటించని వారందరినీ ప్రాసిక్యూట్ చేసి శిక్షించాలి., ఉపాధి హామీ పథకాన్ని షరతులు, అడ్డంకులు లేకుండా తప్పనిసరిగా అమలు చేయాలి. పెండింగ్‌లో ఉన్న వేతనాలు వెంటనే చెల్లించాలి. పనిదినాలు 200కు పెంచాలి. రోజుకు రూ.600 వేతనం ఇవ్వాలి., ఎస్‌సీ, ఎస్‌టీ అట్రాసిటీ చట్టాన్ని స్ఫూర్తితో అమలు చేయాలి. నేరస్తులను చట్టాల ప్రకారం కఠినంగా శిక్షించాలి. వారి విధులను విస్మరించినందుకు దోషులుగా తేలిన పరిపాలనా సభ్యులకు తప్పనిసరిగా శిక్ష విధించాలి. ఈ చట్టం కింద నేరస్తులు పోలీసు స్టేషన్‌లోనే బెయిల్ పొందేందుకు అనర్హులను చేయాలి. సత్వర న్యాయం జరిగేలా ఫాస్ట్ ట్రాక్ కోర్టులు ఏర్పాటు చేయాలి., కేంద్ర బడ్జెట్ సబ్ ప్లాన్‌లో ఎస్‌సిలకు కేటాయించిన నిధులను వారి కోసం మాత్రమే వినియోగించాలి. రాష్ట్రాలకు కూడా ఇలాంటి చట్టాలు రూపొందించాలి. మొత్తం జనాభాలో ఎస్‌సీ, ఎస్‌టీల నిష్పత్తి ప్రకారం బడ్జెట్ కేటాయింపులు జరగాలి. ఈ నిధులను మళ్లించడం, లేదా ఉపయోగించ కపోవడంపై నేరంగా పరిగణించబడాలి. కులగణన చేపట్టాలి., సాధారణ జనాభా గణనతోపాటు కులగణన కూడా చేపట్టాలి.

బోయినపల్లి వినోద్ కుమార్ రాజీనామా

- అదే బాటలో పలు కార్పొరేషన్ల చైర్మెన్లు



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో బీఆర్ఎస్ ఓడిపోయి...కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో ఇప్పటి వరకూ నామినేటెడ్ పోస్టుల్లో ఉన్నవారు, పలు కార్పొరేషన్ల చైర్మెన్లు తమ పదవులకు రాజీనామా చేశారు. రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ పదవికి బోయినపల్లి వినోద్ కుమార్ రాజీనామా చేశారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారికి సోమవారం ఆయన తన రాజీనామా లేఖను ఓఎస్డీ ద్వారా పంపారు. ఆయనతో పాటు తెలంగాణ రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ చైర్మెన్ డాక్టర్ ఆంజనేయ గౌడ్ తన పదవికి రాజీనామా చేశారు. ఆయన తన రాజీనామా పత్రాన్ని క్రీడలు యువజన పర్యాటక అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శికి అందజేశారు. తెలంగాణ బ్రాహ్మణ సంక్షేమ పరిషత్ వైస్ చైర్మెన్ పదవికి వనం జ్వాల నరసింహరావు రాజీనామా పత్రాన్ని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి సమర్పించారు. వీరితో పాటు తెలంగాణ రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మెన్ కోలేటి దామోదర్, తెలంగాణ గ్రంథాలయ సంస్థ చైర్మెన్ ఆయాచితం శ్రీధర్, రాష్ట్ర డెయిరీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ సోమ భరత్ కుమార్, తెలంగాణ సాహిత్య అకాడమీ చైర్మెన్ జూలూరి గౌరీ శంకర్, రాష్ట్ర కల్లుగీత కార్పొరేషన్ చైర్మెన్ పల్లె రవి కుమార్ గౌడ్, టీఎస్ ఫుడ్స్ కార్పొరేషన్ చైర్మెన్ మేడే రాజీవ్ సాగర్, గొర్రెలు, మేకల అభివృద్ధి సంస్థ చైర్మెన్ డా. దూదిమెట్ల బాలరాజు యాదవ్, టెక్స్‌టైల్ కార్పొరేషన్ చైర్మెన్ గూడూరు ప్రవీణ్, బేవరేజెస్ కార్పొరేషన్ చైర్మెన్ గజ్జెల నగేష్, ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ చైర్మెన్ అనిల్ కూర్మాచలం, ట్రైకార్ చైర్మెన్ రామచంద్ర నాయక్, గిరిజన ఆర్థిక సహకార సంస్థ చైర్మెన్ వలియా నాయక్, రాష్ట్ర వైద్య మౌలిక సదుపాయాల కల్పన సంస్థ చైర్మెన్ డాక్టర్ ఎర్రోళ్ల శ్రీనివాస్, పౌర సరఫరాల సంస్థ చైర్మెన్ రవీందర్ సింగ్, రాష్ట్ర టెక్నాలజీస్ సర్వీసెస్ చైర్మెన్ జగన్మోహన్ రావు రాజీనామా చేసిన వారిలో ఉన్నారు. ఇన్నాళ్లూ ప్రజలకు సేవ చేసేందుకు తమకు అవకాశమిచ్చినందుకు బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు. టీఎస్ జెన్కో, ట్రాన్స్ కో సీఎండీ డి.ప్రభాకర్ రావు, ప్రభుత్వ సలహాదారు రమణాచారి కూడా రాజీనామా చేసిన వారిలో ఉన్నారు.

ట్రక్కును ఢీకొట్టిన రాధికపూర్ ఎక్స్‌ప్రెస్..

ఇంజిన్‌లో చెలరేగిన మంటలు..!



కోల్‌కతా: పశ్చిమ బెంగాల్‌లో రాధికపూర్ ఎక్స్‌ప్రెస్ ట్రక్కును ఢీకొట్టింది. దీంతో రైలు పట్టాలు తప్పింది. ధూలియన్‌గంగ, బల్లాల్‌పూర్ స్టేషన్ల మధ్య వేకువ జామున ఒంటిగంట తర్వాత గంటలకు ఈ ఘటన జరిగింది. రైలు పట్టాలు తప్పగా.. ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. ఆ తర్వాత వెంటనే అప్రమత్తమైన సిబ్బంది బోగీల నుంచి ఇంజిన్‌ను వేరు చేసి మంటలను ఆర్పివేశారు. ఘటనకు సంబంధించి ఎలాంటి ప్రాణనష్టం జరిగినట్లు సమాచారం లేదు. ఈస్టర్న్ రైల్వే పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్ కౌశిక్ మిత్రా మాట్లాడుతూ ప్రమాదం గురించి తెల్లవారు జామున 1.15 గంటలకు సమాచారం వచ్చింది.

ట్రక్కును ఢీకొనడంతో రాధికపూర్ ఎక్స్‌ప్రెస్ పట్టాలు తప్పిందన్నారు. రైలు మంటలు చెలరేగడంతో అగ్నిమాపక సిబ్బంది వెంటనే స్థలానికి చేరుకొని చేరుకొని మంటలను ఆర్పివేశారన్నారు. ఘటనలో ఎవరికీ గాయాలు కాలేదని.. రైలులోని ప్రయాణికులను తరలించేందుకు ప్రత్యేక రైలును ఏర్పాటు చేశారన్నారు. ప్రమాదం తర్వాత ఆ మార్గంలో రైళ్ల రాకపోకలకు అంతరాయం కలిగింది.

కదులుతున్న రైలు నుంచి.. ప్రయాణికుడ్ని తోసేసిన టీటీఈ

కదులుతున్న రైలు నుంచి ఒక ప్రయాణికుడ్ని టీటీఈ బయటకు తోసేశాడు. దీంతో ఆ వ్యక్తి తీవ్రంగా గాయపడ్డాడు. బీహార్‌లోని సమస్తిపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. భాతర్ తికులియా గ్రామానికి చెందిన నవల్ ప్రసాద్, కోల్‌కతా వెళ్లేందుకు ఆదివారం ఉజియార్‌పూర్ రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. జనరల్ బోగిలో ప్రయాణం కోసం టిక్కెట్ తీసుకున్నాడు. అయితే రాక్సాల్-హౌరా మధ్య నడిచే మిథిలా ఎక్స్‌ప్రెస్‌లోని స్లీపర్ క్లాస్ కంపార్ట్‌మెంట్‌లోకి అతడు ఎక్కాడు. కాగా, ట్రైన్ టికెట్ ఎగ్జామినర్ (టీటీఈ) ఆ వ్యక్తిని టికెట్ అడిగాడు. నవల్ ప్రసాద్ వద్ద జనరల్ టికెట్ ఉండటంతో జరిమానా కట్టాలని లేదా స్లీపర్ బోగి నుంచి కిందకు దిగాలని చెప్పాడు. ఈ నేపథ్యంలో వారి మధ్య వాగ్వాదం జరిగింది. ఇంతలో ఆ రైలు స్టేషన్ నుంచి కదలడంతో నవల్ ప్రసాద్‌ను టీటీఈ బయటకు తోసేశాడు. దీంతో అతడు తీవ్రంగా గాయపడ్డాడు. మరోవైపు ఈ విషయం తెలుసుకున్న నవల్ ప్రసాద్ కుటుంబ సభ్యులు తొలుత అతడ్ని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం పాట్నా మెడికల్ కాలేజీ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నారు. ఈ సంఘటనపై దర్యాప్తు చేస్తున్నట్టు రైల్వే పోలీసులు తెలిపారు.

మళ్లీ ఉద్యోగంలోకి లచ్చిరెడ్డి

- నవీన్‌మిట్టల్‌కు రిపోర్ట్



నవతెలంగాణ-హైదరాబాద్

డిప్యూటీ కలెక్టర్, తెలంగాణ తహసీల్దార్ల అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు వి.లచ్చిరెడ్డి మళ్లీ ఉద్యోగంలో చేరారు. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుదీరనున్న నేపథ్యంలో సీసీఎల్ఏ నవీన్‌మిట్టల్‌ను లచ్చిరెడ్డి కలిసి రిపోర్ట్ చేశారు. రాష్ట్రంలో జరిగిన ఆర్టీసీ సమ్మెకు రెవెన్యూ ఉద్యోగ సంఘాల మద్దతు తెలిపిన సంగతి తెలిసిందే. ఈ నేపత్యంలో బీఆర్ఎస్ ప్రభుత్వం లచ్చిరెడ్డిపై కన్నెర్ర చేసింది. కీసర ఆర్డీవోగా ఉన్న లచ్చిరెడ్డిపై బదిలీ వేటు వేసింది. అంతటితో ఆగకుండా ఆయనపట్ల ప్రభుత్వం కక్ష్యపూరితంగా వ్యవహరించడంతో సమారు నాలుగేండ్లు విధులకు దూరంగా ఉన్న విషయం విదితమే. కొత్త ప్రభుత్వం వచ్చేవరకు డ్యూటీలో చేరకూడదనే పట్టుదలతో లచ్చిరెడ్డి ఉన్నారు. అసెంబ్లీ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో నూతన ప్రభుత్వం రానున్న తరుణంలో రెవెన్యూ ముఖ్యకార్యదర్శికి రిపోర్టు చేసి విధుల్లో చేరారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

గురువారం వరకు ఎస్సెస్సీ పరీక్షా ఫీజు గడువు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎస్సెస్సీ వార్షిక పరీక్షల ఫీజుల చెల్లింపునకు డిసెంబర్ 7 వరకు అపరాధ రుసుం లేకుండా చెల్లించవచ్చు. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల సంచాలకులు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. అభ్యర్థులు తమ ఫీజులను సంబంధిత హెడ్ మాస్టర్‌కు చెల్లించాల్సి ఉంటుంది. రూ.50 అపరాధ రుసుంతో డిసెంబర్ 14 నాటికి, రూ.200 అపరాధ రుసుంతో డిసెంబర్ 12 నాటికి, రూ.500తో జనవరి 3 నాటికి ఫీజులను చెల్లించవచ్చు.

27న సింగరేణి ఎన్నికలు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సింగరేణి కాలరీస్‌లో గుర్తింపు కార్మిక సంఘం ఎన్నికలకు తేదీ ఖరారైంది. ఈనెల 27న ఎన్నికలు నిర్వహిస్తామని డిప్యూటీ లేబర్ కమిషనర్, సింగరేణి ఎన్నికల అధికారి శ్రీనివాసులు తెలిపారు. కోర్టు ఆదేశాలతో ఈ ఎన్నికలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను గతంలోనే విడుదల చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో తాత్కాలికంగా ఎన్నికలను వాయిదా వేసినట్టు కార్మికశాఖ తెలిపింది. ఈ నేపథ్యంలో 27న ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించిన ఓటర్ల జాబితాను ఆయా కార్మిక సంఘాలకు అందచేసినట్టు అధికారులు తెలిపారు.

8 స్థానాల్లో గెలిచాం..

- ఓట్ల శాతం 14 శాతానికి పెంచుకున్నాం
- పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధమవుతాం : జి.కిషన్‌రెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో 8 స్థానాలను గెలిచామనీ, ఓట్ల శాతాన్ని ఏడు నుంచి 14 శాతానికి పెంచుకున్నామని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి చెప్పారు. సోమవారం హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో ఎంతో కష్టపడ్డామనీ, అయినా, అనుకున్న స్థాయిలో ఫలితాలు రాలేదని అన్నారు. జాతీయ నాయకత్వం వద్ద నియోజకవర్గం, మండల, బూత్ స్థాయి వారీగా సమీక్షించుకుంటామన్నారు. ఇప్పటి నుంచే తెలంగాణలో పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధమవుతామని చెప్పారు. రెండు రాష్ట్రాల్లో కాంగ్రెస్ నుంచి అధికారాన్ని కైవసం చేసుకున్నామనీ, మధ్యప్రదేశ్‌లో రెట్టింపు మెజార్టీ తమ పార్టీకి వచ్చిందని చెప్పారు. కామారెడ్డిలో ముఖ్యమంత్రి కేసీఆర్‌ని, కాబోయే సీఎం అని చెప్పుకుంటున్న రేవంత్ రెడ్డిని తమ అభ్యర్థి వెంకటరమణారెడ్డి ఓడించడం గొప్ప పరిణామం అన్నారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలకు ఇప్పటి నుంచే సన్నద్ధమవుతామని చెప్పారు. తాము గెలిచింది 8 స్థానాలే అయినప్పటికీ ప్రజలు తమకు 80 మంది సభ్యుల బలాన్ని ఇచ్చారన్నారు. అసెంబ్లీలో క్రియాశీలపాత్ర పోషిస్తామన్నారు. తమపై బురద జల్లిన కేసీఆర్ చివరకు ఫామ్‌హౌజ్‌కు వెళ్లారన్నారు. కేసీఆర్ ప్రభుత్వంపై తాము పోరాటం చేస్తే అంతిమంగా కాంగ్రెస్‌కు లాభం చేకూరిందన్నారు. తనను సొంత పార్టీ నాయకులే ఓడించారని బండి చేసిన వ్యాఖ్యలు తన దృష్టికి రాలేదన్నారు. కర్నాటక ఎన్నికలు, తమపై బురద జల్లడం, ఇతర కారణాల వల్ల ఓడిపోయామని చెప్పారు.





కమలంలో లొల్లి

రాజస్థాన్‌లో వసుంధర రాజే 'బల ప్రదర్శన'...

సచిన్‌పైలట్‌గా మార్చొదంటూ ఎమ్మెల్యేల ఆగ్రహం





జైపూర్ : ఐదు రాష్ట్రాలకు జరిగిన ఎన్నికల్లో సీఎం అభ్యర్థిని ప్రకటించ కుండానే.. బీజేపీ మూడు చోట్లా గెలిచింది. మార్పునకు పట్టం కట్టిన రాజస్థాన్‌లో ముఖ్య మంత్రి ఎన్నిక రగడగా వ మా ర ం తో ం ది . యూపీలో యోగిని సీఎం చేసినట్టు.. రాజస్థాన్‌లో నవా ప్రయోగం చేయాలని బీజేపీ భావిస్తోంది. దీనికి వ్యతిరేకంగా వసుంధర రాజే తన ఇంట్లో ఎమ్మెల్యేల సమావేశాన్ని ఏర్పాటు చేయటంతో.. కమలంలో లొల్లి పరాకాష్టకు చేరింది. బీజేపీ అంటే.. క్రమశిక్షణ ఉన్న పార్టీ అని, ఇలాంటి సంస్కృతిని ఎక్కువ కాలం సహించలేమని అధిష్టానం హెచ్చరికలు చేస్తోంది.

మరోవైపు అమాంతంగా 20 మంది ఎమ్మెల్యేలు వసుంధర రాజే ఇంటికి చేరుకోవటం హైకమాండ్‌ను కలవరపరుస్తోంది. వసుంధరకు సీఎంగా పట్టం కట్టేందుకు హైకమాండ్ నుంచి గ్రీన్ సిగ్నల్ వచ్చిందా.. లేక రాజస్థాన్ మాజీ సీఎం.. నిప్పులు చెరిగేందుకు సిద్ధమయ్యారా అనే చర్చ హాట్ హాట్‌గా సాగుతోంది. ఎందుకంటే కేంద్ర నాయకత్వం నుంచి గ్రీన్ సిగ్నల్ లేకుండా తన ఇంటి వద్ద ఎమ్మెల్యేల కవాతు నిర్వహించే దమ్ము, ధైర్యం బీజేపీలో ఏ నాయకుడికి లేదు. మరోవైపు సీఎం పదవికి మరో పోటీదారుగా భావిస్తున్న బాల్కనాథ్ ఢిల్లీ చేరుకున్నారు. ఇదిలా ఉంటే వసుంధర బీజేపీలో సచిన్ పైలట్ బాటలో పయనిస్తున్నారా? సచిన్ పైలట్ తన నాయకత్వంలోనే ఎన్నికలు జరిగాయని, కాంగ్రెస్ విజయానికి తానే కారణమని భావించారు. అయితే, ఆయనకు ఎప్పుడూ 20 మందికి పైగా ఎమ్మెల్యేల బహిరంగ మద్దతు లభించలేదు. సచిన్ పైలట్ కాంగ్రెస్‌లో అసమ్మతిగా మారి తన కెరీర్‌లో ఐదేండ్లు ఎలా గడిపారో ఆయనకు మాత్రమే తెలుసు.

వసుంధరకి ఎలాంటి ఆప్షన్స్ ఉన్నాయి?

పార్టీపై ఒత్తిడి తెచ్చే స్థాయికి వసుంధర తనను తాను తీసుకెళ్తే.. ఫలితం ఆమెకు అనుకూలంగా వస్తుందన్న ఆశ లేకపోలేదు. ప్రస్తుతం ఆమె ఇంటికి దాదాపు 20 మంది ఎమ్మెల్యేలు వచ్చినట్టు సమాచారం. ఆమె ఇంటికి చేరుకోవడానికి ధైర్యం చూపించిన ఎమ్మెల్యేలు వసుంధరకు గట్టి మద్దతుదారులేనన్నది నిజం. అయితే కాంగ్రెస్‌కు చెందిన 69 మంది ఎమ్మెల్యేలు కలిసి కూడా ఆమెకు మేలు చేయలేరు.

2024 లోక్‌సభ ఎన్నికలపై వసుంధర ఆశ

రాజస్థాన్‌లో వసుంధరకు ఇప్పటికీ విపరీతమైన ప్రజా మద్దతు ఉందనడంలో సందేహం లేదు. రాజస్థాన్‌లోని స్థానిక నాయకులలో ఆమె అత్యంత ప్రజాదరణ పొందిన మహిళా నేతగా రాణిస్తున్నారు. ర్యాలీలలో తమ సత్తా ఏంటో చూపారు. రాజ్‌పుత్ కుమార్తె, జాట్ కోడలు, గుర్జార్‌ల సమన్‌ల ఇమేజ్ కారణంగా, ఆమె ప్రతి తరగతిలోకి చొచ్చుకుపోయారు. ఈ కారణంగానే బీజేపీ హైకమాండ్ ఆమెకు పగ్గాలు ఇవ్వకపోగా, ఒంటరిగా ఉండేందుకు కూడా అనుమతించటం లేదు. అయితే ఈ ఎన్నికల్లో వసుంధరలో తన సొంత జిల్లాలో ఏమీ చేయలేకపోయానన్న ఆవేదన వ్యక్తమవుతోంది. ధోల్‌పూర్ జిల్లాలోని నాలుగు సీట్లలో ఒక్కటి కూడా బీజేపీ గెలవలేకపోయింది. అలా వసుంధర టీమ్‌లోని చాలా మంది ముఖ్యమైన నేతలు ఈ ఎన్నికలలో విజయం సాధించలేకపోయారు. వసుంధర ఒత్తిడి తెస్తే 2024లో జరిగే లోక్‌సభ ఎన్నికల వరకు రాజస్థాన్ అధికార బాధ్యతలను పార్టీ ఆమెకు అప్పగించే అవకాశం ఉంది. ఎందుకంటే ప్రస్తుతం బీజేపీ దృష్టి పూర్తిగా 2024 లోక్‌సభ ఎన్నికలపైనే ఉంది. అశోక్ గెహ్లాట్, సచిన్ పైలట్ మధ్య జరిగిన పోరుతో రాజస్థాన్‌లో కాంగ్రెస్ ఎలా చీలిపోయిందో, అదే విధంగా వసుంధర రాజే వల్ల బీజేపీ కూడా బలహీనపడాలని ఆ పార్టీ కోరుకోవడం లేదన్నట్టు సంకేతాలిస్తోంది.

వసుంధర బలప్రదర్శన ఎందుకు?

ఎమ్మెల్యేలు వసుంధర ఇంటికి చేరుకుని, ప్రెస్ ముందుకు వచ్చి వసుంధరను సీఎం చేయాలంటూ మాట్లాడుతున్న తీరు చూస్తుంటే ఆమె ఒత్తిడి రాజకీయాలు మొదలుపెట్టారని చెప్పొచ్చు. బీజేపీ నుంచి కొత్తగా ఎన్నికైన జహాజ్‌పూర్ ఎమ్మెల్యే గోపీచంద్ మీనా వసుంధర రాజేతో సమావేశమై.. ప్రజలు వసుంధర రాజేను ముఖ్యమంత్రిగా చూడాలను కుంటున్నారని అన్నారు. వసుంధర రాజేను కలిసేందుకు బీవర్ ఎమ్మెల్యే సురేష్ రావత్ కూడా వచ్చారు. వసుంధర ఇంతకుముందు చాలా బాగా పని చేశారని చెప్పుకొచ్చారు. అంతకుముందు జైపూర్‌లోని వసుంధర రాజే నివాసంలోకి అడుగుపెట్టిన బీజేపీ ఎమ్మెల్యే బహదూర్ సింగ్ కోలీ.. వసుంధర రాజే సీఎం కావాలని అంటూనే తాను కూడా పార్టీ నిర్ణయానికే కట్టుబడి ఉన్నానని , హైకమాండ్ తమ మాట వింటుందని చెప్పడం చర్చ నీయాంశమైంది.



పెరుగుతున్న జీఎస్‌టి వసూళ్లు

- నెలకు సగటున రూ.1.66 లక్ష కోట్లకు చేరిక
- మంత్రి సీతారామన్ వెల్లడి



న్యూఢిల్లీ : ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు వస్తు సేవల పన్ను (జిఎస్‌టి) వసూళ్లు నెలకు రూ.1.66 లక్షల కోట్లకు చేరాయని కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అన్నారు. సోమవారం పార్లమెంట్ శీతాకాల సమావేశాల ప్రారంభమైన సందర్భంగా లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నకు మంత్రి రాత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. 2017 జులైలో జిఎస్‌టి ప్రవేశపెట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది పన్ను వసూళ్లు పెరుగుతూనే వస్తున్నాయన్నారు. గడిచిన ఏప్రిల్ నుంచి ఇప్పటి వరకు ప్రతీ నెల రూ.1.50 లక్షల కోట్ల పైనా వసూళు జరుగుతున్నాయన్నారు. గతేడాది తో పోల్చితే 11 శాతం వృద్ధి చోటు చేసుకుంటుందన్నారు. 2022-23లో ప్రతీ నెల సగటున రూ.1.50 లక్షల కోట్లు, 2021-22లో రూ.1.23 లక్షల కోట్లు, 2020-21లో రూ.94,734 కోట్ల చొప్పున ప్రతీ నెల వసూళ్లు జరిగాయన్నారు.

కేంద్ర ఆర్థికశాఖ సహాయ మంత్రి పంకజ్ చౌదరి మరో ప్రశ్నకు సమాధానంగా చెబుతూ 2021-22లో 30 శాతం, 2022-23లో 22 శాతం స్థూల జిఎస్‌టి వసూళ్లు పెరిగాయన్నారు. వ్యాపారులు స్వయం మదింపు ప్రకారం జిఎస్‌టి చెల్లిస్తున్నారని అన్నారు. ఒకవేళ పన్నులు చెల్లించకున్నా.. తక్కువ చెల్లించినా సంబంధిత వ్యాపారులపై చర్యలు తీసుకునే అధికారం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు ఉందన్నారు. ప్రస్తుత ఏడాది నవంబర్‌లో దేశంలో రూ.1,67,929 కోట్ల వస్తు సేవల పన్నులు (జిఎస్‌టి) వసూళ్లయ్యాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే 15 శాతం పెరిగాయి. 2023-24లో జిఎస్‌టి వసూళ్లు రూ.1.60 లక్షల కోట్ల మార్కును దాటడం ఇది ఆరోసారి కావడం విశేషం. ఈ ఏడాది ఏప్రిల్ నెలలో రికార్డు స్థాయిలో రూ.1.87 లక్షల కోట్ల వసూళ్లు నమోదయ్యాయి.

స్పాటిఫైలో 17% ఉద్యోగులపై వేటు

న్యూఢిల్లీ : ప్రముఖ మ్యూజిక్ స్ట్రీమింగ్ వేదిక స్పాటిఫై 17 శాతం ఉద్యోగులను ఇంటికి పంపించనున్నట్లు ప్రకటించింది. ఈ ఏడాది జూన్‌లో 200 మందిని తొలగించిన సంస్థ మరోమారు ఉద్వాసనలకు సిద్ధం అవుతోంది. పొదుపు, వ్యయ నియంత్రణ చర్యల్లో భాగంగా సిబ్బందిపై వేటు వేయనున్నట్లు స్పాటిఫై సిఇఒ డేనియల్ ఏక్ తెలిపారు. తమ సంస్థ మెరుగ్గా పని చేస్తున్నప్పటికీ ప్రపంచ ఆర్థిక వ్యవస్థ గొప్పగా లేదని ఆందోళన వ్యక్తం చేశారు. వ్యాపారాన్ని పెంచుకునేందుకు అవసరమైన నిధుల సమీకరణ వంటి అంశాలు భారమయ్యాయని తెలిపారు. ఈ నేపథ్యంలోనే ఉద్యోగుల సంఖ్యను పునసమీక్షిస్తున్నామన్నారు. తమ భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా రాబోయే సవాళ్లను ఎదుర్కొనేలా తమ ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోవాల్సి వస్తుందన్నారు. సంస్థకు గొప్ప సేవలు అందించిన.. కష్టపడి పని చేసిన వారిని వదులు కోవాలంటే బాధగా ఉందన్నారు.

జనవరిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో

ముంబయి: ఇండియన్ డ్రగ్ మ్యానుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (ఐడిఎంఎ) వచ్చే నెలలో ముంబయిలో ఫార్మా లైవ్ ఎక్స్‌పో, సమ్మిట్‌ను నిర్వహించనున్నట్లు తెలిపింది. జనవరి 17-19 తేదీల్లో బాంబే ఎగ్జిబిషన్ సెంటర్‌లో జరగనున్న ఈ ప్రదర్శనకు 500 మంది ప్రదర్శకులు తమ 20,000 ఉత్పత్తులను ప్రదర్శించనున్నారని ఆ సంస్థ తెలిపింది. ఇందులో కేంద్ర ఔషధ శాఖ, ఫార్మెక్సిల్, ఎఫ్ఒపిఇ, ఎఫ్‌పిఎంఇ, బిడిఎంఎఐ తదితర సంస్థలు భాగస్వామ్యం కానున్నాయని ఆ వర్గాలు తెలిపాయి.

మళ్లీ పుంజుకుంటున్న బిట్ కాయిన్



వాషింగ్టన్ : క్రిప్టో కరెన్సీ బిట్ కాయిన్ మళ్లీ పుంజుకుంటుంది. తాజాగా 40వేల డాలర్లకు చేరింది. గతేడాది మే తర్వాత బిట్ కాయిన్ పెరగడం ఇదే తొలిసారి. వివిధ దేశాల కేంద్రీయ బ్యాంకుల ఆంక్షలు, ప్రభుత్వాల కఠిన నిర్ణయాలతో 2022లో బిట్ కాయిన్ భారీగా పతనాన్ని చవి చూసింది. ఇక ముందు కీలక వడ్డీరేట్లు పెంచే అవకాశం ఉండకపోవచ్చునని యుఎస్ ఫెడ్ రిజర్వ్ ప్రకటనకు తోడు ద్రవ్యోల్బణం కూడా కాస్త దిగి రావడంతో వచ్చే ఏడాది వడ్డీరేట్లలో కోత విధిస్తామని పేర్కొనడం బిట్ కాయిన్ పుంజుకోవడానికి మద్దతునిచ్చిందని నిపుణులు భావిస్తున్నారు. ఇంతకుముందు 2021 నవంబర్‌లో బిట్ కాయిన్ దాదాపు 69 వేల డాలర్ల ఆల్ టైం గరిష్ఠ స్థాయికి చేరుకుంది.

నగరంలో మహారాష్ట్ర టూరిజం రోడ్‌షో..



హైదరాబాద్ : మహారాష్ట్ర టూరిజం అండ్ ట్రావెల్ సోమ వారం హైదరాబాద్‌లో రోడ్‌షో నిర్వహించింది. తమ ప్రదర్శనకు భారీ స్పందన లభించిందని ఆ రాష్ట్ర పర్యాటక విభాగం కార్యదర్శి జయశ్రీ భోజ్ తెలిపారు. ఈ షోకు నగరంలోని పర్యాటక రంగంలోని ప్రముఖులు హాజరయ్యారని పేర్కొన్నారు. తమ రాష్ట్రంలో అనేక ఆధ్యాత్మిక కేంద్రాలు సహా ప్రకృతి అందాలు నెలువై ఉన్నాయన్నారు. అంతరాష్ట్ర పర్యాటకాన్ని ప్రోత్సహించాలనేదే తమ లక్ష్యమన్నారు. తాము దేశంలో నిర్వహిస్తున్న రోడ్‌షోలకు గొప్ప స్పందన లభిస్తుందన్నారు.

సెన్సెక్స్‌కు1383 పాయింట్ల లాభం

ముంబయి : మూడు రాష్ట్రాల్లో పెట్టుబడిదారి అనుకూల బిజెపి అధికారంలోకి రానున్న విశ్వాసంతో స్టాక్ మార్కెట్లు పరుగులు పెట్టాయి. కొనుగోళ్ల మద్దతుతో సోమవారం బిఎస్ఇ సెన్సెక్స్ 1384 పాయింట్లు పెరిగి 68,865 వద్ద ముగిసింది. ఉదయం 68,435 వద్ద ప్రారంభమైన సూచీ.. ఇంట్రాడేలో 68,918.22 వద్ద ఆల్‌టైం రికార్డు స్థాయికి చేరింది. కాగా.. ఎన్ఎస్ఇ నిఫ్టీ 418.90 పాయింట్లు పెరిగి 20,687 వద్ద ముగిసింది. సెన్సెక్స్-30లో టాటా మోటార్స్, విప్రో మినహా అన్ని సూచీలు లాభపడ్డాయి. ఐసిఐసిఐ బ్యాంక్, ఎస్‌బిఐ, ఎల్అండ్‌టి, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ఇండ్ బ్యాంక్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్స్ తదితర సూచీలు అధికంగా లాభపడిన వాటిలో ఉన్నాయి. బిఎస్ఇలో మదుపర్ల సంపద రూ.5 లక్షల కోట్లకు పైగా పెరిగింది.

ఆప్ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ ఎత్తివేత



నవతెలంగాణ- న్యూఢిల్లీ బ్యూరో

ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) రాజ్యసభ ఎంపీ రాఘవ్ చద్దాపై సస్పెన్షన్ వేటు ఎత్తి వేశారు. ఈ మేరకు సోమవారం రాజ్యసభ ఛైర్మెన్ జగ్‌దీప్ ధన్‌ఖర్ సస్పెన్షన్ రద్దు చేశారు. ఆయనపై ఉన్న సస్పెన్షన్‌ను ఎత్తివేయాలని బీజేపీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు ఒక తీర్మానాన్ని సభలో ప్రవేశపెట్టారు.

సభా కార్యక్రమాలకు హాజరు కాకుండా విధించిన సస్పెన్షన్ కారణంగా ఇంతవరకూ ఆయనకు పడిన శిక్ష సరిపోతుందని, సోమవారం నుంచి ఆయన సస్పెన్షన్ రద్దు చేసే విషయాన్ని సభ పరిశీలించాలని ఆ తీర్మానంలో ఆయన పేర్కొన్నారు. సస్పెన్షన్‌ను రద్దు చేయాలని రాజ్యసభ ఛైర్మెన్ తీసుకున్న నిర్ణయంపై రాఘవ్ చద్దా హర్షం వ్యక్తం చేశారు. 115 రోజుల సస్పెన్షన్ కాలంలో తనను ఆదరించి, ఆశీస్సులందించిన ప్రజలందరికీ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. తాను సాగిస్తున్న పోరాటానికి అందరూ ధైర్యమిచ్చారని అన్నారు. గత ఆగస్టు 11న రాఘవ్ చద్దా రాజ్యసభ నుంచి సస్పెండయ్యారు. దేశ రాజధాని ఢిల్లీ (సవరణ)-2023పై ప్రతిపాదిత సెలక్ట్ కమిటీకి అనుమతి తీసుకోకుండానే కొందరు సభ్యుల పేర్లను చేర్చినందుకు ఆయనపై సస్పెన్షన్ వేటు పడింది. రాజ్యసభ నేత పియూష్ గోయల్ ప్రవేశపెట్టిన తీర్మానాన్ని సభ మూజువాణి ఓటుతో ఆమోదించింది. దీనిపై సభా హక్కుల కమిటీ విచారణ జరిపి, నివేదిక ఇచ్చేంత వరకూ సస్పెన్షన్ కొనసాగుతుందని ఆయన ప్రకటించారు. ఈ నిర్ణయాన్ని రాఘవ్ చద్దా సుప్రీంకోర్టులో సవాలు చేశారు. బేషరతు క్షమాపణకు ఆయన అంగీకరించడంతో ఆయన క్షమాపణను సానుకూలంగా పరిశీలించాలని రాజ్యసభ ఛైర్మెన్‌కు అత్యున్నత న్యాయస్థానం సూచించింది.

శివరాజ్ క్యాబినెట్‌లో 12 మంది మంత్రుల ఓటమి



జైపూర్: మధ్యప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికలలో బీజేపీ గెలిచినా ..శివరాజ్ క్యాబినెట్‌లోని 12 మంది మంత్రులు ఓటమిపాల య్యారు. ఆ రాష్ట్ర హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా సహా క్యాబి నెట్‌లోని సీనియర్ మంత్రులు విజయాన్ని అందుకోలేక పోయారు. ఎన్నికల సంఘం లెక్కల ప్రకారం రాష్ట్రంలో 230 అసెంబ్లీ స్థానాలుండగా... 163 చోట్ల బీజేపీ అభ్యర్థులు గెలిచారు. కాంగ్రెస్ 66 సీట్లు మాత్రమే గెలుచుకుంది. అదే సమయంలో భారత్ ఆదివాసీ పార్టీకి ఒక స్థానం లభించింది. మధ్యప్రదేశ్‌లో అధికారాన్ని నిలబెట్టుకోవడంతో పాటు ఎమ్మెల్యేల సంఖ్యను పెంచుకున్నామని బీజేపీ సంబురాలు చేసుకుంటున్నా.. ఆ 12 మంది మంత్రుల ఓటమిని దిగ మింగుకోలేకపోతోంది.రాష్ట్ర హోం మంత్రి నరోత్తమ్ మిశ్రా కాంగ్రెస్ అభ్యర్థి రాజేంద్ర భారతిపై 7,742 ఓట్ల తేడాతో ఓటమిని చవిచూడాల్సి వచ్చింది.

ఓటమిని ఎదుర్కొన్న ఇతర ప్రముఖ మంత్రుల్లో అటర్ నుంచి అరవింద్ భడోరియా, హర్ది నుంచి కమల్ పటేల్ , బాలాఘాట్ నుంచి గౌరీశంకర్ బిసెన్ ఉన్నారు. వీరితో పాటు బద్వానీ నుంచి ప్రేమ్ సింగ్ పటేల్, బమోరీ నుంచి మహేంద్ర సింగ్ సిసోడియా, బద్నావర్ నుంచి రాజవర్ధన్ సింగ్ దత్తిగావ్, గ్వాలియర్ రూరల్ నుంచి భరత్ సింగ్ కుష్వాహా, అమర్పటన్ నుంచి రాంఖేలవన్ పటేల్, పోహ్రీ నుంచి సురేశ్ ధాకడ్, పార్శ్వం నుంచి రాంకిషోర్ కవ్రే ఓడి పోయిన మంత్రుల్లో ఉన్నారు. మరో మంత్రి, మాజీ ముఖ్యమంత్రి ఉమాభారతి మేనల్లుడు రాహుల్ సింగ్ లోధి ఖర్గాపూర్ నుంచి పరాజయం పాలయ్యారు. బీజేపీ అభ్యర్థి ఇమర్తి దేవి (సింధియా విధేయురాలు కూడా) దాబ్రా నుంచి కాంగ్రెస్ అభ్యర్థి సురేష్ రాజే చేతిలో 2,267 ఓట్ల తేడాతో ఓడిపోయారు. సాత్నా నుంచి బీజేపీ అభ్యర్థిగా బరిలోకి దిగిన గణేష్ సింగ్ 4,041 ఓట్ల తేడాతో కాంగ్రెస్ అభ్యర్థి సిద్ధార్థ్ సుఖ్‌లాల్ కుష్వాహా చేతిలో ఓడిపోయారు.

సీఎం రేసులో పలువురు...

ముఖ్యమంత్రి పదవికి రేసు మొదలైంది. కేంద్ర వ్యవ సాయశాఖ మంత్రి నరేంద్ర సింగ్ తోమర్, మోరెన్ జిల్లాలోని దిమాని అసెంబ్లీ స్థానం నుంచి బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ)కి చెందిన బల్బీర్ సింగ్ దండోటియాపై 24,461 ఓట్ల తేడాతో విజయం సాధించారు. మరో కేంద్ర మంత్రి ప్రహ్లాద్ పటేల్ కాంగ్రెస్‌కు చెందిన లఖన్ సింగ్ పటేల్‌ను 31,310 ఓట్ల తేడాతో ఓడించి నర్సింగ్‌పూర్ అసెంబ్లీ స్థానంలో గెలుపొందారు.ముఖ్యమంత్రి పదవికి మరో అభ్యర్థి, బీజేపీ జనరల్ సెక్రెటరీ కైలాశ్ విజయ వర్గియా కాంగ్రెస్ అభ్యర్థి , సిట్టింగ్ ఎమ్మెల్యే సంజయ్ శుక్లాను ఓడించారు.


ఇండోనేషియాలో పేలిన అగ్నిపర్వతం.. 11 మంది హైకర్లు మృతి



జకార్తా: పశ్చిమ ఇండోనేషియాలోని అగ్ని పర్వత్వం పేలడంతో 11 మంది హైకర్లు మరణించారు. మరో ముగ్గురిని సహాయక బృందాలు రక్షించినట్లు అధికారులు సోమవారం తెలిపారు. గల్లంతైన వారి ఆచూకీ కోసం గాలిస్తున్నట్లు వెల్లడించారు. సుమత్రా ద్వీపంలో 2,891 మీటర్లు (9,484 అడుగుల) ఎత్తులో ఉన్న మౌంట్ మరాపీ ఆదివారం విస్ఫోటనం చెందింది. అగ్ని పర్వతం నుండి ఎత్తులో మూడు వేల మీటర్ల ఎత్తులో బూడిద చిమ్మిన దృశ్యాలు మీడియాలో వైరలయ్యాయి. సమీప గ్రామాలపై బురద ప్రవహించినట్లు అధికారులు తెలిపారు. సోమవారం ఉదయం ఈ పర్వతంపై మొత్తం 75 మంది ట్రెక్కింగ్ వెళ్లినట్లు పదాంగ్ సెర్చ్ అండ్ రెస్క్యూ ఏజెన్సీ అధ్యక్షుడు అబ్దుల్ మాలిక్ వెల్లడించారు. వీరిలో 11 మంది పర్యాటకులు మరణించినట్లు నిర్ధారించారు. 12 మంది గల్లంతు కాగా, మరో 49 మంది పర్వతం నుండి కిందకి దిగారని, వారిని ఆస్పత్రికి తరలించినట్లు చెప్పారు. అగ్నిపర్వతం వద్ద కాలిన గాయాలతో ముగ్గురు కనిపించారని, వారి పరిస్థితి ఆందోళనకరంగా ఉందని మాలిక్ వివరించారు.

ఇప్పటికీ విస్ఫోటనం కొనసాగుతోందని, దీంతో సహాయక చర్యలకు ఆటంకం కలుగుతోందని అన్నారు. అగ్నిపర్వతం నుండి పొగ, బూడిద సమీప ప్రాంతాలను కమ్మేశాయని చెప్పారు. విస్ఫోటనం తర్వాత బూడిద వర్షం కురిసిందని మౌంట్ మారాపి మానిటరింగ్ స్టేషన్‌లోని అధికారి అహ్మద్ రిఫాండి తెలిపారు. 10,000 కన్నా ఎక్కువ జనాభా ఉన్న పశ్చిమ సుమత్రాలోని మూడవ అతిపెద్ద నగరమైన బుకిట్టింగీని కూడా బూడిద కమ్మేసిందని అన్నారు. గ్రామస్తులకు మాస్కులు అందించామని, ఇళ్లలోనే ఉండాల్సిందిగా ఆదేశించినట్లు స్థానిక విపత్తు ఏజన్సీ అధికారి అడే సెటియావాన్ ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఇండోనేషియా ద్వీప సమూహం పసిఫిక్ రింగ్ ఆఫ్ ఫైర్‌లో ఉందని, ఖండాల ప్లేట్ల కదలిక కారణంగా ఈ ప్రాంతంలో తరుచూ అగ్నిపర్వతాల విస్ఫోటనం, భూకంపం సంభవిస్తుంటాయి. ఆగ్నేయాసియా దేశంలో సుమారు 130 క్రియాశీల అగ్నిపర్వతాలు ఉన్నాయి.





యూనివర్శిటీ, కళాశాలల్లో మోడీ సెల్ఫీపాయింట్ యూజీసీ ఉత్తర్వులు ఉపసంహరించుకోవాలి

- సీపీఐ(ఎం)ఎంపీ వి.శివదాసన్



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశంలోని యూనివర్శిటీలు, కళాశాలల్లో ప్రధాని నరేంద్ర మోడీ ఫొటోతో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయాలన్న యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్ (యూజీసీ) ప్రతిపాదన ఉపసం హరించుకోవాలని సీపీఐ(ఎం) ఎంపీ వి.శివదాసన్ డిమాండ్ చేశారు. ఈ ప్రతిపాదన దేశంలోని ఉన్నత విద్యా రంగాన్ని అవమానించడమేనని అన్నారు. సంకుచిత రాజకీయ ప్రచారానికి విద్యార్థులను సాధనాలుగా మార్చే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. యూజీసీ వంటి ముఖ్య సంస్థల సారథ్యంలో ఇలాంటి ఉత్తర్వులిచ్చే వ్యక్తులుండడం దేశ ప్రయోజనాలకు మేలు చేయదని పేర్కొన్నారు. ఈ ఉత్తర్వును ఉప సంహరించుకునేలా జోక్యం చేసుకోవాలని ప్రధాని మోడీకి ఆయన లేఖ రాశారు.

'ఓటుకు నోటు' కేసు విచారణ జనవరికి వాయిదా

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

తెలుగు రాష్ట్రాల్లో సంచలనం సృష్టించిన ఓటుకు నోటు కేసు విచారణను సుప్రీంకోర్టు జనవరి నెలకు వాయిదా వేసింది. 'ఓటుకు నోటు' కేసు నుంచి తనను తప్పించాలంటూ మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఇటీవల విచారణ సందర్భంగా రేవంత్ వేసిన రెండు పిటిషన్లను కొట్టేసిన సుప్రీంకోర్టు ధర్మాసనం, వెంకట వీరయ్య పిటిషన్‌ను వాయిదా వేసింది. ఈ పిటిషన్ సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టితో కూడిన ద్విసభ్య ధర్మాసనం ముందు విచారణకు వచ్చింది.

పిటిషనర్ తరపున సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, తెలంగాణ ప్రభుత్వం తరపు స్టాండింగ్ కౌన్సిల్ శ్రీహర్ష పిచారాలు హాజరయ్యారు. ప్రస్తుతం తన ఆరోగ్యం బాగాలేనందున వాదనలు కొనసాగించలేనని సిద్ధార్థ లూథ్రా కోర్టుకు నివేదించారు. అందువల్ల ఈ పిటిషన్ తో పాటు దీనికి అనుబంధంగా మరో పిటిషన్ విచారణను వాయిదా వేయాలని అభ్యర్థించారు. అయితే జనవరిలో విచారణ చేపట్టేందుకు జస్టిస్ సంజీవ్ ఖన్నా అంగీకారం తెలపగా.. జనవరి 6 కాకుండా మరే ఇతర రోజైన విచారణ చేపట్టాలని మరోసారి కోరారు. దీనిపై సానుకూలంగా స్పందించిన ధర్మాసనం కేసు విచారణను జనవరి నెలకు వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.

ఉమ్మడి ఆస్తుల విభజన జాప్యంపై... దాఖలైన పిటిషన్‌పై విచారణ మార్చికి వాయిదా



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రెండు తెలుగు రాష్ట్రాల మధ్య ఉమ్మడి ఆస్తుల విభజనలో జాప్యంపై దాఖలైన పిటిషన్‌పై విచారణను సుప్రీంకోర్టు వచ్చే ఏడాది మార్చికి వాయిదా వేసింది. ఆస్తుల విభజన వ్యవహారంలో జాప్యంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇప్పటికే ఈ పిటిషన్‌ను విచారించిన ధర్మాసనం కేంద్రానికి నోటీసులు జారీ చేసింది. కాగా మరోసారి ఈ పిటిషన్‌ను సోమవారం జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ ఎస్.వి.ఎన్.భట్టితో కూడిన ధర్మాసనం ముందుకు వచ్చింది. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కేంద్రం తరపు హాజరైన న్యాయవాదులు ఈ సందర్భంగా పలు అంశాలను ప్రస్తావించారు. అన్ని అంశాలను పరిగణలోకి తీసుకొన్న ధర్మాసనం... వివిధ అంశాల రీత్యా ఈ పిటిషన్ పై తదుపరి విచారణను మార్చికి వాయిదా వేస్తున్నట్లు వెల్లడించింది.




అంతరిక్షంలో స్కైడైవ్ చేస్తా

'మీ భయాన్ని జయిస్తే మీరు ఏదైనా సాధించగలరు' అంటారు మానసిక నిపుణులు. కానీ ఆమె తనలోని భయాన్ని జయించడమే కాదు ఇప్పటి వరకు ఏ మహిళా వెళ్ళని చోటుకు వెళ్ళింది. ఉత్తర ధ్రువం.. దక్షిణ ధ్రువం.. ఎవరెస్ట్ శిఖరం మీదుగా స్కైడైవ్ చేసిన మొదటి మహిళగా శీతల్ మహాజన్ ప్రపంచ రికార్డును సొంతం చేసుకుంది. ఆమె పరిచయం నేటి మానవిలో...

నలభై ఏండ్లు దాటిన స్కైడైవర్ శీతల్ మహాజన్ ఇటీవలె ఎవరెస్ట్ పర్వతం ముందు 21,500 అడుగుల ఎత్తు నుండి హెలికాప్టర్ నుండి దూకింది. ప్రపంచంలోనే ఇలాంటి సాహసం చేసిన మొదటి మహిళగా చరిత్రలో నిలిచిపోయింది. ప్రపంచంలోనే ఉత్తర ధ్రువం, దక్షిణ ధృవం, ఎవరెస్ట్ పర్వతం అనే మూడు ధ్రువాలపై స్కైడైవ్ చేసిన మొదటి మహిళ కూడా మహాజన్ మాత్రమే. సాహసం చేసిన మూడు రోజుల్లోనే ఎన్నో జాతీయ, ప్రపంచ రికార్డులు అందుకుంది. 2006లోనే మహాజన్ దక్షిణ ధ్రువంపై స్కైడైవింగ్ పూర్తి చేసింది. అయితే ఎవరెస్ట్ పర్వతం అప్పటికి ఇంకా చేరుకోలేదు. ఆమె మొత్తం ఏడు ఖండాల్లో స్కైడైవ్‌కు వెళ్లింది. 2008లో వివాహం చేసుకుంది. ఏడాది తర్వాత కవల పిల్లలకు జన్మనించింది. ఎవరెస్ట్ స్కైడైవ్ ఒక్కటి ఆమెకు అసంపూర్తిగా మిగిలిపోయింది. అయితే అదేమీ ఆమెకు కష్టమైనది కాదు.

కలను సాకారం చేసుకోడానికి

'గత ఏడాదే నేను దీన్ని ప్రయత్నించాలని అనుకున్నాను. ఇప్పటికే ఓ మహిళ ఎవరెస్ట్ పర్వతం, దక్షిణ ధ్రువాన్ని పూర్తి చేసింది. ఉత్తర ధ్రువం మాత్రమే మిగిలి ఉంది. ఇది మూడు ధృవాల మీదుగా స్కైడైవింగ్ చేయాలనే నా కలను సాకారం చేసుకోవడానికి కృషి చేయడానికి నన్ను ప్రేరేపించింది' అని మహాజన్ అన్నది. డైవ్ చేయాలంటే రూ. 65 లక్షలకు పైగా ఖర్చు అవుతుంది. దీని కోసం 200 కంపెనీలను సంప్రదించింది. కొన్ని స్పాన్సర్‌షిప్‌లను అందుకుంది. ఆ ఖర్చులో 20శాతం మాత్రమే ఆమె వద్ద ఉన్నాయి. మిగిలినది రిలయన్స్ ఫౌండేషన్ అందించింది.

ఆకాశమే హద్దుగా

నవంబర్ 7న మహాజన్ బృందం ఎవరెస్ట్ ప్రాంతంలోని లుక్లా, ఫాడ్‌కింగ్, నామ్‌చే బజార్‌కి ఎక్కి స్యాంగ్‌బోచే విమానాశ్రయానికి చేరుకున్నారు. నవంబర్ 11న మహాజన్ తన మొదటి పారాచూట్ జంప్‌ను 5000 అడుగుల నేల స్థాయి (ఏజీఎల్)/17,500 అడుగుల నుండి పూర్తి చేసి నేపాల్‌లోని స్యాంగ్‌బోచే విమానాశ్రయంలో 12,500 అడుగుల వద్ద ల్యాండింగ్ చేసింది. ఈ జంప్‌లో న్యూజిలాండ్‌కు చెందిన లెజెండరీ స్కైడైవర్ వెండి స్మిత్ విమానం లోపల ఆమెకు గైడ్‌గా ఉన్నారు. అంతే పోల్ ఛాలెంజ్‌ను పూర్తి చేసి రెండు జాతీయ రికార్డులను సాధించిన ప్రపంచంలోనే మొదటి మహిళగా నిలిచింది. మరుసటి రోజు మహాజన్ 8,000 అడుగుల నుండి స్యాంగ్‌బోచే విమానాశ్రయంలో భారత జెండాతో దూకింది. అలా చేసిన మొదటి భారతీయ మహిళ ఈమెనే. నవంబర్ 13న 23,000 అడుగుల నుండి అమడబ్లామ్ మౌంటెన్ బేస్ క్యాంప్ వద్ద ఒక జంప్ చేసి 4600/1509 1 అడుగుల వద్ద దిగింది. ఈ జంప్‌లో ఫ్రాన్స్‌కు చెందిన ప్రఖ్యాత స్కైడైవర్ పాల్ హెన్రీ డి బేరే గైడ్‌గా ఉన్నాడు. తర్వాత ఎవరెస్ట్ పర్వతం ముందు 21,500 అడుగుల నుండి తన జీవితంలో అత్యుత్తమ జంప్‌ని ప్రదర్శించింది. కాలా పత్తర్ వద్ద 17,444 అడుగులు / 5,317 మీ ఎత్తులో ల్యాండ్ అయింది. అత్యధిక ఎత్తులో స్కైడైవింగ్ ల్యాండింగ్ చేసిన మహిళగా ఆమె జాతీయ, ప్రపంచ రికార్డులను సాధించింది.



విజయం సాధించాలనే సంకల్పం

'ఇప్పటివరకు నేను చేసిన జంప్‌లలో ఇది భయంకరమైనది. ఈ ప్రాంతంలో హైపోక్సియా, స్కైడైవింగ్ మరణాల గురించి చాలా కథలు విన్నాను. ఈ సాహసం చేసేటపుడు నాకు తగినంత ఆక్సిజన్ అందని క్షణాన్ని కూడా అనుభవించాను. కానీ అంతా బాగానే ఉంది. పారాచూట్ తెరుచుకుం టుందా లేదా అని కంగారు పడితే అది మనలోని భయాన్ని మరింత పెంచుతుంది' అంటూ ఆమె జతచేస్తుంది. అయితే భయంతో పాటు ఆమె జయించవలసింది మరొకటి ఉంది. భారతీయ మహిళలు అవకాశం కల్పిస్తే వారు తలపెట్టినది ఏదైనా చేయగలరని నిరూపించాలనే సంకల్పం. శీతల్ లాంటి క్రీడాకారులు రాబోయే తరాలకు గొప్ప స్ఫూర్తిగా నిలుస్తారు.



ఒబేర్ చిత్రాన్ని చూసి

శీతల్ స్వస్థలం పూణే. ఆమె తన స్నేహితురాలి సోదరుడితో పాటు, భారత వైమానిక దళ అధికారి కమల్ సింగ్ ఓబెర్‌ను కలవడం ఆమెలో స్కైడైవింగ్ పట్ల ఆసక్తి, ప్రేమను రేకెత్తించాయి. 'ఆ రోజు తన సోదరుడు స్కైడైవింగ్‌కు వెళ్తున్నాడని ఆమె నాకు చెప్పింది. అదేమిటో అప్పటి వరకు నాకు తెలీదు. ఆమెతో వెళ్ళి దాన్ని చూశాను. నాకు చాలా బాగా అనిపించింది' అంటూ ఆమె స్కైడైవింగ్‌పై ఆసక్తి కలిగిన రోజులను గుర్తు చేసుకుంది. తర్వాత ఉత్తర, దక్షిణ ధృవాల మీదుగా స్కైడైవ్ చేసిన మొదటి భారతీయుడైన ఒబెర్ చిత్రాన్ని వార్తాపత్రిక మొదటి పేజీలో చూసింది. 'అప్పటి నుండి నేను అతన్ని చాలా సార్లు కలుసుకున్నాను. అతను నన్ను కొన్ని కార్యక్రమాలకు ఆహ్వానించాడు. 2004లో నేను నా మొదటి స్కైడైవ్ ఉత్తర ధ్రువంపై చేసాను. అది కూడా ఎలాంటి శిక్షణ లేకుండా' అని ఆమె చెప్పింది.

తదుపరి లక్ష్యం

'2025లో జరిగే ఛాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు నాయకత్వం వహించాలన్నది నా కల' అంటున్నారు శీతల్. ఇప్పటి వరకు ఆమె 25 జాతీయ రికార్డులు, రెండు ఆసియా రికార్డులు, ఎనిమిది ప్రపంచ రికార్డులు సాధించారు. అంతే కాదు ఈమె పద్మశ్రీ అవార్డు గ్రహీత కూడా. 'అంతరిక్షంలో స్కైడైవ్ చేసిన మొదటి మహిళ కావాలని నేను కోరుకుంటు న్నాను. వచ్చే రెండేండ్లలో దీన్ని సాధించాలని ఆశిస్తున్నాను. స్కైడైవింగ్‌ను క్రీడగా లేదా సాహసంగా చేయాలనే ఆసక్తి ఉన్నవారు ముందుగా మీలోని భయాన్ని ఎదుర్కోవాలి. మీ పరిమితులను పరీక్షించుకోవాలి' అంటుంది శీతల్..

పిల్లలు పుట్టిన తర్వాత

తల్లిదండ్రులు తన ఆలోచనను అంగీకరించడానికి కొంత సమయం పట్టింది. వాళ్ళు ఒప్పుకున్న తర్వాత టాటా మోటార్స్‌లో పని చేస్తున్న తండ్రి ఆమె కోసం తన కంపెనీ నుండి కొంత స్పాన్సర్‌షిప్ పొందాడు. మిగిలిన ఖర్చును భరించడానికి అతను అప్పు తీసుకున్నాడు. శీతల్ యుఎస్ నుండి స్కైడైవింగ్ శిక్షణ తీసుకుంది. పెండ్లయి కవలలు పుట్టిన తర్వాత శీతల్‌కు ఇక విశ్రాంతి లభించిందని అందరూ అనుకున్నారు. కానీ అభిరుచి ఆమెను ఆగనీయలేదు. తన పిల్లలకు ఏడాది నిండిన తర్వాత స్కైడైవింగ్ తిరిగి ప్రారంభించింది. ఈసారి తన భర్తను కూడా కలుపుకుంది. అతనితో కలిసి 57 జంప్‌లను పూర్తి చేసింది. ఇలా కలిసి స్కైడైవింగ్ చేసిన మొదటి భారతీయ జంటగా కూడా వీరి నిలిచారు.



ఇలా నిల్వ చేద్దాం...

ప్రతి రోజూ కూరగాయల కోసం వెళ్ళే పరిస్థితి లేక వారానికి సరిపడా ఒక్కసారే తెచ్చిపెట్టుకుం టుంటాం. అయితే వీటిని సరిగ్గా నిల్వ చేయకపోతే చాలావరకు పాడైపోతుంటాయి. ఫ్రిజ్ ఉన్నాసరే ఒక్కో సారి ఈ వృథాని ఆపలేకపోతాం. అలా జరగకుండా ఉండాలంటే ఈ జాగ్రత్తలు తీసుకోండి..

- సాధారణంగా కూరగాయల్ని జాగ్రత్తగా చూసే కొంటాం. అయినా ఒక్కోసారి మన చూపు దాటుకుని పుచ్చులు వచ్చేస్తాయి. అలా పాడైన వాటిని గుర్తిస్తే వెంటనే వేరు చేయండి. ఫ్రిజ్‌లో పెట్టకుండా బయటే ఉంచండి. కుళ్లిపోయినంత మేరకు తీసేసి మొదట వాటినే వండటానికి ఉపయోగించుకుంటే మంచిది.
- టొమాటో, క్యాప్సికం, కీరదోస, బీన్స్ వంటి వాటిని ఫ్రిజ్‌లో కంటే బయట ఉంచ డమే మేలు. లేకుంటే అవి రుచిని కోల్పోవడమే కాకుండా వాటిపైన బూడిదరంగు మచ్చల్లా వచ్చేస్తాయి. ఆలూ ఎండలోనే ఉంచండి. లేకపోతే వాటికి మొలకలొస్తాయి.
- పుట్టగొడుగుల్ని కొన్న వెంటనే ప్లాస్టిక్ సంచీ నుంచి వేరు చేసి బ్రౌన్ పేపర్ బ్యాగ్‌లో పెట్టి ఫ్రిజ్‌లో కాకుండా భద్ర పరచాలి. ఇలా చేస్తే ఎక్కువకాలం తాజాగా ఉంటాయి.
- క్యాబేజీని ఫ్రిజ్లో ఉంచితే వారం పాటు తాజాగా ఉంచగలుగుతాం. వెల్లుల్లిని చీకటిగా ఉండే చల్లటి పొడి వాతావరణంలో ఉంచాలి.
- కొత్తిమీరా, కరివేపాకు వంటి వాటిని గాలిచొరబడని డబ్బాల్లో ఉంచి ఫ్రిజ్‌లో పెడితే ఎక్కువ రోజులు తాజాగా ఉంటాయి.

ఇట్ల చేద్దాం



పుస్తకాలకి పురుగులు, చీడ పట్టకుండా ఉండాలంటే.. వాటి మధ్య చిన్న గంధపు ముక్కను పెట్టాలి. లేదంటే అల్మారా అరల్లో గంధపు పొడిని చల్లాలి.

ఓవర్ టు ఢిల్లీ..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపినట్టు తెలిసింది. ఆ తీర్మానాన్ని అధిష్టానికి పంపించారు. సీఎం అభ్యర్థి పేరు ఖరారు అవుతుందనే ఉద్దేశ్యంతో సోమవారం రాత్రి ఎనిమిదిన్నర గంటలకు ప్రమాణ స్వీకారానికి ముహూర్తం నిర్ణయించారు. కార్యక్రమం కోసం అవసరమైన కుర్చీలు, టెంట్లు, సహా ఇతరత్రా సామగ్రిని రాజ్‌భవన్‌కు తరలించారు. సాధారణ పరిపాలనా శాఖ, ఆర్‌అండ్‌బీ, జీహెచ్‌ఎంసీ సహా ఇతర శాఖల అధికారులు అవసరమైన కసరత్తు చేశారు. రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి కూడా గెలిచిన ఎమ్మెల్యేల జాబితాను గవర్నర్‌కు అందజేశారు. ఆ వెంటనే గజిట్ నోటిఫికేషన్ కూడా విడుదలైంది. అనుహ్యంగా సీఎం ఆశావహులు మొండికేయడంతో ఢిల్లీలో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారు. డీకే శివకుమార్, పరిశీలకులు హుటాహుటిన ప్రత్యేక విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్లారు. ఏఐసీసీ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే, అగ్రనేతలు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీతో సమావేశం కానున్నారు. ఈనేపథ్యంలో రేవంత్‌రెడ్డితోపాటు సీఎం పదవి ఆశిస్తున్న ఆశావాహులు కూడా మంగళవారం ఢిల్లీకి వెళ్లే అవకాశం ఉందని తెలిసింది. వీరందరితో చర్చించాకే ముఖ్యమంత్రి అభ్యర్థి పేరును ఖరారు చేసే అవకాశాలు ఉన్నాయి. అధిష్టానం నుంచి ప్రకటన వచ్చాకే గవర్నర్‌ను కాంగ్రెస్ నేతలు కలవనున్నట్టు తెలుస్తోంది. అప్పుడే సీఎం ప్రమాణ స్వీకారంపై స్పష్టత రానుంది. అధిష్టానం నిర్ణయం కోసం కాంగ్రెస్ ఎమ్మెల్యేలు వేచిచూస్తున్నారు. మరోవైపు, సీఎం ప్రమాణస్వీకారం కోసం రాజ్ భవన్‌లో ఏర్పాట్లు పూర్తయ్యాయి. ఇవాళే ప్రమాణ స్వీకారం ఉండవచ్చున్న సమాచారం నేపథ్యంలో రాజ్‌భవన్ వర్గాలు ఏర్పాట్లు పూర్తి చేశారు. కానీ మారిన పరిస్థితుల నేపథ్యంలో ఈనెల 9న సీఎం, మంత్రులు ప్రమాణ స్వీకారం చేయనున్నట్టు పార్టీ వర్గాలు తెలిపాయి.

ప్రసార మాధ్యమాల్లో వస్తున్నది ఉహాగానాలే : మల్లు భట్టి విక్రమార్క

ప్రస్తుతం ప్రసార మాధ్యమాల్లో వస్తున్న వివిధ కథనాలన్నీ ఉహాగానాలు మాత్రమేననీ, వాటిని ఎవరూ నమ్మొద్దని సీఎల్పీ మాజీ నేత మల్లు భట్టి విక్రమార్క ఒక ప్రకటనలో కోరారు. సీఎల్పీ నేత ఎంపిక బాధ్యతను పార్టీ అధిష్టానానికి అప్పగిస్తూ ఏకవాక్య తీర్మానం చేసినట్టు తెలిపారు. పార్టీ అధిష్టానం సీఎల్పీ నాయకుడిని ప్రకటిస్తుందని పేర్కొన్నారు.

కేటీఆర్ మీటింగ్‌కు ఆ నలుగురు డుమ్మా..!

(మొదటిపేజీ తరువాయి)

కారు జోరే కొనసాగింది. జిల్లాలోని ఐదు నియోజవర్గాల్లోనూ బీఆర్‌ఎస్ అభ్యర్థులే విజయ కేతనం ఎగరేశారు. కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి, మేడ్చల్ నియోజకవర్గాల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేలు గెలుపొందగా.. మల్కాజిగిరి, ఉప్పల్ నుంచి కొత్త వారు అసెంబ్లీకి వెళ్లనున్నారు. రాష్ట్రంలో బీఆర్‌ఎస్ అధికారం కోల్పోవడంతో ఈ ఐదుగురు ఎమ్మెల్యేలు అంతర్మథనంలో పడ్డారు. మంత్రి పదవిపై గంపెడాశలు పెట్టుకున్న సీనియర్లకు సైతం నిరాశే మిగిలింది. మొదటిసారి అసెంబ్లీలో అడుగుపెట్టనున్న ఇద్దరు కొత్త వారు సైతం ప్రతిపక్షంలోనే కొనసాగాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇదే సందర్భంలో అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమికి గల కారణాలు, భవిష్యత్ ప్రణాళికపై బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆ పార్టీ ఎమ్మెల్యేలతో తెలంగాణ భవన్‌లో సోమవారం సమావేశమయ్యారు. ఈ సమావేశానికి జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు హాజరు కాకపోవడంతో వారు పార్టీ మారుతున్నట్టు సోషల్ మీడియాలో పుకార్లు షికారు చేశాయి. జిల్లాలో సైతం జోరుగా ప్రచారం జరిగింది. కాంగ్రెస్‌లోకి వెళ్లేందుకు పావులు కదుపుతున్నట్టు చర్చ నడిచింది. దీన్ని వారు తీవ్రంగా ఖండించారు. కాగా పలువురు ఎమ్మెల్యేలు, మాజీ మంత్రులు సీఎం కేసీఆర్‌ను ఫాంహౌస్‌లో కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఓటమికి గల కారణాలపై చర్చించినట్టు సమాచారం.

ఆ వార్తలను ఖండిస్తున్నా : మల్లారెడ్డి

పలు వార్తా పత్రికల్లో తనపై వస్తున్న వార్తలను ఖండిస్తున్నట్టు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి చెప్పారు. తాను పార్టీ మారుతున్నట్లు వస్తున్న వార్తలపై మల్లారెడ్డి స్పందించారు. తాను ఎప్పుడూ బీఆర్‌ఎస్, కేసీఆర్‌తోనే ఉంటానని తెలిపారు. తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను బీఆర్‌ఎస్ కుటుంబ సభ్యులు, పార్టీ శ్రేణులు, నాయకులు నమ్మొద్దని చెప్పారు.

తప్పుడు ప్రచారాలను నమ్మొద్దు : మర్రి రాజశేఖర్‌రెడ్డి

తనపై వస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశానికి ఆయన హాజరు కాకపోవడంతో పార్టీ మారుతున్నట్టు వస్తున్న వార్తలపై ఆయన స్పందించారు. తాను ఎప్పుడూ బీఆర్‌ఎస్, కేసీఆర్, కేటీఆర్ తోనే ఉంటానని స్పష్టం చేశారు.

పెరిగిన నేరాలు

(మొదటిపేజీ తరువాయి)

56,653 మంది హఠాత్తుగా చనిపోయారు. వీరిలో గుండెపోటు కారణంగా 32,410 మంది ప్రాణాలు కోల్పోగా 24,243 మరణాలకు వేర్వేరు కారణాలు ఉన్నాయి. 45-60 సంవత్సరాల మధ్య వయస్కులు ఎక్కువగా...అంటే 19,456 మంది కన్నుమూశారు. భారత వైద్య పరిశోధనా మండలి, రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా అధ్యయనం ప్రకారం ప్రపంచంలో గుండె జబ్బులతో బాధపడుతున్న వారిలో 60% మంది మన దేశంలోనే ఉన్నారు.

ఈ మరణాలూ అధికమే

ఇక ఆత్మహత్యలకు పాల్పడిన వారి సంఖ్య 2021తో పోలిస్తే గత సంవత్సరం 1,64,033 నుంచి 1,70,924కు పెరిగింది. ఇదే కాలంలో ప్రమాద మరణాల సంఖ్య 3,97,530 నుంచి 4,30,504కు పెరిగింది. భారత చరిత్రలో ఆత్మహత్యల రేటు 2021లోనే అత్యధికంగా నమోదైంది. ఆ సంవత్సరం ప్రతి లక్ష మందిలో 12 మంది బలవన్మరణానికి పాల్పడ్డారు. అయితే ఈ సంఖ్య ఇంకా ఎక్కువగానే ఉండవచ్చునని అంచనా. ఎందుకంటే ఆత్మహత్యల కేసులు పూర్తి స్థాయిలో వెలుగు చూడకపోవడానికి అనేక కారణాలు ఉన్నాయి. మరణధృవ పత్రం లభించకపోవడం, మానసిక ఆరోగ్యానికి సంబంధించిన వాస్తవాలు బయటపెట్టకపోవడం, ఆత్మహత్యల సమాచారాన్ని వెల్లడించకపోవడం, ఆత్మహత్య చేసుకుంటే బీమా సొమ్ము అందకపోవడం వంటి కారణాల రీత్యా కేసులు పెద్దగా బయటపడడం లేదు.

2021లో అత్యధికం

గత సంవత్సరంలో మహిళలపై నేరాలకు సంబంధించి కనీసం 4.45,256 కేసులు నమోదయ్యాయి. 2021తో పోలిస్తే ఇది 4% ఎక్కువ. వీటిలో భర్త లేదా అతని బంధువుల దాష్టీకం, అపహరణలు, దాడులు, వేధింపులు, అత్యాచారాలే అధికంగా ఉన్నాయి. ప్రపంచంలో ప్రతి ముగ్గురు మహిళలలో ఒకరు లింగ వివక్షకు, హింసకు గురవుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థను ఉటంకిస్తూ బీబీసీ తెలిపింది. మన దేశంలో కూడా ఈ సంఖ్య అలాగే ఉంది. 2021లో దేశంలో అత్యధిక సంఖ్యలో మహిళలపై నేరాలు జరిగాయి. 2016 నుండి జరిగిన నేరాలతో పోలిస్తే ఇవి 26.35% ఎక్కువ.

వృద్ధులు, ఎస్సీలు, ఎస్టీలపై కూడా...

చిన్నారులపై జరుగుతున్న నేరాలలో కూడా పెరుగుదల కన్పించింది. 2022లో ఈ తరహా నేరాలు 1,62,449 చోటుచేసుకున్నాయి. 2021తో పోలిస్తే ఇవి 8.7శాతం అధికం. ఇక వృద్ధులు, ఎస్సీ, ఎస్టీలపై నేరాలు, ఆర్థిక నేరాలలో కూడా గణనీయమైన పెరుగుదల కన్పించింది. 60 సంవత్సరాలు దాటిన వారిపై జరిగిన నేరాలకు సంబంధించి 28,545 కేసులు నమోదయ్యాయి. 2021తో పోలిస్తే ఇవి 9.3% ఎక్కువ. ఎస్సీలపై జరిగిన నేరాలకు సంబంధించి 57,582 కేసులు (2021లో కంటే 13.1% అధికం) నమోదయ్యాయి. ఎస్టీలపై 10,064 నేరాల కేసులు (2021లో కంటే 14.3శాతం ఎక్కువ) నమోద య్యాయి. ఆర్థిక అవకతవకలకు సంబంధించి కనీసం 1,93,385 (2021లో కంటే 11.1 శాతం ఎక్కువ) కేసులు, సైబర్ నేరాలకు సంబంధించి 65,893 (2021లో కంటే 24.4 శాతం అధికం) కేసులు నమోదయ్యాయని నివేదిక వివరించింది. వీటితో పాటు 3,434 లైంగిక దోపిడీ కేసులు కూడా నమోదు చేశారు.

మిగ్జామ్ ఎఫెక్ట్

(మొదటిపేజీ తరువాయి)

బాపట్ల దగ్గర తీరం దాటే అవకాముందని పేర్కొన్నారు. దీని ప్రభావం వల్ల మంగళ, బుధవారాల్లో రాష్ట్రంలో ఎక్కువ ప్రాంతాల్లో తేలికపాటి నుంచి మోస్తరు వానలు పడే సూచనలు కనిపిస్తున్నాయని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, సూర్యాపేట, నల్లగొండ, నాగర్ కర్నూల్ జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో వీచే అవకాశముందని పేర్కొన్నారు. 'మంగళవారం నాడు రాష్ట్రంలో ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అక్కడక్కడ ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి, అత్యంత భారీ వర్షాలు, సూర్యాపేట, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ జిల్లాలలో అక్కడక్కడ భారీ నుంచి అతిభారీ వర్షాలు, జయశంకర్ భూపాలపల్లి, కరీంనగర్, పెద్దపల్లి, జనగాం, సిద్దిపేట, యాదాద్రి భువనగిరి, నల్లగొండ జిల్లాలలో అక్కడక్కడ భారీ వర్షాలతో పాటు ఈదురు గాలులు గంటకు 40 నుండి 50 కి.మి. వేగంతో వీచే అవకాశం వుంది' అని తెలిపారు. బుధవారం నాడు పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశముందని పేర్కొన్నారు.

పార్లమెంటు షురూ..

(మొదటిపేజీ తరువాయి)

చర్చలో ప్రతిపక్ష ఎంపీలు పోస్టాఫీసుల ప్రయివేటీకరణ అంశంపై ఆందోళన వ్యక్తంచేశారు.

మరోవైపు న్యాయవాద వృత్తిని నియంత్రించేందుకు ఉద్దేశించిన బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ఈ బిల్లును లోక్‌సభలో కేంద్ర మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ ప్రవేశపెట్టారు. న్యాయవాద వృత్తిని ఒకే చట్టం ద్వారా క్రమబద్ధీకరించాలని లక్ష్యంగా పెట్టుకుందని అన్నారు. దేశంలోని న్యాయస్థానాల్లో దూషణల పాత్ర ఉండకూడదని చెప్పారు. బిల్లుపై చర్చ సందర్భంగా పలువురు ఎంపీలు సవరణల్లోని లోపాలను ఎత్తి చూపారు.

లోక్‌సభలో తెలంగాణ గిరిజన యూనివర్సిటీ బిల్లు

తెలంగాణలోని సమ్మక్క, సారక్క సెంట్రల్ గిరిజన యూనివర్సిటీ ఏర్పాటుకు సంబంధించిన సెంట్రల్ యూనివర్సిటీ సవరణ బిల్లును కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ లోక్‌సభలో ప్రవేశపెట్టారు. వరంగల్ జిల్లా ములుగులో సెంట్రల్ ట్రైబల్ యూనివర్సిటీని ఏర్పాటు చేయనున్నారు. ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంలో ఇచ్చిన హామీ మేరకు ఈ యూనివర్సిటీని ఏర్పాటు చేయనుంది. గిరిజన యూనివర్సిటీని రూ.889.07 కోట్లతో రెండు దశల్లో ఏడేండ్లలో నిర్మించనున్నట్టు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తెలిపారు. ఈ యూనివర్సిటీ ఏర్పాటు రాబోయే కాలంలో ప్రాంతీయ ఆకాంక్షలను తీర్చగలదని అన్నారు. అలాగే ఉన్నత విద్య నాణ్యతను పెంచుతుందని తెలిపారు. తెలంగాణ ప్రజలకు ఉన్నత విద్య, పరిశోధన సౌకర్యాలను సులభతరం చేస్తుందనీ, ప్రోత్సహిస్తుందన్నారు. దేశంలోని గిరిజన జనాభాకు గిరిజన కళలు, సంస్కృతి, ఆచారాలు, సాంకేతికతలో పురోగతిలో బోధన, పరిశోధన సౌకర్యాలను అందించడంతో అధునాతన జ్ఞానాన్ని కూడా ప్రోత్సహిస్తుందని అన్నారు.

శాస్త్రవేత్త స్వామినాథన్‌కు భారతరత్న ఇవ్వాలి

దివంగత ఎంఎస్ స్వామినాథన్ అంత్యక్రియలకు కేంద్రప్రభుత్వ ప్రతినిధి ఎవరూ హాజరు కాకపోవటం ఆయనను అగౌరవ పరచటమేనని కాంగ్రెస్ ఎంపీ కె సురేష్ వాపోయారు. ఆయనను భారతరత్నతో సత్కరించాలని డిమాండ్ చేశారు. సోమవారం ఈ మేరకు లోక్‌సభలో జీరో అవర్‌లో ఈ అంశాన్ని లేవనెత్తారు. కొత్త పార్లమెంట్ భవనంలో స్వామినాథన్ జీవిత పరిమాణ విగ్రహాన్ని, సెంట్రల్ హాల్‌లో శాస్త్రవేత్త చిత్రపటాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఉత్తరాఖండ్ సొరంగం సంఘటనపై న్యాయ విచారణ జరపాలి : సీపీఐ(ఎం)

ఉత్తరాఖండ్ సొరంగం సంఘటనపై న్యాయ విచారణ జరపాలని సీపీఐ(ఎం) రాజ్యసభ ఎంపీ వి.శివదాసన్ డిమాండ్ చేశారు. రాజ్యసభలో జీరో అవర్‌లో సీపీఐ(ఎం) ఎంపీ వి. శివదాసన్ ఉత్తరాఖండ్‌లోని సిల్క్యారా సొరంగం కూలిపోయిన అంశాన్ని లేవనెత్తారు. సంబంధిత సంస్థ భద్రతా చర్యలు అమలు చేయలేదని ఆరోపిస్తూ ఘటనపై విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. ఈ సంఘటన చాలా బాధాకరమనీ, టన్నెలింగ్ కంపెనీ అన్ని భద్రతా చర్యలు, నియమాలు, నిబంధనలను ఉల్లంఘించిందని విమర్శించారు. పారదర్శక, న్యాయమైన విచారణ చాలా అవసరమని అన్నారు. సిల్క్యారా ఒక్కటే ఘటన కాదని, ఇలాంటి సంఘటనలు ఈ ప్రాంతంలో ఇంతకు ముందు కూడా జరిగాయని తెలిపారు.

వాయు కాలుష్యం కారణంగా 21 లక్షల మంది మరణిస్తున్నారు

ఆప్‌కి చెందిన సంత్ బల్బీర్ సింగ్ వాయు కాలుష్య సమస్యను లేవనెత్తారు. వాయు కాలుష్యం కారణంగా ఏటా దాదాపు 21 లక్షల మంది మరణిస్తున్నారని తెలిపారు. ఏడాదిలో ఢిల్లీలో ఒక రోజు, ముంబయిలో ఐదు రోజులు, చెన్నైలో 15 రోజులు మాత్రమే గాలి శుభ్రంగా ఉందని సింగ్ పేర్కొన్నారు. వాయు కాలుష్యం గురించి చర్చలు వచ్చినప్పుడల్లా, పంజాబ్ రైతులు పొట్టను తగులబెట్టడమే దీనికి కారణమని అంటున్నారని ఆయన అన్నారు. పంజాబ్‌లోని ఏ రైతు కూడా పంట వ్యర్థాలను కాల్చడం ఇష్టం లేదని, తాజాగా విత్తే ముందు పొలాన్ని శుభ్రం చేయడానికి తమ పంటను కాల్చాల్సిన అవసరం లేదని రైతులకు ఆర్థిక సహాయం అందించాలని కేంద్రాన్ని కోరారు.

మళ్లీ చెలరేగిన హింస..

(మొదటిపేజీ తరువాయి)



అక్కడకు చేరుకున్నాయి. కాగా అప్పటికే అక్కడ 13 మృతదేహాలు పడి వున్నాయని భద్రతాధికారులు తెలిపారు. అయితే, ఈ ఘర్షణల్లో ప్రాణాలు కోల్పోయిన వారు లీతూ గ్రామానికి చెందిన వారు కాదని అధికారులు ప్రాథమిక విచారణలో తేలింది. వేరే ప్రాంతం నుంచి వచ్చిన ఈ గ్రూప్.. గ్రామంలోని మరో తెగకు చెందిన గ్రూప్‌తో ఘర్షణకు దిగిందని భద్రతాధికారులు చెప్తున్నారు. స్థానికులు కాకపోవడంతో మరణించిన 13 మంది ఎవరనేది ఇంకా గుర్తించలేదు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్టు పోలీసులు తెలిపారు.

కాగా, ఈ ఏడాది మే 3న మణిపూర్‌లోని మైతీ, కూకీ తెగల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ ఘర్షణలు కొన్ని నెలలపాటు కొనసాగాయి. ఈ హింసాత్మక ఘటనల్లో మొత్తం 182 మంది ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 50 వేల మంది నివాసాలను కోల్పోయారు. ఈ ఘర్షణల కట్టడి కోసం ఆ రాష్ట్రంలో భారీగా బలగాలను మోహరించారు. ఇంటర్నెట్ సేవలపై కూడా నిషేధం విధించారు. ఇటీవలే పరిస్థితి అదుపులోకి రావడంతో ఆదివారమే ఇంటర్నెట్ సేవలను తిరిగి పునరుద్ధరించారు. ఇంతలోనే మళ్లీ తెగల నడుమ ఘర్షణలు చోటుచేసుకోవడం కలకలం రేపుతోంది.

మిజోరంలో మార్పుకే పట్టం

(మొదటిపేజీ తరువాయి)

గతంలో ఐపీఎస్ అధికారిగా పని చేశారు. గోవాలో కెరీర్ ప్రారంభించిన దహెూమా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ భద్రతా ఇన్‌ఛార్జ్‌గా విధులు నిర్వర్తించారు. ఆ తర్వాత పదవికి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. 1984లో లోక్‌సభలో అడుగుపెట్టారు. అనంతరం పార్టీని వీడి దేశంలో ఫిరాయింపుల నిరోధక చట్టంపై అనర్హత వేటు పడిన మొదటి ఎంపీగా నిలిచారు. అనంతరం 2017లో జోరామ్ నేషనలిస్ట్ పార్టీ స్థాపించి ఆ తర్వాత జోరామ్ పీపుల్స్ మూవ్‌మెంట్ కూటమిలో చేరారు. 2018లో ఆ కూటమి తరపున ముఖ్యమంత్రి అభ్యర్థిగా రంగంలోకి దిగారు. అయితే ఓటమి చవి చూశారు. 2021లో మళ్లీ ఎంపీగా పార్లమెంట్‌లో అడుగు పెట్టారు. ప్రస్తుత ఎన్నికల్లో తన పార్టీ అధికారాన్ని కైవసం చేసుకుంది. లాల్ దహెూమానే ముఖ్యమంత్రి కానున్నారు.

ముఖ్యమంత్రి ఓటమి

మిజోరం ముఖ్యమంత్రి, ఎంఎన్‌ఎఫ్ అధ్యక్షుడు జోరంతంగ ఐజ్వాల్ ఈస్ట్ నియోజకవర్గం నుంచి పోటీ చేసి ఓటమి పాలయ్యారు. ఇది ఎంఎన్‌ఎఫ్‌కి పెద్ద ఎదురుదెబ్బగా చెప్పొచ్చు.

ఎల్పీ నేతగా కేటీఆర్..?

(మొదటిపేజీ తరువాయి)

వినికిడి. 'నూటికి నూరు శాతం కేటీఆరే శాసనసభాపక్ష నేత అవుతారు. ఈ విషయంలో ఎలాంటి ఇబ్బందులూ రావు. ఒకవేళ వస్తే... కేటీఆర్, హరీశ్ కాకుండా ఇంకెవరికైనా సీనియర్‌కు ఆ పదవి దక్కే అవకాశం ఉండొచ్చు...' అని ఒక కీలక నాయకుడు వ్యాఖ్యానించారు.

కేటీఆర్ ఎల్పీ లీడర్ అయితే.. మరి కేసీఆర్ ఏం చేస్తారు..? అనే ప్రశ్న కూడా ఇక్కడ ఉత్పన్నమవుతుంది. దానికి 'ఉద్యమ నాయకుడిగా, పదేండ్ల నుంచి సీఎంగా ఉన్న కేసీఆర్, ఇప్పుడు సాధారణ ఎల్పీ లీడర్‌గా ఉండకపోవచ్చు. అసెంబ్లీకి కూడా రాకపోవచ్చు...' అనే సమాధానం వినిపిస్తోంది. మరోవైపు వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో ఆయన ఎంపీగా పోటీ చేసి, ఢిల్లీకి వెళ్లిపోవచ్చనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. పీసీసీ చీఫ్ రేవంత్ అంటే మొదటి నుంచి కేసీఆర్‌కు పడదు. ఆయన ముఖం కూడా చూడటానికి మాజీ సీఎం ఇష్టపడరనే అభిప్రాయాలూ వ్యక్తమవుతున్నాయి. ఈ కారణాల రీత్యా కూడా కేసీఆర్ అసెంబ్లీకి రాకపోవచ్చనీ, అందుకే కేటీఆర్‌ను రంగంలోకి దించబోతున్నారనే వ్యాఖ్యలూ వినబడుతున్నాయి. త్వరలో నిర్వహించబోయే బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష సమావేశంలో ఇందుకు సంబంధించి పూర్తి స్పష్టత రానుంది.

ఆమెకు ప్రాతినిథ్యం కరువు

నాలుగు రాష్ట్రాల్లో గెలిచినవి తక్కువ స్థానాలే

- ఛత్తీస్‌గఢ్‌లో 21 శాతం.. తెలంగాణలో 8 శాతమే
- ఎంపీలో 11 శాతం.. రాజస్థాన్‌లో పది శాతం



న్యూఢిల్లీ : తెలంగాణ, రాజస్థాన్, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల ఫలితాలు ఆదివారం వెలువడ్డాయి. తెలంగాణ కాంగ్రెస్, మిగతా మూడు రాష్ట్రాల్లో బీజేపీ విజయం సాధించాయి. అయితే, ఈ రాష్ట్రాల అసెంబ్లీలో మహిళలకు తగిన ప్రాధాన్యత దక్కలేదు. ఆయా రాష్ట్రాల్లో విజయం సాధించిన మహిళా ఎమ్మెల్యేల సంఖ్య తక్కువగా ఉండటమే ఇప్పుడు ఆందోళనను కలిగిస్తున్నది.

ఎన్నికల సంఘం విడుదల చేసిన ఫలితాలను విశ్లేషిస్తే.. ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర అసెంబ్లీలో 20 శాతం కంటే ఎక్కువ మంది మహిళా ఎమ్మెల్యేలు ఎన్నికయ్యారు. మొత్తం 90 మంది ఎమ్మెల్యేలలో 19 మంది మహిళా శాసనసభ్యులు ఉన్నారు. ఇది ఇప్పటివరకు అసెంబ్లీలో రాష్ట్రంలో ఎన్నడూ లేనంతగా అత్యధికంగా 21 శాతం కావటం గమనార్హం. అయితే మహిళా రిజర్వేషన్ బిల్లు కల్పించే 33 శాతం రిజర్వేషన్ల కంటే ఇది చాలా తక్కువ.

ఎన్నికలు జరిగిన ఇతర రాష్ట్రాల్లో మహిళల ప్రాతినిధ్యం మరింత దారుణంగా ఉన్నది. తెలంగాణ మొత్తం 119 మంది శాసన సభ్యుల్లో 10 మంది మహిళా ఎమ్మెల్యేలు ఈ సారి ఎన్నికయ్యారు. 2018లో ఈ సంఖ్య ఆరు మాత్రమే. అంటే ఈ సారి మరో నలుగురు మహిళలు వచ్చి చేరారు. దీని ప్రకారం.. రాష్ట్ర అసెంబ్లీలో మహిళా ఎమ్మెల్యేల సంఖ్య 8 శాతమే.

మధ్యప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీలోని 230 సీట్లలో 27 స్థానాల్లో మహిళా అభ్యర్థులు విజయం సాధించారు. రాష్ట్ర అంసెబ్లీలో వీరి సంఖ్య 11.7 శాతం అన్నమాట. రాష్ట్రంలో అత్యధికంగా 2013లో 30 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా ఎన్నికయ్యారు. రాజస్థాన్‌లో గతంతో పోలిస్తే ఈసారి మహిళా ఎమ్మెల్యేల సంఖ్య పడిపోయింది. 2018లో 24 మంది మహిళలు ఎమ్మెల్యేలుగా విజయం సాధించారు. ఈ సారి ఆ సంఖ్య 20కి (పది శాతానికి) తగ్గిపోవటం గమనార్హం.

చట్ట సభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పించే మహిళా రిజర్వేషన్ బిల్లును రెండు నెలల క్రితమే కేంద్రం ఆమోదించిన విషయం తెలిసిందే. 2029 వరకు మహిళా రిజర్వేషన్ అమలు చేయబోమని కేంద్రం స్పష్టం చేసింది. 2024 లోక్‌సభ ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ నాలుగు రాష్ట్రాల అసెంబ్లీలో మహిళల ప్రాతినిధ్యం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. ఇకనైనా పార్టీలు తమ బాధ్యతను గుర్తెరికి మహిళలకు తగిన సంఖ్యలో సీట్లను కేటాయించాలని దేశవ్యాప్తంగా మహిళా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

ఇండియా బలోపేతం దేశానికి అవసరం

సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

ప్రతిపక్షాల ఇండియా కూటమిని బలోపేతం చేయాల్సిన అవసరం దేశానికి ఎంతైనా ఉందని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి అన్నారు. దేశ లౌకిక, ప్రజాస్వామ్య రాజ్యాంగాన్ని పరిరక్షించేందుకు 'ఇండియా' మరింత బలోపేతం కావాలన్నారు. ఇందుకోసం సీపీఐ(ఎం) ప్రయత్నాలు చేస్తున్నదని తెలిపారు. సోమవారం నాడిక్కడ సీతారాం ఏచూరి మీడియాతో మాట్లాడారు. 'ఇండియా బ్లాక్‌లోని అన్ని పార్టీల సీనియర్ నేతలు పరస్పరం సంప్రదింపుల ద్వారా నిర్ణయాలు తీసుకుంటారు. దీనికి సమన్వయ కమిటీలో సభ్యులుగా లేకపోవడం అడ్డంకి కాదు. జేడీఎస్ కేరళ యూనిట్ జాతీయ నాయకత్వానికి పూర్తిగా దూరమైంది. సాంకేతికంగా మాత్రమే ప్రస్తుతానికి కేరళలో జేడీఎస్‌గా కొనసాగుతున్నారు' అని అన్నారు. జాతీయ రాజకీయ పరిస్థితులతో పాటు, ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలు, పార్టీ నిర్మాణ అంశాలపై శుక్రవారం నుంచి జరగబోయే సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సమావేశంలో చర్చించనున్నట్టు తెలిపారు.

ధ్రువీకరణ పత్రం అందుకున్న కేసీఆర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్



గజ్వేల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచిన ఆపద్ధర్మ ముఖ్యమంత్రి కేసీఆర్ మంగళవారం ధ్రువీకరణ పత్రాన్ని స్థానిక నేత వంటేరు ప్రతాపరెడ్డి నుంచి అందుకున్నారు. శాసన సభ్యునిగా గెలిచిన అభ్యర్థికి ఎన్నికల అధికారులు గెలిచినట్టు ధ్రువీకరణ పత్రం అంద జేస్తారు. సోమవారం ఎన్నికల ఫలితాలు తిరగేయడంతో కౌంటింగ్ కేంద్రం వద్దకు వెళ్లలేక పోయారు. దాంతో అధికారులు కేసీఆర్ అనుమతితో గజ్వేల్ బీఆర్ఎస్ నాయకులు వంటేరు ప్రతాపరెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు, దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి ఉన్నారు.

ప్రజా తీర్పును గౌరవిస్తాం : బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కేశవరావు

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలిచ్చిన తీర్పును గౌరవిస్తున్నామని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కే.కేశవరావు ఒక ప్రకటనలో తెలిపారు. గెలుపోటములు సహజమనీ, ఓటమితో కుంగిపోవడం లేదని పేర్కొన్నారు. ప్రపంచం మెచ్చేలా అభివృద్ధి ,సంక్షేమ కార్యక్రమాలను తెలంగాణలో అమలు చేసిన ఘనత కేసీఆర్ ప్రభుత్వానిదని గుర్తు చేశారు. ప్రజలు కాంగ్రెస్‌ను ఆదరించడానికి గల కారణాలను లోతుగా అధ్యయనం చేయనున్నట్టు తెలిపారు. లోపాలను సమీక్షించుకుని ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నిస్తామని తెలిపారు. కొత్తగా కొలువు తీరబోతున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ఆయన అభినందనలు తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు చేయాలని సూచించారు.

బవుమా టెస్టులకు మాత్రమే!

- మార్క్‌రామ్‌కు వన్డే, టీ20 పగ్గాలు
- భారత్‌తో సిరీస్‌లకు దక్షిణాఫ్రికా జట్లు



జొహనెస్‌బర్గ్ : 2023 ఐసీసీ ప్రపంచకప్‌లో దక్షిణాఫ్రికా సెమీఫైనల్‌కు చేరినా.. కెప్టెన్ తెంబ బవుమా పేలవ ప్రదర్శనతో జట్టుకు భారమయ్యాడు. దీంతో భారత్‌తో వైట్‌బాల్ సిరీస్‌లకు బవుమాను పక్కనపెట్టారు. టెస్టు కెప్టెన్‌గా బవుమా రెడ్‌బాల్ సవాల్‌కు సిద్ధమవుతాడని, విశ్రాంతి పేరుతో సెలక్టర్లు తెలివిగా తప్పించారని తెలుస్తోంది. వన్డే, టీ20 జట్టు కెప్టెన్‌గా ఎడెన్ మార్క్‌రామ్ వ్యవహరించనున్నాడు. దక్షిణాఫ్రికా పర్యటనలో భాగంగా భారత్ టెస్టు, వన్డే, టీ20లు సిరీస్‌లు ఆడనుంది. మూడు మ్యాచుల టీ20 సిరీస్ డిసెంబర్ 10న ఆరంభం కానుండగా, మూడు మ్యాచుల వన్డేల సిరీస్ డిసెంబర్ 17న షురూ కానుంది. ఐసీసీ ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్‌లో భాగంగా రెండు మ్యాచుల టెస్టు సిరీస్ డిసెంబర్ 26న బాక్సింగ్ డే టెస్టుతో మొదలవనుంది. భారత్‌కు టెస్టుల్లో రోహిత్, వన్డేల్లో కెఎల్ రాహుల్, టీ20ల్లో సూర్య సారథ్యం వహించనున్న సంగతి తెలిసిందే.

దక్షిణాఫ్రికా జట్లు :

టెస్టులు : డీన్ ఎల్గార్, ఎడెన్ మార్క్‌రామ్, టోనీ, బవుమా (కెప్టెన్), పీటర్సన్, కైల్, స్టబ్స్, డెవిడ్, ముల్డర్, మార్కో జాన్సెన్, బర్గర్, జెరాల్డ్, రబాడ, ఎంగిడి, మహరాజ్.

వన్డేలు : మార్క్‌రామ్ (కెప్టెన్), టోనీ, హెండ్రిక్స్, డుసెన్, కైల్, క్లాసెన్, మిల్లర్, బర్గర్, ముల్డర్, మిలాలి, ఫెలుక్‌వయో, మహరాజ్, షంషి, బార్ట్‌మాన్.

టీ20లు : మార్క్‌రామ్ (కెప్టెన్), హెండ్రిక్స్, మాథ్యూ, స్టబ్స్, క్లాసెన్, మిల్లర్, ఫెరీరా, బర్గర్, మార్కో జాన్సెన్, జెరాల్డ్, ఫెలుక్‌వయో, మహరాజ్, షంషి, విలియమ్స్, బార్ట్‌మాన్, ఎంగిడి.

అవును.. వార్నర్ హీరో

జాన్సన్ విమర్శలకు ఖవాజా కౌంటర్



సిడ్నీ : ఆస్ట్రేలియా డ్యాషింగ్ ఓపెనర్ డెవిడ్ వార్నర్ త్వరలోనే టెస్టులకు వీడ్కోలు పలుకుతున్నాడు. పాకిస్థాన్‌తో సిడ్నీ టెస్టులో వార్నర్ గుడ్‌బై చెప్పనున్నాడు. దీంతో ఆసీస్ టెస్టు జట్టులోనూ వార్నర్‌కు చోటు దక్కింది. అయితే, ఆస్ట్రేలియా క్రికెట్‌కు మాయని మచ్చ తెచ్చిన 2018 బాల్ టాంపరింగ్ వివాదంలో కీలకమైన డెవిడ్ వార్నర్‌కు ఇంతటి ఘనమైన వీడ్కోలు ఎందుకు? అవసరమా? అంటూ ఓ పత్రికకు రాసిన వ్యాసంలో మిచెల్ జాన్సన్ మండిపడ్డాడు. వార్నర్‌తో కలిసి 26 టెస్టుల్లో ఆడిన జాన్సన్.. వార్నర్ హీరోయిక్ వీడ్కోలు కోరుకోవటం, క్రికెట్ ఆస్ట్రేలియా అందుకు సుముఖత వ్యక్తం చేయటంపై తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశాడు. దీనిపై ఆసీస్ ఆటగాడు ఉస్మాన్ ఖవాజ స్పందించాడు. 'బాల్ టాంపరింగ్ వివాదంలో వార్నర్, స్మిత్‌లు మూల్యం చెల్లించారు. 12 నెలలు చీకట్లో ఉన్నారు. నిషేధం ఎదుర్కొని మళ్లీ గ్రౌండ్‌లోకి అడుగుపెట్టారు. డెవిడ్ వార్నర్ హీరోనే. అతడు ఇటువంటి వీడ్కోలుకు పూర్తి అర్హుడు. మిచెల్ జాన్సన్ విమర్శలతో నేను ఏమాత్రం ఏకీభవించటం లేదు. ఎవరు పర్‌ఫెక్ట్ కాదు. నేను, జాన్సన్, వార్నర్, స్మిత్..ఇలా ఎవరైనా ఎక్కడో ఒక పొరపాటు చేసే ఉంటాం. క్రికెట్‌కు ఎంతో చేసిన వార్నర్ నా దృష్టిలో హీరో' అని ఖవాజ అన్నాడు.



సీఎం కప్‌లో భాగంగా ఏటూరు నాగారంలో వాలీబాల్ పోటీలను ఆరంభిస్తున్న ఆంజనేయ గౌడ్ (ఫైల్)

క్రీడలకు ఊపుతీసుకొచ్చి..

మంచి పేరు గడించిన ఆంజనేయ గౌడ్

నవతెలంగాణ-హైదరాబాద్

ప్రభుత్వ మార్పుతో పదవికి రాజీనామా



జనవరి 5, 2023న శాట్స్ చైర్మెన్‌గా ఆంజనేయ గౌడ్ బాధ్యతల స్వీకరణ. ఎన్నికల ముంగిట నియామకం కావటంతో క్రీడల అభివృద్ధిపై శ్రద్ధ వహిస్తాడని పెద్దగా అంచనాలు లేవు. రాజకీయ కోణంలోనే శాట్స్ చైర్మెన్ నియామకాన్ని చూశారు. తెలంగాణ రాష్ట్రంలో క్రీడా రంగం వెనుకంజ వేస్తుందని ఆవేదన వ్యక్తం చేసిన క్రీడాభిమానులు.. తమ అభిప్రాయం మార్చుకునేందుకు ఎంతో సమయం పట్టలేదు. పదవిలో కొనసాగింది 11 నెలలే అయినా.. క్రీడా ప్రాధికార సంస్థ (శాట్స్)పై తనదైన ముద్ర వేశారు ఆంజనేయ గౌడ్. రాష్ట్ర శాసనసభకు ఎన్నికలతో ప్రభుత్వం మారటంతో శాట్స్ చైర్మెన్ పదవికి ఆంజనేయ గౌడ్ రాజీనామా చేశారు. క్రీడలు, యువజన పర్యాటక అభివృద్ధి శాఖ ముఖ్య కార్యదర్శి శైలజా రామయ్యర్‌కు సోమవారం రాజీనామా లేఖ అందజేశారు.

సీఎం కప్‌కు శ్రీకారం : ఆంజనేయ గౌడ్ చేపట్టిన క్రీడా కార్యక్రమాల్లో ముఖ్యమైనది సీఎం కప్. పదవి బాధ్యతలు చేపట్టిన అతి తక్కువ కాలంలోనే రాష్ట్ర స్థాయిలో 18 క్రీడాంశాలలో మూడెంచెల (మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి) సీఎం కప్‌ను నిర్వహించారు. ఇతర రాష్ట్రాల క్రీడా కార్యక్రమాలను పరిశీలనకు తెలంగాణ బృందం వెళ్లగా.. ఆంజనేయ గౌడ్ చైర్మెన్‌గా వచ్చిన తర్వాత సీఎం కప్ నిర్వహణ తీరు తెన్నులు తెలుసుకునేందుకు ఇతర రాష్ట్రాల ఉన్నతాధికారులు మన దగ్గరకు రావటం మొదలైంది. తెలంగాణలో సీఎం కప్ స్ఫూర్తితోనే తమిళనాడులో సీఎం ట్రోఫీ, ఆంధ్రప్రదేశ్‌లో ఆడుదాం ఆంధ్రా టోర్నీలు మొదలయ్యాయి. ట్రైక్రీడా వేడుక, చలో మైదాన్, యువజన క్రీడా సమ్మేళనాలు, రాష్ట్ర స్థాయి మహిళా చాంపియన్‌షిప్స్ వంటి టోర్నీలు నిర్వహించారు. వరుసగా రాష్ట్ర స్థాయిలో శాట్స్ క్రీడా టోర్నీలు నిర్వహించటంతో తెలంగాణలో క్రీడలకు క్షేత్ర స్థాయి నుంచి ఊపొచ్చింది. సీఎం కప్ టోర్నీలోనే ఏకంగా 5 లక్షల మంది క్రీడాకారులు పోటీపడటం రాష్ట్ర చరిత్రలోనే ఓ రికార్డుగా చెప్పవచ్చు. క్రీడా పాఠశాలలు, శాట్స్ స్పోర్ట్స్ అకాడమీ విద్యార్థులకు సైతం ప్రత్యేక కార్యాచరణ సిద్ధం చేయించారు. వరుస టోర్నీలతో జిల్లా స్థాయి నుంచి స్టేడియాలకు సరికొత్త కళ తీసుకొచ్చారు. 'స్వల్ప సమయంలోనే గుర్తుండిపోయే కార్యక్రమాలు చేపట్టారు. సీఎం కప్ నిర్వహణతో తెలంగాణలో క్రీడలకు జోష్ తీసుకొచ్చారని' ఓ క్రీడా సంఘం ఆఫీస్‌బేరర్ తెలిపారు. కామన్‌వెల్త్ క్రీడలు, ఆసియా క్రీడలు సహా నేషనల్ గేమ్స్‌లో పతకాలు సాధించిన తెలంగాణ క్రీడాకారులకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి నగదు ప్రోత్సాహకాలు సైతం అందజేసి ఉంటే.. శాట్స్ చైర్మెన్‌గా ఆంజనేయ గౌడ్ విమర్శకుల మెప్పు సైతం పొందేవారు!.

నవచిత్రం

వరలక్ష్మి వచ్చేసింది..



నాగార్జున అక్కినేని నటిస్తునన తాజా చిత్రం 'నా సామి రంగ'. ఈ సినిమాతో మరో నూతన దర్శకుడు విజయ్ బిన్నీకి అవకాశం ఇచ్చారు. ఇందులో నాగార్జున సరసన ఆషికా రంగనాథ్ కథానాయికగా నటిస్తున్నారు. లేటెస్ట్‌గా మేకర్స్ సోమవారం ఆమె ఫస్ట్ లుక్‌ని విడుదల చేశారు.

మేకర్స్ రిలీజ్ చేసిన గ్లింప్స్‌లో కీరవాణి స్పెల్ బౌండింగ్ బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌తో మెస్మరైజ్ చేశారు. నాగార్జున మ్యాసీగా కనిపించగా, ఆషికా రంగనాథ్ హాఫ్ శారీలో అచ్చ తెలుగు అమ్మాయి లుక్‌లో ఆకట్టుకున్నారు. ఈ సినిమా ఫస్ట్ సింగిల్‌ని త్వరలో విడుదల చేస్తామని మేకర్స్ అనౌన్స్ చేశారు. నాగార్జున, కీరవాణి, చంద్రబోస్ ఈ చార్ట్‌బస్టర్ కాంబినేషన్‌లోని ఆల్బమ్ కోసం ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు .ఈ చిత్రాన్ని టాలీవుడ్ శ్రీనివాసా సిల్వర్ స్క్రీన్ పై నిర్మాత శ్రీనివాస చిట్టూరి భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. పవన్ కుమార్ సమర్పిస్తున్నారు. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతోంది. వచ్చే ఏడాది సంక్రాంతి కానుకగా ఈ సినిమా గ్రాండ్‌గా విడుదల కానుంది.

హాయ్ నాన్న.. ఎమోషనల్ విజువల్ ట్రీట్



నాని నటించిన ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'హాయ్ నాన్న'. వైర ఎంటర్‌టైన్‌మెంట్ మొదటి ప్రొడక్షన్ వెంచర్‌గా రూపొందిన ఈ చిత్రంతో శౌర్యువ్ దర్శకునిగా పరిచయం అవుతున్నారు. మృణాల్ ఠాకూర్ హీరోయిన్‌గా నటించగా, శ్రుతి హాసన్ కీలక పాత్ర పోషించారు. బేబీ కియారా ఖన్నా మరో కీలక పాత్రలో కనిపించనుంది. ఈ చిత్రాన్ని మోహన్ చెరుకూరి, డాక్టర్ విజయేందర్ రెడ్డి తీగల నిర్మించారు. ఈనెల 7న ఈ సినిమా గ్రాండ్‌గా విడుదలౌతుంది. ఈ నేపథ్యంలో హీరోయిన్ మృణాల్ ఠాకూర్ మీడియాతో ముచ్చటించారు. ఆ విశేషాలు..

- 'సీతారామం' తర్వాత ప్రేక్షకులు నన్ను ఇంకా వైవిధ్యమైన పాత్రల్లో చూడాలనుకుంటున్నారు. అందుకే నా మనసుకు దగ్గరైన పాత్రలు, సినిమాలు చేయడంపై ఫోకస్ పెట్టాను. 'హాయ్ నాన్న' చేయడానికి ప్రధాన కారణం కథ. ఇది చాలా అద్భుతమైన కథ. తెరపై విరాజ్, యష్న ప్రయాణాన్ని చూసిన ప్రేక్షకులు ఖచ్చితంగా వారితో ప్రేమలో పడిపోతారు.
- సీతారామం, హాయ్ నాన్న.. దేనికవే ప్రత్యేకమైన చిత్రాలు. సీతారామం 60, 70దశకంలో జరిగే కథ. ఇది నేటి తరాన్ని ప్రతిబింబించే కథ. ఇందులో నా పాత్ర కూడా న్యూ ఏజ్ అమ్మాయిగా ఉంటుంది. నా పాత్రలో అన్ని ఎమోషన్స్ ఉన్నాయి. యష్న పాత్రలో చాలా లేయర్స్ ఉంటాయి. ఈ సినిమా హ్యూమన్ రిలేషన్స్, ఎమోషన్‌ని అద్భుతంగా ప్రజంట్ చేస్తోంది.
- నాని చాలా సపోర్టీవ్. ఆయనతో నటిస్తుంటే పెర్ఫార్మెన్స్ మరింత ఎలివేట్ అవుతుంది. దర్శకుడు శౌర్యువ్‌తో వర్క్ చేయడం వండర్ ఫుల్ ఎక్స్‌పీరియన్స్. తన విజన్, అప్రోచ్ చాలా క్లారిటీగా ఉంటాయి. తను క్రియేట్ చేసిన మ్యాజిక్ ఈనెల 7న ప్రేక్షకులు చూస్తారు. 'హాయ్ నాన్న' ఎమోషనల్ విజువల్ ట్రీట్. తన దర్శకత్వంలో మళ్ళీ నటించాలని ఉంది. బేబీ కియారా చాలా క్రమశిక్షణ గల పాప. చాలా క్యూట్. తనతో వర్క్ చేయడం మంచి అనుభూతి. సన్నివేశం, అందులో ఉన్న ఎమోషన్, డైరెక్షన్‌ని చాలా బాగా అర్థం చేసుకుంది. ఇందులో రాక్ స్టార్ తనే. తన పాత్ర చాలా కీలకంగా ఉంటుంది. ఇది తప్పకుండా ప్రేక్షకులని హత్తుకుంటుంది.
- ఈ సినిమాలో మ్యూజిక్ చాలా కీలకం. హేషమ్ అద్భుతమైన మ్యూజిక్ ఇచ్చారు. 'సమయమా, అమ్మాడి, గాజు బొమ్మ, ఓడియమ్మ ..' ఇలా పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. సినిమా చూస్తున్నపుడు ప్రేక్షకులు మ్యూజిక్‌ని చాలా బాగా ఎంజాయ్ చేస్తారు. మోహన్, విజయేందర్ రెడ్డి ప్యాషనేట్ నిర్మాతలు. ఎక్కడా రాజీపడకుండా సినిమాకి కావాల్సిన ప్రతీదీ సమకూర్చారు. ఈ సినిమా ఫలితంపై నాకెంతో నమ్మకం ఉంది. ఎందుకంటే సినిమాలో నిజాయితీ ఉంది. అలాగే మేం కూడా చాలా నిజాయితీగా పని చేశాం. కథని, పాత్రలను బలంగా నమ్మి నిజాయితీతో చేసిన సినిమా ఇది. ప్రస్తుతం విజయ్‌దేవరకొండతో 'ఫ్యామిలీ స్టార్' చిత్రంలో నటిస్తున్నాను.

> ఇది ఫాదర్ నేపథ్యంలో ఉండే కథ. ఈ కథ విన్నప్పుడు మా నాన్న గుర్తొచ్చారు. నా బిగ్గెస్ట్ ఇన్‌స్పిరేషన్ నాన్నే. ఈ రోజు నేను ఇలా ఉండటానికి కారణం ఆయనే. ఎన్ని సమస్యలు ఉన్నా హాయిగా నవ్వుతూ జీవితాన్ని గడపాలని నేర్పించారు.
> - మృణాల్ ఠాకూర్

నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుంది



- సుధీర్ బాబు

హీరో సుధీర్ బాబు నటించిన పాన్ ఇండియా చిత్రం 'హరోం హర'. 'సెహరి' ఫేమ్ జ్ఞానసాగర్ ద్వారక దర్శకత్వంలో ఎస్ఎస్‌సి (శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర సినిమాస్) బ్యానర్‌పై సుమంత్ జి నాయుడు నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో మాళవిక శర్మ హీరోయిన్‌గా నటిస్తోంది.

ఇటీవల తెలుగు, మలయాళం, హిందీ, తమిళం, కన్నడ భాషల్లో విడుదలైన ఈ చిత్ర టీజర్‌కు ట్రెమండస్ రెస్పాన్స్ వస్తోంది. నేషనల్ వైడ్‌గా వైరల్ అవుతూ టాప్ ట్రెండింగ్‌లో ఉంది.

ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ టీజర్ సక్సెస్ సెలబ్రేషన్స్ ప్రెస్‌మీట్‌ని గ్రాండ్‌గా నిర్వహించింది. హీరో సుధీర్ బాబు మాట్లాడుతూ,'ట్రైలర్‌కి మంచి రీచ్, రివ్యూలు వచ్చాయి. సాగర్ ఈ కథ చెప్పినప్పుడు చాలా నచ్చింది. కానీ చేయాలా వద్దా అనే ఆలోచనలో ఉన్నాను. ఎందుకంటే ఈ కథకు న్యాయం చేయాలంటే చాలా బడ్జెట్ అవుతుంది. అయితే నిర్మాత సుమంత్ 'లెక్కలు వేసుకొని చేస్తే కేజీఎఫ్ లాంటి సినిమా వస్తుందా' అని చాలా ధైర్యంగా ముందుకొచ్చారు. ఈ చిత్రం వారికి మంచి రిటర్న్స్‌తో పాటు రెస్పెక్ట్ తీసుకొస్తుంది. సాగర్ నన్ను చాలా కొత్తగా ప్రెజెంట్ చేశాడు. మంచి ఎమోషన్స్, చాలా హైస్‌తో కమర్షియల్ కంటెంట్ ఉన్న చిత్రమిది. ఇందులో చాలా పవర్‌ఫుల్ పాత్రని పోషించాను. ఈ సినిమా బాక్సాఫీసు వద్ద పెద్ద విజయాన్ని సాధిస్తుంది. నా కెరీర్‌లో గేమ్ ఛేంజర్ అవుతుందనే నమ్మకం ఉంది' అని అన్నారు. 'టీజర్‌కి చాలా మంచి స్పందన వచ్చింది. అందరూ ఎంతో ప్రేమ చూపిస్తున్నారు. ఇది టీం ఎఫర్ట్. ఇది చాలా పెద్ద సినిమా. నా రెండో సినిమాకి ఇంత హై బడ్జెట్ ఇస్తారని ఊహించలేదు. నిర్మాత సుమంత్‌కి థ్యాంక్స్. చేతన్ భరద్వాజ్ మ్యూజిక్ ఈ చిత్రానికి ఒక మెయిన్ పిల్లర్. మంచి సినిమా చేశాం. ఖచ్చితంగా మీ అందరికీ నచ్చుతుంది' అని దర్శకుడు జ్ఞానసాగర్ ద్వారక చెప్పారు.

నిర్మాత సుమంత్ జి నాయుడు మాట్లాడుతూ,'నిర్మాతగా ఇది నా మొదటి చిత్రం. ఈ టీజర్ మా ఫ్రెండ్స్‌కి చూపించినపుడు అందరూ బావుందని చెప్పారు. టీజర్ రిలీజ్ తర్వాత ఆడియన్స్ నుంచి వస్తున్న అద్భుతమైన రెస్పాన్స్ చూస్తుంటే మంచి సినిమా చేశాననే నమ్మకాన్ని ఇచ్చింది' అని తెలిపారు.

చిత్ర నిర్మాణ రంగంలోకి చిలకా ప్రొడక్షన్స్



శరత్ మరార్, రాజీవ్ చిలక, అల్లు అరవింద్, శ్రీనివాస్ చిలక

వరల్డ్ యానిమేషన్ రంగంలో తనదైన గుర్తింపు సంపాదించు కున్న ప్రముఖ సంస్థ గ్రీన్ గోల్డ్ గ్రూప్ ఇప్పుడు మరో కొత్త అడుగు వేసింది. చిలకా ప్రొడక్షన్స్ బ్యానర్ పేరుతో ఈ సంస్థ చిత్ర నిర్మాణ రంగంలోకి ఎంట్రీ ఇచ్చింది. ఈ బ్యానర్ లోగోను నిర్మాతలు అల్లు అరవింద్, శరత్ మరార్ ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా నిర్మాత రాజీవ్ చిలక మాట్లాడుతూ, "లయన్ కింగ్' సినిమా చూసి ఇలాంటి సినిమాను ఇండియాలో ఎందుకు తీయకూడదు అనిపించింది. ఇలాంటి సినిమా చేయాలనే గోల్‌తోనే గ్రీన్ గోల్డ్ సంస్థ స్టార్ట్ అయ్యింది. ప్రస్తుతానికి రెండు తెలుగు సినిమాలు, హిందీలో ఓ చిన్న పిల్లల చిత్రాన్ని ప్రొడ్యూస్ చేస్తున్నాం. ఇవీ కాకుండా ఇంకా చాలా ప్లాన్స్ ఉన్నాయి' అని తెలిపారు. శ్రీనివాస్ చిలక మాట్లాడుతూ, "సీనియర్ నటులు సి.ఎస్.ఆర్.ఆంజనేయులు నాకు పెద్దతాతయ్య అవుతారు. ఆయన నాటక రంగంలోకి తనదైన గుర్తింపును సంపాదించుకున్న వ్యక్తి. మా నాన్న మధుసూదన్ డి.ఆర్.డి.ఓలో వర్క్ చేశారు. 2004లో కృష్ణ యానిమేషన్ సిరీస్‌ను స్టార్ట్ చేశాం. 2008లో చోటా భీమ్ స్టార్ట్ చేశాం. ఇండియన్ యానిమేషన్‌కే చోటా భీమ్ దారి చూపించింది. ఇప్పటికి 15 ఏళ్లు అవుతున్నా సక్సెస్‌ఫుల్‌గా రన్ అవుతోంది. టీవీ, థియేటర్లో రాజీవ్ డైరెక్ట్ చేస్తూ 116 యానిమేషన్ సినిమాలను ప్రొడ్యూస్ చేశారు. ఈ జర్నీలో భాగంగా చిలకా ప్రొడక్షన్స్ స్టార్ట్ చేశాం' అని అన్నారు.

'ఇలాంటి కొత్త ప్రయోగం చేసే మనుషులను, బ్యానర్స్‌ను పరిచయం చేయటం ఆనందంగా ఉంది. రాజీవ్ చేసిన చోటా భీమ్‌ని నేను తెలుగులో రిలీజ్ చేశాను. రాజీవ్ చిన్నదిగా స్టార్ట్ చేసిన చోటా భీమ్ చాలా పాపులర్ అయ్యింది. అతిశయోక్తి కాకపోతే రాజీవ్‌ను రాజమౌళితో పోల్చవచ్చు' అని నిర్మాత అల్లు అరవింద్ చెప్పారు.

కొత్త సినిమాకి రంగం సిద్ధం



యష్

'కె.జి.యఫ్ 1, కె.జి.యఫ్ 2' చిత్రాలతో బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేసిన యష్.. పాన్ ఇండియా స్టార్‌గా మంచి గుర్తింపు సొంతం చేసుకున్నారు. కె.జి.యఫ్ చాప్టర్ 2' బ్లాక్ బస్టర్ హిట్ తర్వాత నెక్ట్స్ సినిమా యష్ ఏడాదిపాటు వెయిట్ చేశారు. దీంతో ఆయన నెక్ట్స్ మూవీ ఎలా ఉంటుందోనని అందరిలోనూ ఆసక్తి పెరిగిన నేపథ్యంలో తనపై నమ్మకంతో ఎదురు చూస్తున్న కోట్లాది మంది అభిమానుల కోసం బెస్ట్ అవుట్‌పుట్ ఇవ్వాలని డిసైడ్ అయ్యారు.ఈ నేపథ్యంలో ఎట్టకేలకు సైలెన్స్‌కి బ్రేక్ ఇస్తూ యష్ తన నెక్ట్స్ ప్రాజెక్ట్‌కి సంబంధించిన బిగ్ అనౌన్స్‌మెంట్ ఇవ్వటానికి సిద్ధమయ్యారు. యష్ 19 అనే వర్కింగ్ టైటిల్‌తో తన తదుపరి సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటనకు ఆయన ముహూర్తాన్ని ఖరారు చేశారు. యష్, నిర్మాణ సంస్థ కెవిఎన్ ప్రొడక్షన్స్‌తో కలిసి సోషల్ మీడియా వేదికగా యష్ 19 టైటిల్‌ను ఈనెల 8, ఉదయం 9 గంటల 55 నిమిషాలకు ప్రకటించనున్నట్లు తెలిపారు.

భారీ యాక్షన్ థ్రిల్లర్‌తో సెన్సేషన్ క్రియేట్ చేసిన యష్ తదుపరి సినిమాను ఎలా చేయాలనే దానిపై చాలా ఆలోచించి, అందరికీ నచ్చేలా అన్ని ఎలిమెంట్స్ ఉన్న కథాంశంతో ముందుకు రావటానికి సిద్ధమయ్యారని చిత్ర బృందం తెలిపింది. 'పాన్ ఇండియా స్టార్ అవ్వడంతో పెరిగిన బాధ్యతో యష్ ఈసారి కూడా సరికొత్త కథతో ప్రేక్షకులను, ఆయన అభిమానులను అలరించేందుకు రంగం సిద్ధం చేశారు. ఈ సినిమా తప్పకుండా అందరి అంచనాలకు మించి ఉంటుంది. ఇక ఈ సినిమాలో యష్ క్యారెక్టర్ ఎలా ఉంటుంది?, ఆయన గెటప్ ఎలా ఉంటుంది? అనే అంశాలు అందరిలోనూ మరింత ఎగ్జైట్‌మెంట్‌ని క్రియేట్ చేశాయి. సరికొత్త గెటప్‌తోనే నాకుండా పవర్‌ఫుల్ కంటెంట్ ఉన్న కథతో ఆయన ప్రేక్షకుల ముందుకు వచ్చేందుకు రెడీ అవుతున్నారు. ఈనెల 8న టైటిల్ అనౌన్స్‌మెంట్‌తోపాటు త్వరలోనే ఈ చిత్రానికి సంబంధించిన నటీనటులు, సాంకేతిక నిపుణుల పూర్తి వివరాలను తెలియజేస్తాం' అని మేకర్స్ అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State,
Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

అమెరికావి ద్వంద్వ ప్రమాణాలు !

అమెరికా గడ్డపై నుండి దక్షిణ కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగం

ఘాటుగా స్పందించిన ఉత్తర కొరియా



సియోల్ : అమెరికా గడ్డపై నుంచి దక్షిణ కొరియా నిఘా ఉపగ్రహాన్ని ప్రయోగించేందుకు అనుమతించడం ద్వారా అమెరికా ద్వంద్వ ప్రమాణాలు అనుసరిస్తోందని ఉత్తర కొరియా తీవ్రంగా విమర్శించింది. గతంలో ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగాన్ని అమెరికా ఖండించిన నేపథ్యంలో సోమవారం ఈ మేరకు ప్రకటన విడుదల చేసింది.కాలిఫోర్నియాలోని వాండెన్‌బర్గ్ స్పేస్ ఫోర్స్ బేస్ నుండి దక్షిణ కొరియా గత వారం దేశీయంగా మొదటిసారిగా నిర్మించిన గూఢచారి ఉపగ్రహాన్ని ప్రయోగించింది. నవంబరు 21న ఉత్తర కొరియా మొదటిసారిగా తన సొంత మిలటరీ నిఘా ఉపగ్రహాన్ని ప్రయోగించింది. వెంటనే అమెరికా, దక్షిణ కొరియాలు, వారి భాగస్వామ్య దేశాలు ఆ చర్యను ఖండిస్తూ, తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాలను ఉల్లంఘిస్తోందంటూ విమర్శించాయి. అమెరికా నుండి ముప్పు ఎదుర్కొంటున్న నేపథ్యంలో ఉపగ్రహాలను, క్షిపణులను ప్రయోగించే, పరీక్షించే హక్కు తమకు వుందని ఉత్తర కొరియా స్పష్టం చేసింది. ఉత్తర కొరియా సార్వభౌమాధికారాన్ని చట్ట విరుద్ధంగా నిరసిస్తూ, ఆంక్షలు విధించడమన్నది రోదసీ స్థాయిలో అమెరికా జరుపుతున్న కామెడీ అని ఉత్తర కొరియా రోదసీ సంస్థ ఒక ప్రకటనలో విమర్శించింది. పైగా గతంలో ఉత్తర కొరియా ప్రయోగాన్ని విమర్శించి... ఈనాడు అమెరికా దక్షిణ కొరియా విషయంలో ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తోందని పేర్కొంది. గ్యాంగ్‌స్టర్ వంటి అమెరికా తర్కాన్ని గనక సహించి, ఆమోదిస్తే, ప్రపంచ శాంతి, సుస్థిరతలు కోలుకోలేని రీతిలో ఘోర ప్రమాదానికి గురవుతాయని ఆ ప్రకటన విమర్శించింది. ప్రత్యర్థి ఎత్తుగడలను మరింత మెరుగైన రీతిలో పర్యవేక్షించేందుకు అదనంగా నిఘా ఉపగ్రహాలను ప్రయోగించనున్నట్లు ఉత్తర కొరియా తెలిపింది.

రాకెట్ ప్రయోగం

ఉత్తర కొరియాతో అంతరిక్ష పోరు నేపథ్యంలో దక్షిణ కొరియా సోమవారం ఘన ఇంధన అంతరిక్ష రాకెట్‌ను ప్రయోగించింది. ఇది మూడో ప్రయోగం. గతేడాది మార్చిలో, డిసెంబరులో రెండుసార్లు ప్రయోగించింది.






ఆస్ట్రేలియా సెనెటర్‌గా...

భారత సంతతికి చెందిన దేవ్‌శర్మ ప్రమాణం

మెల్‌బోర్న్ : ఆస్ట్రేలియా పార్లమెంట్‌లో భారత సంతతికి చెందిన మొదటి పార్లమెంట్ సభ్యుడు దేవ్ శర్మ సోమవారం సెనెటర్‌గా ప్రమాణ స్వీకారం చేశారు. న్యూ సౌత్ వేల్స్‌లో జరిగిన సెనెట్ ఎన్నికల్లో ఆయన విజయం సాధించారు. న్యూ సౌత్‌వేల్స్ మాజీ మంత్రి ఆండ్రూ కాన్‌స్టన్స్‌ను ఆయన 251-206 ఓట్ల తేడాతో ఓడించారు. సెనెట్ నుండి రిటైరవుతున్న మాజీ విదేశాంగ మంత్రి మారిసె పాయునె స్థానంలో దేవ్ శర్మ నియమితులు కానున్నారు. ఫెడరల్ లిబరల్ బృందంలో అదనంగా వస్తున్న శర్మకు స్వాగతం అంటూ లిబరల్ పార్టీ డిప్యూటీ నేత సుశాన్ లే వ్యాఖ్యానించారు. విదేశాంగ విధానాలకు సంబంధించి మేథావి అయిన దేవ్‌కు పార్లమెంట్, సీనియర్ దౌత్య విభాగాల్లో అపార అనుభవం వుందని లే పేర్కొన్నారు. 2013-2017 మధ్య కాలంలో ఇజ్రాయిల్‌కు ఆస్ట్రేలియా రాయబారిగా శర్మ పనిచేశారు.

26,722 యూనిట్ల రక్త సేకరణ..

రెండేండ్లలో 17,700 కి.మీ.పాదయాత్ర..



న్యూఢిల్లీ: రక్తదానం చేయడం వల్ల అపాయకరస్థితిలో ఉన్న రోగులను కాపాడవచ్చు. అంతే కాదు రక్తదానం ఆరోగ్యానికి కూడా చాల మంచింది. అయితే మనలో చాల మంది రక్తదానం చెయ్యడానికి ఆసక్తి చూపరు. అలాంటి వారికి రక్తదానం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలు వివరిస్తూ రక్తదానం పైన అవగాహన కలిపించేందుకు ఓ వ్యక్తి వేల కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. వందకు పైగా రక్తదాన శిబిరాలను ఏర్పాడు చేసి వేల యూనిట్ల రక్తాన్ని సేకరించారు. వివరాలలోకి వెళ్తే.. డిల్లీకి చెందిన కిరణ్‌వర్మ అనే సామాజిక కార్యకర్త రక్తదానంపై ప్రజలకు అవగాహన కల్పించాలని అనుకున్నారు. ఇందుకుగాను అతను పాదయాత్ర చేస్తూ ప్రజల్లో రక్తదానం పైన ఆవాహన కల్పించే సభలను ఏర్పాటు చేసాడు. అలానే ఆ ప్రాంతంలో రక్తదాన శిబిరాలను ఏర్పాడు చేసి రక్తాన్ని సేకరించేవారు. ఆలా అతను 2021 డిసెంబరు 28వ తేదీన మొదటగా కేరళ లోని తిరువనంతపురం నుండి పాదయాత్రను ప్రారంభించారు. అలా పాదయాత్ర చేస్తూ ప్రస్తుతం నాగాలాండ్‌లోని కోహిమా జిల్లాకు చేరుకున్నారు. కాగా గత రెండేళ్లలో దేశవ్యాప్తంగా 17 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల మీదుగా 229 జిల్లాల్లో పర్యటించిన ఆయన 17,700 కిలోమీటర్లు పాదయాత్ర చేశారు. ఈ క్రమంలో దేశంలో 126 రక్తదాన శిబిరాలు నిర్వహించి 26,722 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ విషయం పైన కిరణ్‌వర్మ మాట్లాడుతూ.. తాను ఇప్పటికి 17,700 కిలోమీటర్లు పాదయాత్ర చేశానని.. 2025 డిసెంబరు నెలాఖరుకు 21 వేల కి.మీ.ల పాదయాత్ర పూర్తి చేయాలన్నది తన లక్ష్యం అని తెలిపారు. కాగా 50 లక్షలమంది రక్తదాతలను ప్రోత్సహించడమే తన లక్ష్యమని.. ఈ నేపథ్యంలో పాదయాత్ర పూర్తయ్యేనాటికి దేశంలోని 10 కోట్ల మంది ప్రజలను కలుసుకుంటానని.. త్వరలో మణిపూర్, మిజోరం, త్రిపుర సహా ఈశాన్య ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు కిరణ్‌వర్మ పేర్కొన్నారు.

ఖతార్ పాలకుడితో మోడీ భేటీ

భారతీయుల ఉరిశిక్ష అంశం ప్రస్తావనపై మౌనం

న్యూఢిల్లీ : కాప్28 సదస్సుకు దుబాయ్ వెళ్ళిన ప్రధాని మోడీ అక్కడ ఖతార్ అమీర్‌తో కాసేపు మాట్లాడినట్లు వెల్లడించారు. ద్వైపాక్షిక సంబంధాలు, ఖతార్‌లోని బారత కమ్యూనిటీ సంక్షేమం గురించి మాట్లాడుకున్నట్లు మోడీ ట్వీట్ చేశారు. వీరిద్దరు కలుసుకున్నట్లు శనివారమే వీడియో క్లిప్పింగ్ బయటకు వచ్చినా అధికారికంగా ప్రకటన లేదు. దుబాయ్ నుండి వచ్చిన తర్వాతే మోడీ పోస్టు పెట్టారు. 8మంది భారతీయులకు మరణ శిక్ష విధిస్తూ ఖతార్ కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో వీరి భేటీ జరిగింది. అయితే ఈ అంశాన్ని ఖతార్ పాలకుడితో ప్రస్తావించారా లేదా అనేది తెలియరాలేదు. ఖతారీ రక్షణ సిబ్బందికి శిక్షణ ఇవ్వడానికి నిర్దేశించిన ఒమన్ కంపెనీ నియమించిన 8మంది భారత మాజీ నేవీ అధికారులపై గూఢచర్యం ఆరోపణలపై కోర్టు మరణశిక్ష విధించింది. ఈ ఉత్తర్వులకు వ్యతిరేకంగా అప్పీల్ చేసుకునే క్రమం కొనసాగుతోంది. ఇప్పటివరకు ఒక విడత విచారణ జరిగింది.



గాజా ఆస్పత్రుల్లో మృతదేహాలు ఫుల్..

కొత్త ప్రాంతాలకు విస్తరించిన దాడులు


- ఖాన్ యునిస్ దిశగా సాయుధ బలగాలు
- 800మందికి పైగా మృతి

19లక్షల మందికి పైగా నిర్వాసితులు

గాజా : మృత దేహాలతో గాజా ఆస్పత్రులు నిండిపోతున్నాయని గాజా ఆరోగ్య శాఖ డైరెక్టర్ జనరల్ మునీర్ అల్ బర్ష్ తెలిపారు. సోమవారం తెల్లవారు జాము నుండి ఆస్పత్రులకు వరసగా మృతదేహాలు వస్తూనే వున్నాయని చెప్పారు. కాల్పుల విరమణ ముగిసిన తర్వాత వరుసగా నాలుగు రోజుల నుండి ఇజ్రాయిల్ మిలటరీ దక్షిణ గాజాలో విరుచుకు పడుతోంది. కొత్త ప్రాంతాలకు దాడులను విస్తరించింది. గాజా వ్యాప్తంగా గల ఇళ్ళు, వాణిజ్య కేంద్రాలు, శరణార్ధ శిబిరాలను లక్ష్యంగా చేసుకునే దాడులు కొనసాగుతున్నాయి. శనివారం నుండి ఇప్పటివరకు 800మందికి పైగా పాలస్తీనియన్లు మరణించారని అధికారులు తెలిపారు. ఇజ్రాయిల్ సైనికులు పెద్ద ఎత్తున వైద్య పరికరాలన్నింటినీ ధ్వంసం చేయడంతో అన్ని ఆస్పత్రులు బాధితులకు ఎక్కువ కాలం సాయాన్ని అందించలేకపోవచ్చని బర్ష్ చెప్పారు. కమల్ అద్వాన్ ఆస్పత్రిలో కొద్ది గంటల్లోనే అంధకారం నెలకొంటుందని హెచ్చరించారు. అంబులెన్సులు, వైద్య సిబ్బందిని పదే పదే లక్ష్యంగా చేసుకుని దాడులు జరుగుతున్నాయని విమర్శించారు. అల్ అద్వా ఆస్పత్రికి తీసుకెళుతున్న ఒక ఆరోగ్య సంరక్షణ కార్యకర్తని కాల్చి చంపారు. 40వేల మంది గాయపడితే, కేవలం 400మంది రఫా క్రాసింగ్‌ను చేరుకోగలిగారని డైరెక్టర్ తెలిపారు. అమాయకులైన ప్రజలను దారుణంగా చంపేస్తున్నారని విమర్శించారు. ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో తెల్లవారు జామున ఇద్దరు పాలస్తీనియన్లను కాల్చి చంపగా, 60మందిని అరెస్టు చేశారు. ఇజ్రాయిల్ దాడుల్లో 75శాతానికి పైగా బాధితులు మహిళలు, పిల్లలే. రెడ్‌క్రాస్ చీఫ్ సోమవారం గాజాలో పర్యటించారు. తక్షణమే సాయం అందాలని ఆయన కోరారు.

సోమవారం ఉదయం నుండి ఇజ్రాయిల్ ట్యాంకులు, సాయుధ వాహనాలు తూర్పు ప్రాంతం నుండి ఖాన్ యునిస్ దిశగా వెళుతున్నాయి. సాలా అల్ దిన్ హైవేకు తూర్పువైపు గల ప్రజలంతా వెంటనే అక్కడ నుండి ఖాళీ చేయాలని, రఫా దిశగా వెళ్ళాలని మిలటరీ ఆదేశాలు జారీ చేసింది. ఇప్పటివరకు గాజాలో 19లక్షల మంది నిర్వాసితులయ్యారని ఐక్యరాజ్య సమితి పాలస్తీనా శరణార్థుల సహాయ సంస్థ (యుఎన్‌ఆర్‌డబ్ల్యుఎ) తెలిపింది. అంటే గాజాలో దాదాపు 80శాతం పైగా ఖాళీ అయిపోయింది. ఉత్తర గాజాలో టెలికం సర్వీసులు పూర్తిగా కుప్పకూలాయి.

ఇదిలావుండగా, ఆక్రమిత వెస్ట్ బ్యాంక్‌లో రాత్రంతా, తెల్లవారు జామున జరిపిన దాడుల్లో పలువురు పాలస్తీనియన్లను అరెస్టు చేశారు. గాజా నగరానికి తూర్పున షుజయె ప్రాంతంలో జరిగిన దాడిలో 50కి పైగా నివాస భవనాలను ధ్వంసం చేశారు. గాజాలో ఇప్పటివరకు సగానికి పైగా ఇళ్ళను ధ్వంసం చేశారు. ఆస్పత్రులతో సహా మౌలిక సదుపాయాలకు తీవ్ర నష్టం కలిగించారు. అక్కడ జరిగిన విధ్వంసకాండను చూపిస్తూ విదేశాంగ శాఖ ఎక్స్‌లో పోస్టు పెట్టింది. తమ వస్తువులు కోసం అక్కడి ప్రజలు ఆ శిధిలాల్లో జరుపుతున్న వెతుకులాట కనిపిస్తోంది. వందలాదిమంది చనిపోయారని, వందల సంఖ్యలో గాయపడ్డారని విదేశాంగ శాఖ పేర్కొంది. మరికొంతమంది శిధిలాల్లో చిక్కుకున్నారని భయపడుతున్నారు.



నెతన్యాహుపై అవినీతి విచారణ షురూ..



జెరూసలేం : ఇజ్రాయిల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుపై అవినీతి విచారణ సోమవారం పునరుద్ధరించబడింది. హమస్ దాడితో దేశంలో నెలకొన్న అత్యవసర పరిస్థితుల్లో ఇచ్చిన సస్పెన్షన్ గడువు గత వారంలో ముగియడంతో తిరిగి విచారణను చేపట్టారు. మూడేళ్ళుగా ఈ విచారణ కొనసాగుతోంది. మూడు కేసుల్లో అవినీతి, విశ్వాస ఉల్లంఘన, ముడుపులు స్వీకరించడం వంటి అభియోగాలపై విచారణను ఎదుర్కొంటున్నారు. కమ్యూనికేషన్స్ మంత్రిగా వున్న సమయంలో తనకు కావాల్సిన పని చేసి పెట్టినందుకు ఇజ్రాయిల్ టెలికం దిగ్గజ కంపెనీ బెజెక్యుకు కొన్ని ప్రోత్సాహకాలను ఇచ్చారన్నది ఒక కేసులో అభియోగం. మరో కేసులో 2007-2016 మధ్య కాలంలో 1,89,000డాలర్ల విలువైన విలాసవంతమైన బహుమతులను నెతన్యాహు అందుకున్నారని ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. ఇజ్రాయిల్ హాలివుడ్ నిర్మాత ఆర్నాన్ మిల్చాన్ లక్షల డాలర్ల మేరా పన్నులు చెల్లించకుండా వుండేలా సంబంధిత చట్టాన్ని పొడిగించడానికి మద్దతిచ్చినందుకు ప్రతిగా ఈ బహుమతులు అందాయి. ముడుపుల అభియోగాలు రుజువైతే పదేళ్లవరకు జైలు శిక్ష లేదా జరిమానా పడుతుంది. అవినీతి, విశ్వాస ఉల్లంఘనలకు మూడేళ్ళ వరకు జైలుశిక్ష పడుతుంది. అయితే తనపై వచ్చిన ఆరోపణలన్నింటినీ నెతన్యాహు తిరస్కరిస్తున్నారు. ఇదంతా వేధింపుల పర్వమని విమర్శిస్తున్నారు. సిట్టింగ్ ప్రధానిపై విచారణ ఇదే ప్రథమం.

పుస్తకం రాసిన రెండేండ్లకు

డాక్టర్‌పై క్రిమినల్ కేసు !

యూపీ పోలీసుల నిర్వాకం

మైనారిటీలను రెచ్చగొడుతున్నారంటూ అభియోగాలు



న్యూఢిల్లీ : గోరఖ్‌పూర్ ఆక్సిజన్ విషాదంపై 2021లో పుస్తకం రాసి ప్రచురించినందుకు ఉత్తరప్రదేశ్‌కి చెందిన డాక్టర్ కఫీల్ ఖాన్‌పై తాజాగా క్రిమినల్ కేసు నమోదైంది. తన పుస్తకంతో ఆయన మైనారిటీలను రెచ్చగొడుతున్నారంటూ పోలీసులు అభియోగాలు నమోదు చేశారు. గోరఖ్‌పూర్‌లోని బాబా రాఘవ్ దాస్ ఆస్పత్రిలో 2017లో ఆక్సిజన్ అందక అనేకమంది చిన్నారులు మరణించారు. ఆ ఘటనపై కఫీల్ "గోరఖ్‌పూర్ హాస్పిటల్ ట్రాజెడీ : ఎ డాక్టర్స్ మెమోయిర్ ఆఫ్ ఎ డెడ్లీ మెడికల్ క్రైసిస్" అనే శీర్షికతో ఒక పుస్తకం రాశారు. దానిపై ఈ నెల 1వ తేదీన కఫీల్‌పై కేసు నమోదైంది. ఇన్నేళ్ళ తర్వాత ఈ కేసు నమోదవడంపై ఖాన్ అయోమయానికి గురయ్యారు. అయితే, ఇటీవల విడుదలై విజయం సాధించిన జవాను సినిమాలోని ఒక సన్నివేశాన్ని అభినందిస్తూ షారుఖ్ ఖాన్‌కు రాసిన లేఖే ఈ కేసు పెట్టడానికి కారణంగా కనిపిస్తోందని ఆయన చెప్పారు. స్వంత రాష్ట్రమైన యుపిలో వేధింపులు భరించలేక ఆయన వేరే నగరానికి వచ్చి వుంటున్నారు. గోరఖ్‌పూర్ పిల్లల వైద్యుని జీవితాన్ని పరోక్షంగా ఆధారంగా చేసుకుని కొన్ని సన్నివేశాలను జవాన్ సినిమాలో చిత్రీకరించారని తాను విశ్వసిస్తున్నానని, అందుకే ఆయనను ప్రశంసిస్తూ లేఖ రాశానని ఆ కారణం వల్లనే ఈనాడు కేసు నమోదైందని ఖాన్ చెప్పారు. పాలనాపరమైన నిర్లక్ష్యం నుండి అందరి దృష్టిని మళ్లించేందుకే తనను బలిపశువును చేశారని పేర్కొంటూ తాను ఎదుర్కొన్న వేధింపులను కూడా ఆయన ఆ పుస్తకంలో వివరించారు. స్థానిక వ్యక్తి మనీష్ శుక్లా ఇచ్చిన ఫిర్యాదు మేరకు లక్నోలోని కృష్ణనగర్ పోలీసు స్టేషన్‌లో ఖాన్‌తో సహా మరో ముగ్గురు, నలుగురిపై కేసు నమోదైంది.

కర్నాటకలో దారుణం..

అందరు చూస్తుండగానే కొడవలితో హత్య



బెంగళూరు: ఎంత టెక్నాలజీ పెరిగినా.. దారుణాలు మాత్రం ఆగడం లేదు. రోజుకో ఎక్కడో చోట చంపడం, హత్యాచారాలు, దొంగతనాలు.. ఇలా ఎన్నో విధ్వంసాలు జరుగుతున్నాయి. ఇలాంటి దాడులకు సంబంధించి ప్రభుత్వాలు ఎన్ని చట్టాలు, నిర్ణయాలు తీసుకున్నా.. ఈ దారుణాలు మాత్రం ఆగడం లేదు. తాజాగా.. కర్నాటకలో ఓ వ్యక్తిని కొడవలితో దారుణంగా హత్య చేసిన ఘటన వెలుగులోకి వచ్చింది. చుట్టుపక్కల జనాలు అందరూ చూస్తుండగానే కొడవలితో నరికి చంపాడు. వివరాల్లోకి వెళ్తే.. కర్ణాటకలోని ధార్వాడ్ జిల్లాలో ఆదివారం హత్యా ఘటన చోటు చేసుకుంది. ఓ వ్యక్తి కొడవలితో మరో వ్యక్తిని పలుమార్లు నరికి చంపాడు. ఈ ఘటనకు సంబంధించి అక్కడున్న సీసీ కెమెరాల్లో రికార్డైంది. నిందితుడు మాత్రం ఏ మాత్రం భయం, బెరుకు లేకండా బాధితుడిపై దాడికి దిగాడు. కాగా.. కొడవలితో దాడి చేస్తున్నప్పుడు స్థానికులు ఆపకుండా, ఫోన్లలో ఈ దాడిని మొత్తం వీడియో తీశారు. ఈ ఘటనపై సమాచారం పోలీసులకు సమాచారం అందించిన స్థానికులు.. ఘటనా స్థలానికి చేరుకున్నారు. అనంతరం హత్యా వివరాలు సేకరించి, మతుడు నింగప్ప హడపాడ (60)గా గుర్తించారు. మరోవైపు.. హత్యకు సంబంధించిన వీడియో ఫుటేజీని పోలీసులు స్వాధీనం చేసుకుని.. ఈ ఘటనపై దర్యాప్తు ప్రారంభించారు. ఆస్తి తగాదాల కారణంగానే హత్య జరిగి ఉండొచ్చని పోలీసులు అనుమానిస్తున్నారు.



నా మాటలను బీజేపీ వక్రీకరించింది..

సనాతన వివాదంపై ఉదయనిధి

చెన్నై: సనాతన వివాదంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ మరోసారి స్పందించారు. నిన్న కరూర్ జిల్లాలో జరిగిన ఓ కార్యక్రమంలో ఆయన ప్రధాని నరేంద్ర మోడీ, బీజేపీని తప్పుపట్టారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని తాను చేసిన ప్రకటనపై మరోసారి వివరణ ఇచ్చుకొన్నారు. తాను గతంలో చేసిన వ్యాఖ్యలను వక్రీకరించి మధ్యప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో ప్రధాని నరేంద్ర మోదీ వాడుకొన్నారని ఆరోపించారు. "నేను నరమేధానికి పిలుపు ఇచ్చినట్లు ప్రధాని చెప్పారు. ఈ క్రమంలో నేను అనని మాటలు కూడా అన్నట్లు మోదీ ప్రజలకు చెప్పారు. కానీ, నేను ప్రతి ఒక్కరిని సమానంగా చూడాలని మాత్రమే అన్నాను. దానిని వారు చిలువలు పలువలుగా వక్రీకరించారు. దీంతో దేశం మొత్తం నా వ్యాఖ్యలు చర్చనీయాంశమయ్యాయి" అని పేర్కొన్నారు. "నా తలపై ఓ బాబా రూ.5 కోట్ల నుంచి రూ.10 కోట్ల బహుమతిని ప్రకటించారు. ప్రస్తుతం ఆ కేసు కోర్టులో నడుస్తోంది. నాకు న్యాయస్థానాలపై నమ్మకం ఉంది. వారు క్షమాపణ చెప్పాలని కోరారు. నేను మాత్రం అటువంటిదేమీ ఉండదని చెప్పాను. నేను స్టాలిన్ కుమారుడిని, కలైంజ్ఞర్ మనవడిని. వారి భావజాలాన్ని మాత్రమే గౌరవిస్తానని వెల్లడించాను" అని ఉదయనిధి స్టాలిన్ స్పష్టం చేశారు. సెప్టెంబరు నెలలో తమిళనాడులో జరిగిన ఓ కార్యక్రమంలో ఉదయనిధి మాట్లాడుతూ.. "సనాతన ధర్మాన్ని నిర్మూలించాలి" అంటూ వ్యాఖ్యానించారు. సనాతన ధర్మం అనేది సామాజిక న్యాయానికి వ్యతిరేకమని పేర్కొన్నారు. దీనిపై దేశవ్యాప్తంగా దుమారం చెలరేగింది. దీంతో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాలని అభ్యర్థిస్తూ 262 మంది ప్రముఖులు.. భారత ప్రధాన న్యాయమూర్తికి లేఖ రాశారు. ఇందులో మాజీ న్యాయమూర్తులు, మాజీ ఉన్నతాధికారులు కూడా ఉన్నారు. ఇక ఉదయనిధిపై పలు రాష్ట్రాల్లో పోలీసు కేసులు కూడా నమోదయ్యాయి.



యూపీలో విషాదం..

గుడిసెలో మంటలు అంటుకుని ముగ్గురు చిన్నారులు మృతి

అహ్మదాబాద్: ఉత్తరప్రదేశ్ లో తీవ్ర విషాదం చోటు చేసుకుంది. ప్రమాదవశాత్తు గుడిసెలకు నిప్పంటుకుని అందులో ఉన్న ముగ్గురు చిన్నారులు మత్యువాత చెందారు. ఈ ఘటన జస్రానా పోలీస్ స్టేషన్ పరిధిలోని ఖాదిత్ గ్రామంలో జరిగింది. శనివారం అర్ధరాత్రి ఈ ప్రమాదం జరిగినట్లు పోలీసులు చెబుతున్నారు. డేరా బంజారా ప్రాంతంలోని తమ గుడిసెలో రాత్రిపూట పిల్లలు నిద్రిస్తుండగా మంటలు వ్యాపించాయి. దీంతో మంటలు చెలరేగగా.. ముగ్గురు చిన్నారులు అగ్నికి ఆహుతైనట్లు పోలీసులు పేర్కొన్నారు. పిల్లలను రక్షించేందుకు వారి తండ్రి షకీల్ ప్రయత్నించాడు. కానీ ఎంతకు కాపాడేందుకు వీలుకాకపోవడంతో ఇద్దరు మంటల్లో కాలిపోగా, ఒక చిన్నారిని గుర్తించి ఆసుపత్రికి తరలించారు. అయితే చిన్నారి కూడా చికిత్స పొందుతూ మతి చెందింది. మరోవైపు రక్షించబోయిన తండ్రికి కూడా తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం అతను చికిత్స పొందుతున్నట్లు రూరల్ ఎస్పీ రణవిజయ్ సింగ్ తెలిపారు. మతి చెందిన చిన్నారులు సామ్నా(7), అనీస్ (4), రేష్మ (2)గా గుర్తించారు. అనీస్, రేష్మ మంటల్లో కాలిబూడిద కాగా.. సామ్నా ఆసుపత్రిలో చికిత్స పొందుతూ చనిపోయినట్లు పోలీసులు తెలిపారు. అర్ధరాత్రి నిద్రిస్తున్న సమయంలో ఈ ఘటన చోటు చేసుకున్నట్లు పేర్కొన్నారు. మరోవైపు.. ఈ ఘటనపై జిల్లా మేజిస్ట్రేట్ ఉజ్వల్ కుమార్ మాట్లాడుతూ.. ఈ ఘటనపై తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అంతేకాకుండా.. చిన్నారుల కుటుంబానికి విపత్తు సహాయ నిధి నుంచి సాయం అందిస్తామన్నారు. కాగా.. ఈ ఘటనపై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

అటువంటి సందర్భంలో

పరిమిత బెయిల్ చట్టవిరుద్ధమే : సుప్రీం కోర్టు



న్యూఢిల్లీ: ఏదైనా కేసులో నిందితుడు బెయిల్ పొడిగింపు పొందడానికి అర్హుడుగా తేలిన సందర్భంలో అతనికి పరిమిత కాల బెయిల్ మంజూరు చేయడం చట్టవ్యతిరేకమని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అటువంటి ఆదేశాలు స్వేచ్ఛా హక్కు ఉల్లంఘనేనని పేర్కొంది. నార్కోటిక్ డ్రగ్స్, సైకోట్రోపిక్ సబ్‌స్టాన్సస్ (ఎన్‌డీపీఎస్) చట్టం 1985 కింద అభియోగాలు ఎదుర్కొంటున్న ఓ వ్యక్తికి సంబంధించిన బెయిల్ పిటిషన్‌ను సుప్రీం కోర్టు విచారించింది. ఆ సందర్భంగా.. ఆ తరహా ఆదేశాలు కక్షిదారుపై అదనపు భారం మోపుతాయని సర్వోన్నత న్యాయస్థానం పేర్కొంది. అటువంటి సందర్భాల్లో ఆ వ్యక్తి పూర్తిస్థాయి బెయిల్ కోసం తాజాగా దరఖాస్తు దాఖలు చేసుకోవలసిన పరిస్థితి ఎదురవుతుందని వ్యాఖ్యానించింది.

ఇది కాంగ్రెస్ ఓటమి, ప్రజలది కాదు : మమతా బెనర్జీ

న్యూఢిల్లీ :" ఇది కాంగ్రెస్ ఓటమి, ప్రజలది కాదు" అని పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి, తణమూల్ కాంగ్రెస్ అధ్యక్షురాలు మమతా బెనర్జీ వ్యాఖ్యానించారు. నాలుగు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలపై సోమవారం అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆమె మీడియాతో మాట్లాడారు. ప్రతిపక్ష కూటమి ఇండియాలోని మిగిలిన పార్టీలతో సీట్లపంపకం లేకపోవడం వలనే ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయిందని అన్నారు.తెలంగాణలో కాంగ్రెస్ విజయం సాధించిందని, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, రాజస్థాన్‌లలోనూ కాంగ్రెస్ గెలవాల్సింది కానీ.. కొన్ని ఓట్లను ఇండియా కూటమిలోని పార్టీలు చేజిక్కించుకోవడంతో ఓటమిపాలైందని ఇదే వాస్తవమని అన్నారు. ఈ ఎన్నికల్లో ఇండియా కూటమిలోని పార్టీలతో కలిసి పోటీ చేసేందుకు కాంగ్రెస్ ముందుకు రాలేదని, దీంతో ఓట్ల విభజన జరిగిందని అన్నారు.

భావజాలంతో పాటు గెలిచేందుకు సరైన వ్యూహం, ప్రణాళిక కూడా ఉండాలని, 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఇండియా కూటమిలోని పార్టీల మధ్య సీట్ల సర్దుబాటు ఒప్పందం జరిగితే కేంద్రంలో బిజెపిని గద్దెదించవచ్చని స్పష్టం చేశారు.

'విద్వేష' హిమంతం!

సాధారణంగా ఎన్నికలనగానే ఓటర్లను ప్రసన్నం చేసుకునేందుకు నాయకులు పోటీ పడతారు. అనేక తాయిలాలు ప్రకటిస్తారు. హామీల వర్షం కురిపిస్తారు. ఏదో రకంగా ఓటర్లని ప్రభావితం చేసే పనిలో ఉంటారు. కానీ బీజేపీ నాయకులు దీనికి విరుద్ధం! అంటే వారు హామీలివ్వరని కాదు! వేదిక ఏదైనా వారు వల్లించే మంత్రం మాత్రం ప్రజల మధ్య చీలికలు పెట్టడం. దాంతో ఓట్లు పోలరైజేషన్.





నమిలికొండ అజయ్‌కుమార్

తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ ముగిసింది. 3న ఫలితాలు వెలువడ్డాయి. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది. అయితే రాష్ట్రంలో తామే గెలవబోతున్నామని, ప్రగల్భాలు పలికిన బీజేపీ సింగిల్ డిజిట్‌కు పరిమితమైంది. ఇటీవల జరిగిన ప్రచారం లో బీజేపీ అభ్యర్థుల గెలుపునకు ఆ పార్టీ అగ్రనేతలు చేసిన వ్యాఖ్యలు, విద్వేషాలను పెంచేవిగా ఉండటం అభ్యంతరకరం. ప్రచారంలో భాగంగా అస్సాం ముఖ్య మంత్రి హిమంత బిశ్వశర్మ హైదరాబాద్‌లో ఓ సభలో ప్రసంగించారు. రాష్ట్రంలో బీజేపీని గెలి పిస్తే అధికారంలోకి వచ్చిన అరగంటలో హైదరాబాద్ పేరును భాగ్యనగరంగా మారుస్తామని చెప్పారు. అంతకుముందు హైదరాబాద్ పేరు భాగ్యనగర్‌గానే ఉండేదని, 1590లో కులీ కుతుబ్‌షా పేరు మార్చారని ఆరోపించారు. హైదరాబాద్ సంస్కృతి సంప్రదాయాలు తెలిసిన వారెవరూ ఇలా మాట్లాడరు. హైదరాబాద్ మత సామరస్యానికి ఓ ప్రతీక. హిందూ, ముస్లింలు ఐక్యమత్యంతో ఉంటారు. ఇరువైపులా పండగలేవి జరిగినా శాంతి యుతంగా జరుపుకుంటారు. దానికి ఇటీవల జరిగిన ఓ ఉదాహరణ చూస్తే ఇక్కడి మతసామరస్యత ఏవిధంగా ఉంటుందో తెలుస్తుంది. సెప్టెంబర్‌లో వినాయకచవితి ఉత్సవాలను హిం దూ ప్రజలు ఘనంగా నిర్వహించారు. నెలాఖరులో వినాయక నిమజ్జనం రోజే ముస్లింలు పవిత్రంగా భావించే ఈద్ మిలాన్‌నబీ వచ్చింది. వారు కూడా ప్రతియేటా ప్రదర్శనలు తీస్తుంటారు. కానీ వినాయక నిమజ్జనానికి ఆటంకం కలగకుండా ముస్లిం మత పెద్దలు తమ పండగను ఒకరోజు అంటే అక్టోబర్ ఒకటికి వాయిదా వేసుకున్నారు. ఇది కదా అసలైన మతసామరస్యత అంటే... ఇది కదా అసలైన భారతీయ జీవన విధానం అంటే.. ఇదే కదా. అంతేకాదు నిమజ్జనం దారుల్లో హిందువులకు మంచినీళ్ల ప్యాకెట్లు, తినుబండారాలు కూడా అందజేశారు. ఇవేమి తెలియని బీజేపీ నేతలు ఎక్క డినుంచో వచ్చి హైదరాబాద్ పేరును మారుస్తామంటున్నారు. ప్రజల మధ్య విభేదాలను సృష్టిస్తున్నారు. హిందూ, ముస్లింల మధ్య విధ్వంసక రచనకు పూనుకుంటున్నారు. ఇదంతా ఎందుకు చేస్తున్నారంటే విద్వేషంతో తాము అనుకునే అల్లర్లు, ఘర్షణల ద్వారా తమ హిందూత్వ ఆధిపత్యంతో ఓట్లు రాబట్టుకునేందుకు చేసే ప్రయత్నం!

అంతే కాదు, హిమంత సూర్యచంద్రులున్నంత వరకు సనాతన ధర్మం పరిఢవిల్లుతుందని చెప్పారు. ఏ ఒక్కరూ సనాతన ధర్మాన్ని ఏమీ చేయలేరని కూడా అన్నారు. వారు చెప్పే సనాతన ధర్మం ఎలాంటిదో తమిళనాడు డీఎంకే నేత ఉదయనిధి స్టాలిన్ వ్యాఖ్యలతో ప్రపంచానికే అర్థమైంది. అణగారిన ప్రజల్ని మరింత అగాథంలో పడేసి, అగ్రవర్ణాలకు పెద్దపీట వేసి దళితుల్ని బానిసలుగా కొనసాగించేదే సనాతన. ఇంకా తాము తీసుకొస్తున్న యూనిఫామ్ సివిల్ కోడ్‌ను తెలంగాణలోనూ అమలు చేస్తామన్నారు. ముస్లింలకు ఇస్తున్న రిజర్వేషన్లు రద్దు చేస్తామని ప్రసంగించారు. హిందువుగా పుట్టినం దుకు గర్వపడేలా చేస్తానన్నారు. ఈ వ్యాఖ్యలన్నీ కూడా ఏం సూచిస్తున్నాయి? ప్రజల మధ్య విద్వేషాలను సృష్టిస్తున్నాయి. ఆయన ప్రతి మాట వెనుక మతపరమైన ద్వేషం పెల్లుబుకుతున్నది. ప్రస్తుతం అధికారంలో ఉన్న ప్రభుత్వంలో లోపాలుంటే వాటిని సరిచేస్తామనడం, లేదంటే అంతకన్నా మంచి ప్రతిపాదనలతో ముందుకు రావడం చేయాలి. దీన్ని బట్టి చూస్తే వారికి కావాల్సింది ప్రజా సంక్షేమం కాదని అర్థమవుతోంది. హిందూ, ముస్లింల మధ్య విభేదాలు సృష్టించడం, ఆ పేరుతో రాజకీయాలు చేయడమని స్పష్టమవుతోంది. ఇంకెంత కాలం ఈ ప్రవచనాలతో విద్వేషగీతం ఆలపిస్తారు? ఇంకెంతకాలం హిందూత్వ ప్రసంగాల్లో ప్రజల్ని ముం చుతారు? ఇంకెంతకాలం మతం ముసుగులో మారణహోమాల్ని సృష్టిస్తారు? ఇప్పటికే మణిపూర్‌లో తెగల మధ్య పెట్టిన చిచ్చు ఇంకా ఆరనే లేదు. వంద లాది మంది చనిపోయారు. కోట్ల రూపాయల ఆస్తులు ధ్వంసమయ్యాయి. కుకీలను నడిరోడ్డుపై నగ్నంగా పరిగెత్తించి మరీ చంపారు. చనిపోయిన వారి కుటుంబాలను పర మార్శకు కూడా ప్రధానికి తీరిక లేదు. కానీ వరల్డ్ కప్ ఫైనల్ మ్యాచ్‌ను ఓపికగా చూసే సమయం ఉంది. దీన్ని బట్టి ఏమి అర్థం చేసుకోవాలి. దేశంలో ఏం జరుగుతోందో? విద్వేషపు రాజకీయాలే నేడు ప్రజల్ని పరిపాలిస్తున్నాయి.

> **అస్సాంలో బహుభార్యత్వ నిషేధం వైపు అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రెండోపెండ్లి చేసుకోవడానికి వారి మతాలు అనుమతించినప్పటికీ ఇది అస్సాంలో వర్తించదట. ఒక వేళ రెండో పెండ్లి చేసుకోవాల నుకుంటే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలట. దాన్ని పరిశీలించిన మీదట అనుమతి ఇస్తే ఇస్తుందట, లేదంటే ఇవ్వదంట. ఏదైనా ప్రభుత్వం ఆదేశం ప్రకారం నడుచుకోవాలట. దీనిపై అసెంబ్లీలో బహుభార్యత్వపు నిషేధం బిల్లును తీసుకొచ్చి సమగ్ర వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈ అసంబద్ధ నిర్ణయంపై కూడా అక్కడ అసహనం పెల్లుబికింది. భార్య సంతాన యోగం లేకుంటే ఇరువురి అనుమతితో రెండో పెండ్లి చేసుకోవచ్చని హిందూ వివాహ చట్టం చెబుతోంది. కానీ ఆరెస్సెస్-బీజేపీ నేతలకు హిందూ వివాహం చట్టం పట్టదు. హిందూత్వతో రాజకీయాలు చేయడంతో మాత్రం తెలుసు.**

ఇది ఒక్క తెలంగాణలో కాదు హిమంత ఎక్కడి కెళ్లినా ఇదే విద్వేషం వెళ్లగక్కుతున్నారు? ఛత్తీస్‌గఢ్ ప్రచారంలోనూ ఇదే తంతు. కవార్ధాలో జరిగిన ఎన్నికల ప్రచారంలో బీజేపీ అభ్యర్థి విజయ్‌శర్మకు మద్దతుగా ప్రసంగించారు. అక్కడినుంచి ఎన్నికైె అసెంబ్లీలో ఏకైక ముస్లిం మంత్రిగా ఉన్న కాంగ్రెస్ నాయకుడు మహ్మద్ అక్బర్‌ను ఇష్టారీతిన తూలనాడుతు మాట్లాడారు. 'ఒక అక్బర్ ఎక్కడికైనా వస్తే, అతను వంద మంది అక్బర్లను పిలుస్తాడు. కాబట్టి వీలైనంత త్వరగా అక్బర్‌ను ఇంటికి పంపకపోతే మాత (తల్లి) కౌశల్య భూమి అపవిత్రం' అవుతుంది అన్నారు. అయోధ్య వివాదం నుంచి మొదలుకుని పశ్చిమాసియాలో కొనసాగుతున్న సంఘర్షణ వరకు, సొంత రాష్ట్రంలో వలసల వరకు అక్బర్ అనే పదాన్ని ముస్లింలకు ఒక రూపకం వలే ఉపయోగించాడు. దీనిపై ఈసీ ముఖ్యమంత్రికి షోకజ్ నోటీస్ జారిచేసింది. ఇదే ఏడాది జులైలో ఇలాంటి వివాదాస్పద వ్యాఖ్యలు చేసినందుకు, మతాల మధ్య చిచ్చు, ఉద్దేశపూర్వక ప్రసంగాలపై నాగోన్ సదర్ పోలీస్ స్టేషన్‌లో సీఎంపై ఎఫ్ఐఆర్ దాఖలైంది. అక్కడి మియా వర్గానికి చెందిన ప్రజల్ని రాష్ట్రం నుంచి బహిష్కరిస్తామని సీఎం చెప్పడమే ఇందుకు కారణం. మత సామరస్యాన్ని కాపాడాల్సిన ముఖ్య మంత్రి చేసిన వ్యాఖ్యలు మతాల మధ్య చీలికను పెంచుతున్నాయని పెద్ద దుమారమే రేగింది.

ఇదే కాదు అస్సాంలో బహుభార్యత్వ నిషేధం వైపు అడుగులు వేస్తున్నారు. ప్రభుత్వ ఉద్యోగులు రెండో పెండ్లి చేసుకోవడానికి వారి మతాలు అనుమతించినప్పటికీ ఇది అస్సాంలో వర్తించదట. ఒక వేళ రెండో పెండ్లి చేసుకోవాలనుకుంటే ప్రభుత్వానికి దరఖాస్తు చేసుకోవాలట. దాన్ని పరిశీలించిన మీదట అనుమతి ఇస్తే ఇస్తుందట, లేదంటే ఇవ్వదంట. ఏదైనా ప్రభుత్వం ఆదేశం ప్రకారం నడుచుకోవాలట. దీనిపై అసెంబ్లీలో బహుభార్యత్వపు నిషేధం బిల్లును తీసుకొచ్చి సమగ్ర వివరాలు వెల్లడిస్తామని చెప్పారు. ఈ అసంబద్ధ నిర్ణయంపై కూడా అక్కడ అసహనం పెల్లుబికింది. భార్య సంతాన యోగం లేకుంటే ఇరువురి అనుమతితో రెండో పెండ్లి చేసుకోవచ్చని హిందూ వివాహ చట్టం చెబుతోంది. కానీ ఆరెస్సెస్-బీజేపీ నేత లకు హిందూ వివాహం చట్టం పట్టదు. హిందూ త్వతో రాజకీయాలు చేయడంతో మాత్రం తెలుసు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో తమ స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వారికి నచ్చిన నిర్ణయాలు తీసుకుంటారని చెప్పేందుకు ఇదో రుజువు. ఒక్క హిమంతే కాదు మోడీ నుంచి మొదలుకుని కేంద్రమంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలంతా మత సామరస్యాన్ని దెబ్బతీసే విధంగానే ఈ ఎన్నికల ప్రచారంలో వ్యాఖ్యానించారు. ప్రజల మధ్య చీలికను తెచ్చే ప్రయత్నం చేశారు. ఐదు రాష్ట్రాల ఎన్నికలు ముగిశాయి. కానీ వచ్చేది పార్లమెంట్ ఎలక్షన్స్. ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన సమయమిది.

సెల్ : 9490099140

దారి తెలిసిన నడక

పరిణామ సిద్ధాంతం తర్వాత దేవుడు ఈ సృష్టిని సృష్టించాడనే ఊహాతీత భావన పటాపంచలైంది. దేవుడు అనే భావన గుట్టు తేలితే మతం నిలబడదు. కాబట్టి మత భావన గల పాలకులకు "నేచురల్ సెలక్షన్ థియరి" అనే సత్యాన్ని కనుమరుగు చేసే ఆలోచనతో డార్విన్ పరిణామ సిద్ధాంతం అనే సత్యాన్ని పాఠ్యాంశాల నుండి తొలగించారు. సహజ సూత్రాలు, ప్రకృతి న్యాయాలను పాతర వేసి అవివేకమైన మత భావనలను చరిత్రగా చూపే ప్రయత్నంలో భాగమే ఇదంతా అని చెప్పవచ్చు. శ్రీనివాస్ చెప్పినట్టు ఏ దేశమైనా మైథాలజీ ని చరిత్రను వేరువేరుగా చూస్తాయి. కానీ భారతదేశం నాగరిక ఆలోచనలతో ముందుకు వెళుతుందని భావిస్తున్న క్రమంలో ఇప్పటి పాలకులు మైథాలజీని చరిత్రగా బుకాయిస్తూ ప్రజలందరూ దాన్ని నమ్మాలని బలవంతం పెట్టడం అనేది ఒక అనాగరిక చర్య.



\- డా. చెమన్

సమకాలీన రాజకీయ, సామాజిక అంశాల పరిశీలనలో ఎర్రోజు శ్రీనివాస్‌ది ఒక ప్రత్యేక స్థానం. రాష్ట్రంలోనూ దేశంలోనూ జరుగుతున్న రాజకీయ ముఖచిత్రాన్ని ఆయన తన కలం ద్వారా ఎప్పటికప్పుడు మన ముందు ఉంచుతూ వస్తున్నాడు. అలా వివిధ పత్రికల్లో ఆయా సందర్భాలలో ఆయన రాసిన వ్యాసాల్లో నుండి ఇరవై రెండు వ్యాసాలతో కూడిన వ్యాస సంపుటిని "నడక - దశాబ్ది గమనం" పేరుతో ఇటీవల వెలువరించాడు. తెలంగాణ సాధించిన ఈ పది సంవత్సరాల కాలంలో తెలంగాణలో వచ్చిన వివిధ అభివృద్ధి కార్యక్రమాల విశ్లేషణతో పాటు భారత రాజకీయాలు, ఆర్థిక అంశాలు, పెడదారి పట్టిన మత రాజకీయ పోకడలు మొదలైన వాటిపైన శ్రీనివాస్ ప్రత్యేకంగా దృష్టి సారించారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమంలో పాలుపంచుకున్న ఎర్రోజు శ్రీనివాస్ తెలంగాణ రాష్ట్ర అవతరణ తర్వాత కూడా క్రియాశీలక పాత్రను పోషిస్తూ తెలంగాణకు జరుగుతున్న అన్యాయాల పట్ల తనదైన విశ్లేషణతో వ్యాసాలు రాస్తున్నారు. గోదావరి కృష్ణానది జలాల్లో తెలంగాణకు జరుగుతున్న అన్యాయంపై ఆయన రాసిన "ముందు పంపకాలు తర్వాతే బోర్డు" వ్యాసంలో విపులంగా చర్చించారు. సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధంగా ఒక గెజిట్ ద్వారా నీటిపారుదల శాఖలను తన గుప్పెట్లో పెట్టుకున్న కేంద్రం విధానాలను సామాన్యుడికి సైతం అర్థమయ్యేట్టుగా వివరించారు. ఉమ్మడి రాష్ట్రంలో 70 ఏళ్లపాటు నిర్మాణానికి నోచుకోని ప్రాజెక్టులను పూర్తిచేసుకునే ప్రయత్నానికి కేంద్రం విధానాలు అడ్డంకిగా మారాయి అన్నది శ్రీనివాస్ అభిప్రాయం.

అలాగే రాష్ట్ర విభజన చట్టంలో పేర్కొన్న అంశాలు కార్యరూపం దాల్చకపోవడం కేంద్రం అటువైపుగా ప్రయత్నాలు చేయకపోవడం విభజన ద్వారా రాష్ట్రానికి దక్కవలసిన ఆస్తులు సంస్థలు పూర్తిస్థాయిలో కేటాయించకపోవడం అనేది రాష్ట్ర విభజన స్ఫూర్తికి విఘాతం కలిగించే విషయం. నిజానికి కేంద్రం రెండు రాష్ట్రాల మధ్య ఒక పెద్దన్నగా ఉంటూ విభజన చట్టంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి. కానీ కేంద్రం తెలంగాణ పట్ల వివక్షను పాటిస్తూ దిగజారుడు రాజకీయాలను సూచిస్తున్నది. పదేళ్లయినా విభజన చట్టంలోని సూత్రాలను అమలుపరచకపోవడం ప్రజాస్వామ్య స్ఫూర్తికే విరుద్ధం.

భారతదేశంలో సంచలనం సృష్టించిన రైతు చట్టాలు దానికోసం వివిధ రాష్ట్రాల రైతులు చేసిన ఆందోళనలు రైతు చట్టాల చరిత్రలో గుర్తుండిపోయే ఘట్టాలు. కేంద్రం తీసుకువచ్చిన మూడు రైతు వ్యతిరేక చట్టాలను దేశ రైతులు, మేధావులు వ్యతిరేకించినా కేంద్రం మొండి పట్టుదలకు పోవడం వలన దేశమంతటా ఆందోళనలు జరిగాయి. రైతు ప్రయోజనాలకే ఈ చట్టాలని కేంద్రం బుకాయింప చూసినా ఆ చట్టాలు కార్పొరేట్ శక్తులకు భారత వ్యవసాయాన్ని ధారదత్తం చేసే ఒక కుట్రగా శ్రీనివాస్ లాంటి వారు విశ్లేషణతో చెప్పారు. బి.ఎస్.ఎన్.ఎల్, రైల్వేలు, ఎల్ఐసి లాంటి జాతీయ సంపదలను కార్పొరేట్లకు కట్టబెట్టిన కేంద్రం వ్యవసాయాన్ని కూడా రైతన్నల చేతుల్లోంచి లాక్కునే ప్రయత్నాన్ని ఆయన తన వ్యాసంలో ఎండగట్టారు.

కాలక్రమంలో జరుగుతున్న సంఘటనలను, పరిణామాలను రికార్డు చేసిన దాన్ని చరిత్ర అంటాం. కానీ ఆయా కాలాల్లో మనకు ఇష్టం లేని వ్యక్తులు పాలిస్తే లేదా మనకు నచ్చని సిద్ధాంతాలు ప్రజల్లో పాదుకుంటే ఆ చరిత్రను చరిత్ర ఘట్టాల నుండి తొలగించడం పూర్తిగా అనాగరికం. ఈ అనాగరిక చర్యలను తప్పుపడుతూ ఎర్రోజు శ్రీనివాస్ "దేశ చరిత్రపై కాషాయ కత్తి" పేరుతో నాలుగు వ్యాసాలు రాశారు. పాలకులు చరిత్రను మార్చి, చరిత్రకాలాన్ని తొలగించి తమకు నచ్చిన వాటిని మాత్రమే చరిత్రగా ప్రచారం చేసుకునే ఆలోచనలో భాగంగా విద్యార్థుల పాఠ్యపుస్తకాల నుంచి ఆ భాగాలను తొలగించడం అనేది పూర్తిగా నియంతృత్వ చర్య. ఎన్సీఈఆర్టీ కొత్తగా ప్రచురించిన 11, 12 తరగతి పాఠ్యాంశాల్లోంచి భారత ప్రజాస్వామ్యం-వైవిధ్యం, భారతదేశంలో ప్రజా పోరాటాలు-ఉద్యమాలు, ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాళ్లు, స్వాతంత్ర్యం అనంతరం భారతదేశంలో రాజకీయాలు లాంటి పాఠ్యాంశాలను కేంద్రం తొలగించడం వల్ల భారత ప్రజాస్వామ్యాన్ని ఎలా కాపాడుకోవాలో ముందు తరానికి తెలి యకుండా పోతుందనేది శ్రీనివాస్ ఉద్దేశం. ముఖ్యంగా భారత జాతిపిత మహాత్మా గాంధీని హత్య చేసిన గాడ్సేకు ఉన్న ఆర్ఎస్ఎస్ అనుబంధం, ఆ హత్య తర్వాత ఆర్ఎస్ఎస్ పైన విధించిన నిషేధం లాంటి చరిత్ర ఘట్టాలను తొలగించి మహాత్మాగాంధీని హిందూ వ్యతిరేకిగా చిత్రించే ప్రయత్నాన్ని శ్రీనివాస్ వివరించారు.



ముఖ్యంగా సమాజంలో గొప్ప పరిణామం తీసుకువచ్చిన పర్యావరణ పరిరక్షణ ఉద్యమాలు, చిప్కో ఉద్యమం, నర్మదా బచావో ఉద్యమం, నక్సలైట్ ఉద్యమం, రైతాంగ సాయుధ పోరాటాలు, ఆదివాసుల హక్కుల కోసం జరిగిన పలు పోరాటాల పాఠ్యాంశాలను తొలగించడం అనేది భారత భవిష్యత్తుకు గొడ్డలిపెట్టు. చరిత్రలో జరిగిన అసమానతలను, హక్కుల కోసం సంవత్సరాలుగా జరిగిన ఉద్యమాలను, పోరాటాలను తొలగిస్తే భవిష్యత్ తరం సమస్యలకు పరిష్కారాన్ని కనుక్కోవడంలో క్రియాశీలకమైన ఆలోచనలు అందించే అవకాశం ఉండదనేది శ్రీనివాస్ విశ్లేషణ. దేశ విభజన సమయంలో తలెత్తిన సమస్యలను పరిష్కరించడంలో మహాత్మా గాంధీ చేసిన ప్రయత్నాన్ని కూడా పాఠ్యాంశాల నుండి తొలగించారు. దీనివల్ల రాబోయే తరాలకు సామరస్య సమ జీవనం గురించి ఎలా తెలుస్తుందనేది శ్రీనివాస్ ప్రశ్న. మొఘల్ రాజ్య చరిత్రను పాఠ్యాంశాల నుండి తొలగించడం ఉద్దేశపూర్వకంగా కేంద్ర ప్రభుత్వం చేసిన చర్య. ఆ కాలంలోని ఆధునిక పరిపాలన విధానాలు, దేశవ్యాప్త సర్వే, వ్యవసాయ రంగంపై జరిగిన కృషి కావాలనే తొలగించడం అనేది ప్రభుత్వం కేవలం కాషాయ దృష్టి కలిగి ఉండడమే. అక్బర్ కాలంలో జరిగిన అభివృద్ధిని వివరిస్తూ ఆ అభివృద్ధికి కారకుడు అయిన రాజు పేరును తొలగించడం అనేది విద్యార్థులకు ఆ రాజు పేరు తెలియకుండా చేయాలనే కుట్రనే దాగి ఉన్నదని శ్రీనివాస్ చెబుతున్నాడు.


మరీ ముఖ్యంగా డార్విన్ పరిణామ సిద్ధాంతాన్ని తొలగించడం అనేది పూర్తి అవివేక చర్య. అనేక సంవత్సరాల కృషి తర్వాత రుజువులతో కూడిన మానవ పరిణామ సిద్ధాంతాన్ని ప్రపంచమంతా అనుసరిస్తూ ఆ సిద్ధాంతం ఊతంగా అనేక ఆవిష్కరణలు జరిగాయి. థామస్ హాక్సిలే, జోసెఫ్ హుకర్, రస్సెల్ లాంటి ప్రపంచ ప్రముఖ శాస్త్రవేత్తలతో కలిసి ఆయన చేసిన పరిశోధనలు ప్రపంచ మానవ పరిణామ చరిత్రకు కొత్తదారులు వేశాయి. కానీ నేడు భారత పాలకులు సంకుచితమైన మత ధోరణలతో ఆ పాఠ్యాంశాలను తొలగించడం పైన శ్రీనివాస్ తన నిరసనను వ్యక్తిపరిచాడు. పరిణామ సిద్ధాంతం తర్వాత దేవుడు ఈ సృష్టిని సృష్టించాడనే ఊహాతీత భావన పటా పంచలైంది. దేవుడు అనే భావన గుట్టు తేలితే మతం నిలబడదు. కాబట్టి మత భావన గల పాలకులకు "నేచురల్ సెలక్షన్ థియరి" అనే సత్యాన్ని కనుమరుగు చేసే ఆలోచనతో డార్విన్ పరిణామ సిద్ధాంతం అనే సత్యాన్ని పాఠ్యాంశాల నుండి తొలగించారు. సహజ సూత్రాలు, ప్రకృతి న్యాయాలను పాతర వేసి అవివేకమైన మత భావనలను చరిత్రగా చూపే ప్రయత్నంలో భాగమే ఇదంతా అని చెప్పవచ్చు. శ్రీనివాస్ చెప్పినట్టు ఏ దేశమైనా మైథాలజీని చరిత్రను వేరువేరుగా చూస్తాయి. కానీ భారతదేశం నాగరిక ఆలోచనలతో ముందుకు వెళుతుందని భావిస్తున్న క్రమంలో ఇప్పటి పాలకులు మైథాలజీని చరిత్రగా బుకాయిస్తూ ప్రజలందరూ దాన్ని నమ్మాలని బలవంతపెట్టడం అనేది ఒక అనాగరిక చర్య. మైథాలజీ కథలన్నీ ఫిక్షన్ నుండి పుట్టినవే ఫిక్షన్ అనేది మానవుడి ఊహ ప్రపంచం లోంచి పుడుతుంది. అందులోంచి కొన్ని కట్టుకథలు పుట్టుకొచ్చాయి. ఫిక్షన్ కథలు ఎప్పుడూ చరిత్రకాలేవు.

ఇంకా ఈ పుస్తకంలో ఓబీసీ కోటా పైన, కోవిడ్ పరిణామాల పైన, చారిత్రక సాంస్కృతిక వారసత్వ సంపదలపైన, రాజ్యాంగం పైన జరగవలసిన చర్చ, మణిపూర్‌లో జరుగుతున్న తెగల పోరు, అశాస్త్రీయ రాజనీతి శాస్త్ర బోధనలు మొదలైన అంశాల పైన పలు వ్యాసాలు ఉన్నాయి. రాజకీయ, చరిత్ర, భౌగోళిక, సామాజిక అంశాల పట్ల అవగాహన గల శ్రీనివాస్ నుండి ఒక ఆలోచనత్మకమైన వ్యాసాల సంకలనం రావడం హర్షనీయం తన చుట్టూ ఉండే సమకాలిన రాజకీయ చరిత్రలను తనదైన విశ్లేషణతో చూసే శ్రీనివాస్ కలం నుండి మరిన్ని ప్రజోపయోగ, ఆలోచనాత్మకమైన వ్యాసాలు రావాలని ఆశిద్దాం.

సెల్ : 9440385563

జీవవైవిధ్య గణనానికి కొలమానాలను రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు ?

దీపిక



జీవవైవిధ్యం అనేది ఒక ప్రాంతంలో నివసించే అన్ని రకాల జీవుల సముదాయం మొత్తాన్ని సూచిస్తుంది. ఒకే ప్రాంతంలో జీవించే జీవులలోని భిన్నత్వానికి జీవవైవిధ్యం ప్రతీకగా నిలుస్తుంది. మనం జీవించడానికి అవసరమైన ప్రతిదానికీ జీవవైవిధ్యం మద్దతు ఇస్తుంది. ప్రపంచంలోని మానవునితో పాటు సమస్త జీవకోటికి కావాల్సిన ఆహారం, స్వచ్ఛమైన నీరు, ఆవాసం, ఔషధాలు అన్ని జీవవైవిధ్యం అందిస్తున్న కానుకలుగానే భావించాలి. అటువంటి విలువయిన వనరుల్ని తగినరీతిలో వినియోగించుకోవాల్సిన మానవుడు వాటిని పెద్దఎత్తున దుర్వినియోగం చేస్తున్నాడు. WWF 2022లో విడుదల చేసిన లివింగ్ ప్లానెట్ నివేదిక ప్రకారం ప్రపంచ జనాభాలో 69 శాతం క్షీరదాలు, చేపలు, పక్షులలో అత్యంత ప్రమాదాన్ని ఎదుర్కొంటున్నాయని తెల్పింది. జీవవైవిధ్యం మరియు పర్యా వరణ వ్యవస్థ సేవలపై ఇంటర్‌గవర్నమెంటల్ ప్లాట్‌ఫారమ్ రూపొందించిన గ్లోబల్ అసెస్‌మెంట్ రిపోర్ట్ ప్రకారం భూమ్మీద నివసిస్తున్న 1 మిలియన్ జంతు మరియు వృక్ష జాతులు అంతరించిపోయే ప్రమాదంలో ఉన్నాయని హెచ్చరించింది. ఈ జీవ విధ్వంసాన్ని ఆపకపోతే రానున్న రోజుల్లో డైనోసార్లు లానే మానవ మనుగడ కూడా ప్రమాదంలో పడుతుందని పర్యావరణవేత్తలు హెచ్చరిస్తున్నారు.

1. జీవవైవిధ్యం అనే పదాన్ని మొట్టమొదటిసారిగా ఉపయోగించింది ఎవరు ?
ఎ. రోసేన్ బి. విట్టెకర్
సి. లోజాయ్ డి. రస్సెల్ మిట్టర్ మీర్

2. ఈ కింది వాటిలో జీవవైవిధ్యం దేనిని సూచిస్తుంది?
ఎ. మొక్క నిర్దిష్ట జాతి
బి. భూమిపై వివిధ రకాల జీవులు
సి. శిలల అధ్యయనం
డి. జనాభాలో వ్యక్తుల సంఖ్య

3. కింది వాటిలో ఏది జీవవైవిధ్య స్థాయి కాదు?
ఎ. జన్యు వైవిధ్యం
బి. పర్యావరణ వ్యవస్థ వైవిధ్యం
సి. జాతుల వైవిధ్యం
డి. జనాభా వైవిధ్యం

4. 'బయోడైవర్సిటీ' అనే పుస్తకాన్ని రచించింది ఎవరు?
ఎ. డబ్ల్యు.జి. రోసేన్
బి. ఇ.పి. ఒడం
సి. ఇ.ఒ. విల్సన్ డి. రస్సెల్ మిట్టర్ మీర్


5. ఈ కిందివాటిలో ఆవరణ వ్యవస్థల్లోని జాతుల సంఖ్యలో వచ్చే మార్పులని సూచించే వైవిధ్యత ఏమిటి?
ఎ. ఆల్ఫా- వైవిధ్యత (డైవర్సిటీ)
బి. బీటా- వైవిధ్యత (డైవర్సిటీ)
సి. గామా- వైవిధ్యత (డైవర్సిటీ) డి. పైవేవి కాదు

6. బీటా-వైవిధ్యత (డైవర్సిటీ) దేనిని సూచిస్తుంది?
ఎ. జన్యు మార్పులని
బి. జీవుల సంఖ్యలో వచ్చే మార్పులని
సి. జీవులలో వచ్చే మార్పులని
డి. ఆవాసాలలో వచ్చే మార్పులని

7. పంటజాతి మొక్కల వైవిధ్యంలో మొదటి స్థానంలో ఉన్న దేశం ఏది ?
ఎ. బంగ్లాదేశ్ బి. ఇండియా
సి. జపాన్ డి. చైనా

8. క్షీరదజాతుల వైవిధ్యంలో ఇండియా ఎన్నవ స్థానంలో ఉంది ?
ఎ. 10 వ స్థానం బి. 11 వ స్థానం
సి. 8 వ స్థానం డి. 2 వ స్థానం

9. ఈ కింది వాటిలో జీవవైవిధ్యానికి ఏవి ఎక్కువ నష్టాన్నికలిగిస్తాయి ?
ఎ. వాతావరణ మార్పు
బి. మానవ కార్యకలాపాలు
సి. ప్రకృతి వైపరీత్యాలు
డి. పరిణామ ప్రక్రియలు



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

10. జీవవైవిధ్య నష్టానికి దోహదపడే అటవీ నిర్మూలన, ఆవాస విధ్వంసానికి ప్రధాన కారణం ఏమిటి?
ఎ. పారిశ్రామిక కాలుష్యం
బి. పట్టణీకరణ
సి. వ్యవసాయ విస్తరణ
డి. వాతావరణ మార్పు

11. ఈ కింది ఆవాసాలలో జీవవైవిధ్యం ఎక్కడ ఎక్కువగా ఉంటుంది?
ఎ. ఎడారి ప్రాంతాల్లో
బి. టైగా అరణ్యాలు
సి. ఉష్ణమండలపు అరణ్యాలు -
డి. ధ్రువ ప్రాంతాల్లో

12. జీవవైవిధ్య గణనానికి కొలమానాలను రూపొందించిన శాస్త్రవేత్త ఎవరు ?
ఎ. డార్విన్ బి. విట్టెకర్
సి. లామార్క్ డి. డబ్ల్యు.జి. రోసేన్

13. బృహత్ జీవవైవిధ్యం (Mega Biodiversity) అనే పదాన్ని మొదటిసారి ప్రవేశ పెట్టింది ఎవరు?
ఎ. డబ్ల్యు.జి. రోసేన్ బి. ఇ.పి. ఒడం
సి. నార్మన్ మేయర్ డి. రస్సెల్ మిట్టర్ మీర్

14. ప్రపంచంలో ఎన్ని బృహత్ జీవవైవిధ్యం(Mega Biodiversity) కలిగిన దేశాలు ఎన్ని ?
ఎ. 10 బి. 17 సి. 18 డి. 12

15. ప్రపంచంలో అత్యంత జీవవైవిధ్యం కలిగిన దేశం ఏది ?
ఎ. ఇండియా బి. అమెరికా
సి. ఆస్ట్రేలియా డి. దక్షిణ ఆఫ్రికా

16. అత్యంత జీవవైవిధ్యం కలిగిన దేశాల్లో భారత దేశానిది ఎన్నవ స్థానం ?
ఎ. 10 వ స్థానం బి. 7 వ స్థానం
సి. 12 వ స్థానం డి. 2 వ స్థానం

17. భారతదేశంలో ఎంత శాతం స్థానీయమయిన



(ఎండమిక్) జాతులు ఉన్నాయి ?
ఎ. 10 శాతం బి. 13 శాతం
సి. 23 శాతం డి. 33 శాతం

18. "హాట్ స్పాట్స్" అనే భావనని ప్రవేశపెట్టింది ఎవరు ?
ఎ. డబ్ల్యు.జి. రోసేన్ బి. ఇ.పి. ఒడం
సి. నార్మన్ మేయర్ డి. రస్సెల్ మిట్టర్ మీర్

19. ఈ కింది వాటిలో ఏ లక్షణాలు ఉంటే వాటిని హాట్ స్పాట్స్ గా గుర్తిస్తారు ?
ఎ. స్థానీయమయిన (ఎండమిక్) జాతులు ఎక్కువగా ఉన్న ప్రదేశాలు
బి. మానవ ప్రమేయం వల్ల 70 శాతం వృక్ష సంపదని కోల్పోయిన ప్రదేశాలు
సి. ప్రపంచవ్యాప్తంగా గుర్తించబడిన స్థానీయ జాతులలో కనీసం 0.5 శాతం కలిగిఉన్న ప్రదేశాలు
డి. పైవి అన్ని

20. ప్రపంచంలో ఎన్ని జీవవైవిధ్య హాట్ స్పాట్స్ ని గుర్తించారు ?
ఎ. 65 బి. 56 సి. 36 డి. 63

21. భారతదేశంలో ఎన్ని ఎకాలజికాల్ హాట్ స్పాట్స్ ని గుర్తించారు ?
ఎ. 9 బి. 4 సి. 6 డి. 3

22. "కీటోన్ జాతులు" అనే పదం ఈ కింది వానిలో దేనిని సూచిస్తుంది ?
ఎ. అరుదైనవి మరియు అంతరించిపోతున్న జాతులు
బి. పర్యావరణ వ్యవస్థపై అత్యంత ప్రభావాన్ని కలిగి ఉండే జాతులు
సి. వర్షారణ్యాలలో మాత్రమే కనిపించే జాతులు
డి. కాలుష్య సూచికలుగా ఉపయోగపడే జాతులు

23. ఈ కింది వాటిలో దేనిని కీటోన్ జాతిగా గుర్తిస్తారు ?
ఎ. పులి బి. జింక
సి. గడ్డి మిడత డి. తొండ

24. "పర్యావరణ వ్యవస్థ-ఆధారిత అనుసరణ" అనే భావన ఈ కింది వాటిలో దేనిని సూచిస్తుంది ?
ఎ. వాతావరణ మార్పులకు అనుగుణంగా జీవావరణ వ్యవస్థల్లో జీవవైవిధ్యాన్ని మెరుగుపరచడం
బి. కృత్రిమంగా పర్యావరణ వ్యవస్థలను రూపొందించడానికి సాంకేతికతలను అభివృద్ధి చేయడం
సి. పరిరక్షణ కోసం పర్యావరణ వ్యవస్థల నుండి జన్యు పదార్థాన్ని సంగ్రహించడం
డి. పర్యావరణ వ్యవస్థల నుండి ఆక్రమణ జాతులను తొలగించడం

25. "గ్లోబల్ బయోడైవర్సిటీ ఔట్లుక్" అంచనా ప్రకారం భూమ్మీద ఎన్ని జీవజాతులు నివసిస్తున్నాయి ?
ఎ. 170 మిలియన్లు బి. 140 మిలియన్లు
సి. 106 మిలియన్లు డి. 300 మిలియన్లు

సమాధానాలు

1.సి	2.బి	3.డి	4.సి	5.ఎ
6.డి	7.బి	8.సి	9.బి	10.సి
11.సి	12.బి	13.డి	14.బి	15.సి
16.బి	17.డి	18.సి	19.డి	20.సి
21.బి	22.బి	23.ఎ	24.ఎ	25.బి

కరెంట్ అఫైర్స్



\- కె. నాగార్జున
కరెంట్ ఎఫైర్స్ సీనియర్ ఫ్యాకల్టీ
9490352545



జైపూర్ వ్యాక్స్ మ్యూజియంలో కోహ్లి మైనపు విగ్రహం

ప్రపంచకప్‌లో భారత్ సెమీ ఫైనల్ విజయం, వన్డే క్రికెట్‌లో విరాట్ కోహ్లి 50 సెంచరీలు పూర్తి చేసుకొన్న సందర్భంగా జైపూర్‌లోని నహర్ గడ్ కోటలోని మైనపు మ్యూజియంలో కోహ్లి మైనపు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు.

ఎక్సర్‌సైజ్ మిత్రశక్తి - 2023



ఎక్సర్ సైజ్ మిత్రశక్తి అని పిలవబడే జాయింట్ మిలటరీ ఎక్సర్ సైజ్ నవంబర్ 16 నుంచి 29 వరకు పూణేలో ప్రారంభమయ్యింది. భారత్, శ్రీలంక సైనిక దళాల మధ్య సహకారాన్ని బలోపేతం చేయడం దాని లక్ష్యం.



స్పెయిన్ ప్రధానిగా పెడ్రో శాంచెజ్

స్పానిష్ ప్రధాన మంత్రి పెడ్రో శాంచెజ్ 2వ సారి పదవీ బాధ్యతలు చేపట్టారు. ఫిబ్రవరి 29, 1972న జన్మించిన పెడ్రో శాంచెజ్ స్పానిష్ రాజకీయాల్లో ప్రముఖ వ్యక్తి. అతను జూన్ 2018లో ప్రధాన మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు.

ఏపీ హైకోర్టు ఏఎస్‌జీగా నరసింహ శర్మ



ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో కేంద్ర ప్రభుత్వం తరుపున అడిషనల్ సొలిసిటర్ జనరల్ (ఏస్‌జీ)గా బి.నరసింహ శర్మ నియమితులయ్యారు. కేంద్ర ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తెలంగాణా హైకోర్టులో ఏఎస్‌జీగా బాధ్యతలు నిర్వహిస్తున్న నరసింహ శర్మకి అధనంగా ఆంధ్రప్రదేశ్‌కి ఏఎస్‌జీగా కూడా బాధ్యతలు అప్పగించారు.

ఆంధ్రప్రదేశ్‌లో 4640 కోట్ల పెట్టుబడి పెట్టనున్న పెప్పర్ మోషన్ సంస్థ



జర్మనికి చెందిన పెప్పర్ మోషన్ అనే సంస్థ 4640 కోట్లతో తయారీ యూనిట్‌ను నెలకొల్పనున్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం చిత్తూరు జిల్లా పుంగనూరులో 800ఎకరాలు ఈ సంస్థకు కేటాయించింది. ఈ పరిశ్రమలో విద్యుత్ బస్సులు, ట్రక్‌లు, 20జీడబ్ల్యూహెచ్ బ్యాటరీలు తయారు చేయనున్నారు. దీని ద్వారా 8000కు పైగా నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది. 2025 నాటికి సంస్థలో ఉత్పత్తి ప్రారంభించనున్నారు.

ఒకే వన్డే క్రికెట్‌లో 7 వికెట్లు తీసిన తొలి భారత్ బౌలర్ షమీ



వన్డే భారత్ బౌలర్‌గా మహ్మద్ షమీ క్రికెట్ చరిత్రలో తన పేరును నిలబెట్టుకున్నారు. ఇటీవల ముంబైలో న్యూజిలాండ్‌లో జరిగిన ప్రపంచ కప్ 6/4 రికార్డు కల్గివున్న స్టువర్ట్ బిన్నీ రికార్డును షమీ అధిగమించారు.